సమావేశము - VI
వాల్యూము - V
నెం. 5

వెల : రూ. 25-00
29 డిసెంబరు, 2016
గురువారం,
(శక సం. 1938,
పుష్యం - 6)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సభాకార్యక్రమము | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 2 |
| 3. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం-1) | ... | 21 |
| 4. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ... | 29 |
| 5. | సభాకార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 29 |
| 6. | లఘుచర్చ : "హరితహారం" గురించి | ... | 29 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము – పదకొండవ రోజు)

## గురువారం, డిసెంబరు 29, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభా కార్యక్రమము

(కాంగ్రెస్ ఐ పార్టీ శాసన సభ్యులు ఎవ్వరూ సభలో లేరు)

**మిస్టర్ స్పీకర్:–** హరీష్‌రావుగారూ...

**శ్రీ టి. హరీష్ రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి):–** అధ్యక్షా, ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు సభ నుండి వాకౌట్ చేయడమనేది నిజంగా ఈ సభలో చర్చించకుండా వారు పారిపోవడమే తప్ప మరొకటి కాదు. శాసన సభ సమావేశాలు జరపాలని, సభలో అనేక అంశాలు చర్చించాలని ప్రభుత్వాన్ని కోరారు. సభ ఎన్ని రోజులైనా జరుపుతామని గౌరవ ముఖ్యమంత్రి గారు సభా నాయకులు చెప్పారు. శాసన సభ సమావేశాలు మొదలై నేటికి 11 రోజులు అయింది. గతంలో ఎప్పుడూ ఇంత హుందాగా, అర్థవంతమైన చర్చలు సభలో జరగలేదు. ఏదైనా ఒక అంశం చర్చిస్తే దాదాపు 3 నుండి 4 రోజులు అదే అంశం చర్చించేవాళ్లము. సభలో ప్రతిపక్షాలు కోరుకున్న ప్రతి అంశాన్ని మాట్లాడదాము, ఈ సభద్వారా రాష్ట్ర ప్రజలకు పూర్తి భరోసా కల్పిద్దాము, మీరు మంచి సూచనలు ఇవ్వండి ప్రభుత్వం సమాధానం చెబుతుందని చెప్పాము. మొదటి రోజు డీమానిటైజేషన్ అంశమే మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ వారు కోరిన విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చింది. డీమానిటైజేషన్ అంశం మీద చర్చ జరిగింది. హౌసింగ్ అంశం మీద చర్చ జరుపుదామంటే హౌసింగ్ మీద చర్చ జరిపాము. హౌసింగ్ మీద ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్తే వారు మాట్లాడలేకపోయారు. చివరికి ప్రభుత్వం చాలా మంచి పని చేసిందని అభినందించి పోయిన విషయం మీరు చూశారు, రాష్ట్ర ప్రజలందరూ కూడా చూశారు. వ్యవసాయం, మిషన్ భగీరథ, విద్యుత్తు ఈ విధంగా వారు ఏ అంశం కోరితే ఆ అంశం మీద మాట్లాడము. ఇంకా ఏమైనా అంశాలు ఉన్నా మాట్లాడడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పాము. 11రోజుల్లో 54గంటల పాటు సభలో చర్చ జరిగితే కాంగ్రెస్ పార్టీ 12 గంటల 30 నిమిషాలు మాట్లాడింది. ఎన్ని క్లారిఫికేషన్లకైనా అవకాశం ఇచ్చి సభలో చర్చిస్తూ వచ్చాము. 2013 భూసేకరణ చట్టం ఎందుకు తెచ్చాము. తెలంగాణ ఉద్యమం అనేది నీళ్ల కోసం జరిగిన పోరాటం. కొత్త రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్రంలోని ప్రజలు ఎన్నో ఆకాంక్షలతో ఎదురు చూస్తున్నారు. 6 దశాబ్దాల పాటు నీటి రంగంలో జరిగిన అన్యాయాన్ని సవరించుకునే దిశలో పోతున్నాము. తలపున సముద్రమున్నా చేప దూపకేడ్చినట్టు కుడి ఎడమల కృష్ణ , గోదావరి నదులు ఉన్నా సాగునీరు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుని, ఆకలి చావులు ఏర్పడిన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉన్నది. ఈ రాష్ట్రం సశ్య శ్యామలం కావాలి, కోటి ఎకరాల మాగాణి కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తుంటే ఆ ప్రాజెక్టులు కట్టడం వీళ్లకు ఇష్టం లేదు. ఎన్ని రకాలుగా ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నం చేశారో మన రాష్ట్ర ప్రజలు చూస్తా ఉన్నారు. చనిపోయిన వారి మీద కేసులు వేశారు. కేసులన్నీ ఎవరు వేశారు? కాంగ్రెస్ పార్టీ నాయకులు వేశారు. సభలో మాట్లాడడం ఇష్టం లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లిపోయారు. పేదల పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉన్న ప్రేమ కాంగ్రెస్ పార్టీకి ఉందా? ఇదే సభలో పేదల కోసం ముఖ్యమంత్రి గారు లక్షలాది ప్రజలకు ఉపయోగ పడే హౌసింగ్ ఋణాలను మాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. కేవలం పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో పేదలకు 6కేజీల బియ్యం, పిల్లలకు సన్న బియ్యం ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి గారిది. ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రైతులకు 9గంటల విద్యుత్తు ఈ విధంగా అన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఈరోజు బయట వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చాలా బాధాకరం. సభలో అన్ని అంశాలు మాట్లాడదాము, ఎన్ని రోజులు అయినా సభ జరుపుకుందామంటే

ఈ రకంగా చేయడం మంచి సాంప్రదాయం కాదని తెలియజేస్తున్నాను.

10.10 ఉ. **శ్రీ జి.కిషన్‌రెడ్డి(అంబర్‌పేట):–** అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్ష పార్టీ, మరియు ఇతర కొన్ని పార్టీలు సభకు రారని పత్రికల్లో చూశాము, మరియు మాకు కూడా సమాచారాన్ని ఇచ్చారని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుతున్నదేమంటే, వారిని ఒకసారి పిలిపించి, మాట్లాడి సభకు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలనే బాధ్యత ఉన్నదని తెలియజేస్తున్నాను. దయచేసి మీరు ఆ పార్టీ నాయకులను పిలిచి మాట్లాడి సభ సజావుగా జరిగే విధంగా చూడవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో గల అనేక అంశాలపై సభలో చర్చ జరగవలసిన అవసరం ఉంది. అందులో ఫీజ్ రీఇంబర్స్‌మెంట్, దళితులకు, బిసిలకు సంబంధించిన సబ్ ప్లాన్ విషయంలో, జి.హెచ్.ఎమ్.సి.కి సంబంధించిన విషయాలను, అనేక విషయాలను చర్చించవలసిన అవసరం ఉంది. ప్రతిపక్ష పార్టీల హక్కులను కాపాడవలసిన బాధ్యత మీపై ఉందని తెలియజేస్తున్నాను. అధికార పార్టీ వారు, ప్రతిపక్షపార్టీ వారిని ఏమైనా అంటున్నప్పుడు, స్పీకర్‌గా మీరు మాకు అండగా ఉండి, మా హక్కులను కాపాడవలసిన బాధ్యత స్పీకర్‌గా మీకు ఉన్నది. కనుక మా హక్కులను పరిరక్షించే ప్రయత్నంలో మీరు అండంగా నిలబడాలని కోరుకుంటూ, ప్రతిపక్ష పార్టీ నాయకుల్ని పిలిచి, మాట్లాడాలని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, స్పీకర్‌గారు ప్రతిపక్షాల పక్షపాతిగా ఉన్నారని కిషన్‌రెడ్డిగారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే, అధికార, ప్రతిపక్షాలు అంశాలపై చర్చించిన సమయాలను గమనిస్తే, హౌసింగ్ అంశంపై డిస్కషన్ జరిగినప్పుడు, టి.ఆర్.ఎస్. పార్టీ వారు 22ని.లు, కాంగ్రెస్ పార్టీ వారు 59ని.లు మాట్లాడారు. వ్యవసాయం అంశంపై చర్చించినప్పుడు టి.ఆర్.ఎస్. పార్టీ వారు 42ని.లు, కాంగ్రెస్ పార్టీ వారు 01.31ని.లు మాట్లాడారు. మిషన్ భగీరథ అంశంపై చర్చించినప్పుడు టి.ఆర్.ఎస్. పార్టీ వారు 45ని.లు, కాంగ్రెస్ పార్టీ వారు 01.09ని.లు మాట్లాడారు. నయీం అంశంపై చర్చించినప్పుడు టిఆర్ఎస్ పార్టీ వారు 8ని.లు, కాంగ్రెస్ పార్టీ వారు 26ని.లు మాట్లాడారు. డీమానిటైజేషన్ అంశంపై స్పీకర్ గారు సమయం లేదన్నందున టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా, ప్రభుత్వం సమాధానం చెప్పింది, కాని కాంగ్రెస్ పార్టీ వారు 35ని.లు మాట్లాడారు. పవర్‌కి సంబంధించిన అంశంపై టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు 25ని.లు, కాంగ్రెస్ పార్టీ 39ని.లు మాట్లాడారు. టి.ఎస్.ఐ–పాస్. అంశంపై టి.ఆర్.ఎస్. పార్టీ తరఫున మంత్రి గారు సమాధానం చెప్పారు, కాని కాంగ్రెస్ పార్టీ గం.1.04ని.లు మాట్లాడారు. మొత్తంగా అన్ని అంశాల్లో జరిగిన చర్చను, తీరును గమనిస్తే అధికారపార్టీ కంటే, ప్రతిపక్షపార్టీ వారికే గౌరవ స్పీకర్ గారు ఎక్కువ సమయాన్ని కేటాయించారు. స్పీకర్‌గారు ప్రతిపక్షాల పక్షపాతిగా ఉండి, సభలో అన్ని విషయాలపై అర్థవంతమైన చర్చ జరగాలని, సభ సజావుగా జరగడానికి, ప్రతిపక్ష పార్టీ సభ్యుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికి కూడా వారికే సమయం ఎక్కువగా కేటాయించారనడానికి ఇంతకంటే ఉదాహరణ ఏమి కావాలి. ప్రతిపక్ష పార్టీ వారిని ఎవరు వెళ్లమని చెప్పలేదు. ప్రభుత్వం చేసే మంచి పనులని, సంక్షేమ కార్యక్రమాలు మరియు పేదల పక్షపాతిగా ఈ ప్రభుత్వం ఉండడంవల్ల తట్టుకోలేక వారు ప్రభుత్వాన్ని ఏమి అనలేక, వారు సభకు రాకపోతే మేము ఏమి చేయాలి.

**మిస్టర్ స్పీకర్:–** ఈ సమావేశాలకు సంబంధించి ఇప్పటి వరకు జరిగిన సభలో ఏ పార్టీకి ఎంత సమయం కేటాయించారనే విషయాల సమగ్ర సమయ సమాచారాన్ని మీకు పంపుతాము. ప్రశ్న నెం.98.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎత్తిపోతల పథకాలు

ప్రశ్న నెం. 98 (125–సి)

శ్రీ వెంకటరావు జలగం (కొత్తగూడెం ):– సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎత్తిపోతల పథకాల సంఖ్య ఎంత;

(ఆ) పనిచేస్తున్న లేదా మరమ్మత్తులో వున్న లేదా నిర్మాణంలో వున్న పథకాల సంఖ్య ఎంత; ప్రతీ పథకం క్రింద వున్న ఆయకట్టు ఎంత;

(ఇ) డిజైనులో ఉన్నట్లుగా ఎత్తిపోతల పథకం పనితీరును కట్టుదిట్టం చేయడానికి, అంకితమైన విద్యుత్ లైన్లు కలిగివున్న పథకాల సంఖ్య ఎంత?

**సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):** (అ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 104 ఎత్తిపోతల పథకాలు వున్నాయి.

(ఆ) 7244 ఎకరాల ఆయకట్టుతో 48 ఎత్తిపోతల నిర్వహణలో వున్నాయి.

(i) 8126 ఎకరాల ఆయకట్టుతో 22ఎత్తిపోతల పథకాలు పాక్షికంగా పనిచేస్తున్నాయి.

(ii) 3291 ఎకరాల ఆయకట్టు గల 34 ఎత్తిపోతల పథకాలు (డిఫంక్ట్ అయి) పనిచేయడం లేదు.

(iii) 6060 ఎకరాల ఆయకట్టు గల 05 కొత్త ఎత్తిపోతల పథకాలు నిర్మాణంలో ఉన్నాయి.

(ఇ) 9312 ఎకరాల ఆయకట్టుతో 09 ఎత్తిపోతల పథకాలకు అంకితమైన (డెడికేటెడ్) విద్యుత్ లైన్లు ఉన్నాయి.

శ్రీ జలగం వెంకటరావు: అధ్యక్షా, గతంలో ఖమ్మం జిల్లా నుంచే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను, ఆనాటి వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐ.డి.సి.ని స్థాపించి ఈ కార్యక్రమాలను మొదలుపెట్టడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న నీటి వనరులు బాగా ఉన్నందున వాటిని వినియోగించుకోడానికి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును కరెక్ట్‌గా పని చేయించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఐ.డి.సి.ని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు గమనిస్తే, డిజైన్ పెరామీటర్స్ మారుతూ వచ్చాయి. ముందు ఉన్న స్కీముల్లో ఎన్ని గంటలు పని చేస్తే ఎన్ని ఎకరాలకి, ఎంత ఆయకట్టు నుంచి నీళ్లు ఇవ్వవచ్చని నిర్మించి, 18గంటలు నీళ్లు అందించేందుకు పెట్టారు. తరువాత డెడికేటెడ్ లైన్‌లను చేపట్టి 24 గంటలు నడిపించే విధంగా డిజైన్ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో విద్యుత్‌ను ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తోంది, కనుక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు హైడ్రలాజికల్ క్లియరెన్స్ తీసుకుంటే ఇంకా ఎక్కువ ఆయకట్టుకి నీళ్లు అందించేందుకు వీలుంటుంది. కనుక ఈ విషయమై మంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని కోరుతున్నాను. గతంలో 2004సం.లో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు పనిచేయనప్పుడు, మేమే దాదాపు రూ.50లక్షలు శాంక్షన్ చేయించుకుని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను రిపేర్ చేయించడం జరిగింది. ఇటువంటి పరిస్థితి నాలుగైదు సంవత్సరాలకు రిపీట్ అవుతూనే ఉంది. కనుక లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టమ్‌లో కంటిన్యూడ్ మెయిన్‌టెనెన్స్ కోసం ఎటువంటి ప్లానింగ్ చేస్తున్నారు? ఎందుకంటే, ప్రతిసారి ప్రతి ప్రభుత్వం ఇన్ని డబ్బులు ఖర్చుపెడుతున్నా రిపేర్లు సరిగా కావడం లేదు. టెండర్లకు ఎక్స్‌టెన్షన్ ఇస్తూనే ఉన్నారు. కనుక ఆయకట్టుదారులు ఇబ్బంది పడుతున్నారు. నా నియోజక వర్గంలో నాగారంలోని కిన్నెరసాని వాగుపై లిఫ్ట్ ఇరిగేషన్‌ను1981-82 సం.ల మధ్య కాలంలో మొదలు పెట్టడం జరిగింది. దీని కింద ఆయకట్టు 1800ఎకరాలుగా ఉందని తెలియజేస్తున్నాను. సూరారంకి కూడా కిన్నెరసాని వాగుపై పాల్వంచ మండలంలో 1980-81సం.లో 975ఎకరాల కోసం నిర్మాణం చేయడం జరిగింది. కాని ఇది పని చేయక ఆయకట్టుదార్లకు నీళ్లు రావడం లేదు. పినపాక కిన్నెరసాని వాగుపై బూర్గంపాడు మండలంలో 1986-87సం.లో 1,150ఎకరాలకి ఆయకట్టు నిర్మాణం చేయడం జరిగింది. కనుక ఈ విషయాలపై మంత్రిగారు ఎటువంటి చర్యలు, ప్లాన్‌లు తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరుకుంటున్నాను. మంత్రిగారు మాట్లాడిన తరువాత నాకు మరల సమయం కేటాయించాలని కోరుతున్నాను.

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక):-** అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానం స్పష్టంగా ఉంది. కాని గౌరవ సభ్యులు వెంకటరావు గారు చెప్పినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఖమ్మం జిల్లాలో అత్యధికంగా ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 104ఎత్తిపోతల పథకాలుంటే, గౌరవ మంత్రి గారి సమాధానంలో 34 ఎత్తిపోతల పథకాలు పనిచేయడం లేదని తెలిపారు. ఈ 34 పథకాల్లో, జిల్లా మొత్తంలో నా నియోజక వర్గంలో 19 పథకాలు పనిచేయడం లేదని తెలియజేస్తున్నాను.

**10.20 ఉ.**

19 పథకాలు నా నియోజకవర్గంలో పని చేయడం లేదు. పవర్‌కు సంబంధించి కూడా గౌరవ మంత్రిగారు చెప్పారు. 104పథకాలల్లో 9ఎత్తిపోతల పథకాలకు పవర్‌కు సంబంధించిన లైన్లు ఉన్నాయి. 9349 ఎకరాలకు విద్యుత్ లైను లేనటువంటి పరిస్థితి ఉన్నది. విద్యుత్ లైను లేనటువంటి ఎత్తిపోతల పథకాలకు మన తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి మిగిలినటువంటి ఎత్తిపోతల పథకాలు మరమత్తులు చేయడంలోకానీ, పవర్ సప్లైను ఏర్పాటు చేయడంలో తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేకాకుండా ఏజెన్సీ ప్రాంతమైనటువంటి పినపాక నియోజకవర్గంలో ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి మిషన్ కాకతీయ ద్వారా నా నియోజకవర్గంలో చెరువులన్నీ కూడా నిండి ఉన్నాయి. పంటలు బాగా పండాయి. ప్రభుత్వం పంటలకు మద్దతు ధరను ఇస్తున్నది. గౌరవ మంత్రిగారిని నేను కోరేదేమంటే నా నియోజకవర్గం మొత్తం అడవి ప్రాంతంలో ఉంటుంది. అడవుల్లో పడినటువంటి మొత్తం వర్షం నీరు వాగు, వంకల ద్వారా గోదావరిలో కలిసిపోతుంది. కాబట్టికొత్తగా 14ఎత్తిపోతల పథకాలు మా నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రిగారికి తెలియజేస్తూ 14ఎత్తిపోతల పథకాలు గోదావరిపైన, కిన్నెరసానిపైన, పెదవాగుపైన, జల్లేరు వాగులపైన ఏర్పాటు చేసినట్లయితే దాదాపు 10వేల ఎకరాలు మెట్ట భూములు, బీడు భూములు, వర్షాధారం పైన పండే భూములకు నీరు అందే అవకాశం ఉంటుంది. ఇక్కడ అనేక తూములు ఉన్నాయి.

ఎండాకాలం కూడా ఈ తూముల ద్వారా నీళ్లు పారుతుంటాయి. కాబట్టి ఇటువంటి ప్రదేశాలల్లో తప్పకుండా 14ఎత్తిపోతల పథకాలు పెట్టవలసిన అవసరం ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుకుంటున్నాను. గత ప్రభుత్వాలు లిఫ్ట్‌లు ఏర్పాటు చేశాయి కానీ, వాటి యొక్క ఆలనా పాలనా మరచిపోయారు. ఇప్పుడు మనం కొత్తగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాము. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. మరమత్తులకు కూడా ఎక్కువ ఖర్చు కాదు. తక్కువగానే ఖర్చు అవుతుంది. దీని మీద కూడా మంత్రిగారు ఆలోచన చేయాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగా ఏర్పాటైంది. కాబట్టి మరమత్తులకు సంబంధించిన నిధులు ఇవ్వాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** మంత్రిగారు, చాలా మంది సభ్యులు ఈ విషయంపై మాట్లాడుతామని అడుగుతున్నారు.

**శ్రీ టి.హరీష్‌రావు:–** అధ్యక్షా, నేను సమాధానం చెబుతాను. చాలా వరకు నేను ఇచ్చే సమాధానంలో క్లారిఫై అవుతాయి. వారికి ఇంకా సందేహాలు ఉంటే తరువాత అడగమనండి, క్లారిఫై చేస్తాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భద్రాద్రి జిల్లాల్లో ఉన్నటువంటి 104ఎత్తిపోతల పథకాల్లో కేవలం 9పథకాలు మాత్రమే నడుస్తుండేవి. అంటే గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో మొత్తం పథకాలన్నీ మరమ్మత్తుకు నోచుకోక సాగునీరు అందక రైతాంగం చాలా ఇబ్బందిపడే పరిస్థితి ఉండేది. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం కనుక, రైతుల కోసం పెద్దపీట వేసిన ప్రభుత్వం కనుక గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో 60 ఎత్తిపోతల పథకాల మరమ్మత్తుకు ఆరుకోట్ల ఇరవైమూడు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ 60 పథకాల్లో ఇప్పటికే 39పథకాలకు మరమ్మత్తులు పూర్తి చేసి దాదాపు 5వేల ఎకరాలకు ఈ సంవత్సరం నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. మరొక్క21 ఎత్తిపోతల పథకాల మరమ్మత్తు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వీలైనంత త్వరలో వచ్చే కొద్ది మాసాల లోపే ఈ 21 పథకాల పనులను పూర్తి చేసి, పూర్తి స్థాయిలో నీళ్లు అందిస్తాము. ఈ 60 పథకాలను మీరు గమనించినట్లయితే అశ్వారావు పేట నియోజకవర్గంలో రెండు పథకాల మరమ్మత్తుకు ఇరవైనాలుగు లక్షల రూపాయలు, భద్రాచలం నియోజకవర్గంలో 17ఎత్తిపోతల పథకాల మరమ్మత్తుకు యాభైమూడు లక్షల రూపాయలు, కొత్తగూడెం నియోజకవర్గంలో 13 ఎత్తిపోతల పథకాల మరమత్తుకు నలభై ఏడు లక్షల రూపాయలు, పినపాక నియోజకవర్గంలో 19ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులకు గాను, మూడు కోట్ల అరవై ఒక్క రూపాయలు, ఇల్లెందు నియోజకవర్గంలో 9 ఎత్తిపోతల పథకాల మరమ్మత్తుకు ఒక కోటి ముప్పై ఏడు లక్షల రూపాయలు, మొత్తం ఆరు కోట్ల ఇరవై మూడు లక్షల రూపాయలు ఇప్పటిదాక శాంక్షన్ చేశాము.

ఇది కాకుండా వచ్చే వారం పది రోజుల్లోగా రాష్ట్రవ్యాప్తంగా ఒక నిర్ణయం తీసుకుంటున్నాము. మన రాష్ట్రంలో ఎత్తిపోతల పథకాలు ఏవైతే మరమ్మత్తుల కోసం అవసరం ఉన్నాయో అవి ఎకరానికి పది వేల రూపాయల కంటే తక్కువ ఖర్చుతో మరమత్తు కాగలిగే వాటన్నింటిని మరమ్మత్తు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాత జిల్లాల ప్రకారంగా చూసినట్లయితే మొత్తం 96 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు గానూ, యాభైకోట్ల ముప్పై ఆరు లక్షల రూపాయలు మొత్తం రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేస్తున్నాము. ఈ డబ్బును ఖర్చు పెట్టడం ద్వారా డెబ్బై వేల ఎనిమిది వందల తొంభై మూడు ఎకరాల కొత్త ఆయకట్టును తెచ్చుకునేటటువంటి అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 96 పథకాల్లో 15 పథకాలకు నాలుగుకోట్ల తొంభై ఒక్క లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. గతంలో ఇచ్చిన 60 పథకాలకు అదనంగా మరో 15 పథకాల మరమ్మత్తుకు డబ్బును మంజూరు చేస్తున్నాము. ఈ 15 పథకాలను చూసినట్లయితే అశ్వారావు పేటలోని 7 లిఫ్ట్ ఇరిగేషన్ల మరమ్మత్తుకు అరవై ఏడులక్షల రూపాయలు మంజూరు చేస్తున్నాము. భద్రాచలం నియోజక వర్గంలోని ఒక స్కీమ్ మరమత్తుకు అయిదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. పినపాక నియోజక వర్గంలో 7 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల మరమ్మత్తుకు నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల రూపాయలు ఇస్తున్నారు. ఈ 15 పథకాలకు గానూ, 5వేల ఎకరాలు కొత్త ఆయకట్టు దీనికి నాలుగుకోట్ల తొంభై ఒక్క లక్షల రూపాయలు మంజూరు చేయబోతున్నాము.

గౌరవనీయులు వెంకట్రావ్‌గారు ఏమన్నారంటే ప్రభుత్వం స్కీములు చేస్తూ పోతోంది. కానీ, నిర్వహణ జరగక తిరిగి యాథాపరిస్థితి వస్తున్నది. దీనికి ఏమైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ఆలోచిస్తుందా అని వారు ఒక మంచి ప్రశ్న వేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక మంచి నిర్ణయం తీసుకుంది. కొత్తగా చేపట్టేటటువంటి ఏ ప్రాజెక్టు అయినా సరే 5సంవత్సరాల పాటు కాంట్రాక్టరే నిర్వహణ చేసి రైతులకు పూర్తి అవగాహన వచ్చే దాకవారి టెండర్‌లోనే భాగంగా నిర్వహణ పెట్టాము. 5 సంవత్సరాల

దాకా స్కీమ్ పక్కాగా నడుస్తుంది. ఈ లోపు రైతులు బాగా చైతన్యమై పూర్తి అవగాహన పొందుతారు. 1980–1981 సంవత్సరంలో చేపట్టిన వారి నియోజకవర్గంలో నాగారం స్కీమ్, సురారం స్కీమ్ ఇది కిన్నెరసానిమీద ఉన్నాయి. నీటి లభ్యతకు ఇబ్బంది లేదు. వీటిని మరమ్మత్తు చేయాలని వారు కోరుతున్నారు. గత ప్రభుత్వాలు పట్టించుకోక ఆ స్కీమ్ మొత్తం పనికిరాకుండా పోయాయి. మొత్తం అన్నింటిని కొత్తగా మొదలు పెట్టవలసిన పరిస్థితి ఉన్నది. నాగారం స్కీమ్‌కు రూ.18కోట్లు, సూరారం స్కీమ్‌కు దాదాపు రూ.10కోట్లు అవసరం అవుతాయని అంచనా వేయడం జరిగింది. అయినా కూడా గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎందుకంటే ఈ రెండు స్కీమ్‌లు చూస్తే దాదాపు మూడు వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే స్కీమ్‌లు, నీటి లభ్యత కూడా ఉన్నది. ఆ పక్కనే ఉన్నటువంటి కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌లో భూడిద విపరీతంగా వస్తున్నది. ఆ బూడిదతో పంపులు పనిచేయడం లేదనే ఒక టెక్నికల్ ప్రాబ్లమ్ ఉన్నదని చెబుతున్నారు. టెక్నికల్‌గా దానికి ఏమైనా పరిష్కారం దొరికితే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా దాదాపు రూ.28కోట్లు మంజూరు చేసి ఆ మూడు వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ జలగం వెంకట్రావ్:–** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పినట్లు అనేక చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు ఏవైతే ఉన్నాయో, వాటికి ఎకరానికి రూ.10వేలు మరమ్మత్తుకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇందులో ఒక ఇబ్బంది ఉన్నది. 5 సంవత్సరాల వరకు కాంట్రాక్టరే నిర్వహణ చేస్తారని చెబుతున్నారు. ఆ ఐదు సంవత్సరాలు అయిన తర్వాత అదే ఇబ్బందినే ఆ రైతులు ఎదుర్కొంటారు. పెద్దపెద్ద స్కీమ్‌లు ఏవైతే ఉన్నాయో ఆ మోటర్లు కానీ, ఆ వ్యవస్థ కానీ కంట్రోల్ ప్యానల్స్ కానీ నిర్వహణ చేసే పరిస్థితి లేదు. గతంలో వెంసూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పరిస్థితిని చూసాము. వెంసూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను నడపటానికి చాలా ఇబ్బందులు పడ్డాము. ప్రభుత్వం తరపు నుంచి యంత్రాంగాన్ని పెట్టి నిర్వహణ చేయవలసిన అవసరం ఉన్నది. నిర్వహణ కోసం రైతుల దగ్గర డబ్బులు తీసుకోండి. సురారం, నాగారం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు కె.టి.పి.ఎస్. ప్రాబ్లమ్ ఉందని చెప్పారు. కె.టి.పి.ఎస్. ప్రాబ్లమ్ నాగారంకు లేదు.

**10.30 ఉ.** సూరారంలో మీరు చెప్పిన పరిస్థితులు వాస్తవం. సూరారంలో ఉన్న భూమంతా యాష్‌పాండ్ల కోసం పోవడంతో చాలా తక్కువ ఆయకట్టు మిగిలింది. వారి కోసం తక్కువ ఎత్తులో లిఫ్ట్ పెడితే ఆ ప్రాంతంలో నడిచే విధంగా ఉంది. దయచేసి సూరారం లిఫ్ట్‌ను మరొకసారి సర్వే చేసుకొని దాన్ని నడిపించాల్సిందిగా కోరుతున్నాను. నాగారాన్ని కూడా పూర్తి పరిస్థితుల్లో పెట్టాలి.

**శ్రీ టి.హరీష్ రావు:–** ఈ స్కీమ్ మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి పవర్ ఛార్జీలను రైతులు కట్టాల్సిన అవసరం లేదు. వంద శాతం ఉచిత కరెంట్‌ను ప్రభుత్వమే ఇస్తుంది. మన రాష్ట్రంలో చాలా విజయవంతమైన స్టోరీలున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా లోని అమరచింత ఎత్తిపోతల పథకం గాని, కురుమూర్తి ఎత్తిపోతల పథకం, ఇలాంటి పథకాల్లో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారే రన్ చేస్తున్నారు. రైతుల భాగస్వామ్యం ఉంటే పది కాలాల పాటు పథకాలు ముందుకు నడిచే అవకాశం ఉంటుంది. వారన్నట్లుగా కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి, బాగా చేసే రైతులు కూడా ఉన్నారు. ఈ రాష్ట్రంలో 15, 20 సంవత్సరాల నుంచి 5వేలు 6వేల ఎకరాలకు కూడా నీళ్లిచ్చి బాగా నడిపే రైతు సంఘాలున్నాయి. అవసరమైతే వారితో ఒక ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను రెగ్యులర్‌గా కాన్‌స్టేంట్‌గా టెక్నికల్‌గా సపోర్ట్ ఇచ్చే విధంగా, ఆ వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వం ఈ మధ్యనే నిర్ణయం తీసుకుంది. సూరారంలో కొంత ఏరియా యాష్‌పాండ్ పోయిన తరువాత మిగిలిన ఏరియాలో చిన్న లిఫ్ట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. తప్పకుండా దాని ప్రతిపాదనలు తెప్పించి త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తాము.

## దీపం పథకం

ప్రశ్న నెం. 99 (151–సి)

శ్రీమతి బోడిగ శోభ (చొప్పదండి), శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్), శ్రీమతి కోవా లక్ష్మి (ఆసిఫాబాద్):– ఆర్థిక మరియు ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత దీపం పథకం క్రింద ఇప్పటివరకు మంజూరైన గ్యాస్ కనెక్షన్ల సంఖ్య ఎంత;

(ఆ) జిల్లావారీ వివరాలు ఏమిటి ;

(ఇ) ఇప్పటివరకు లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య ఎంత ?

ఆర్థిక మరియు ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్): (అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 8,51,501 దీపం కనెక్షన్లను మంజూరు చేయడం జరిగింది.

(ఆ) జిల్లావారీ దీపం కనెక్షన్ల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) దీపం పథకం క్రింద ఇప్పటివరకు 3,61,716 కుటుంబాలు లబ్ధి పొందాయి.

ప్రశ్న నెం. 151-సి కి అనుబంధం

మంజూరైన మొత్తం జిల్లావారీ దీపం కనెక్షన్ల వివరాలను తెలిపే పట్టిక

| వరుస సంఖ్య | జిల్లా | మంజూరైన దీపం కనెక్షన్లు | | | | లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| | | 2014-15 | 2015-16 | 2016-17 | మొత్తం | |
| 1. | ఆదిలాబాదు | 50000 | | 4650 | 54650 | 19332 |
| 2. | కరీంనగర్ | 95000 | | 17377 | 112377 | 45893 |
| 3. | నిజామాబాదు | 45000 | | 15000 | 60000 | 23793 |
| 4. | మెదక్ | 50000 | 35000 | 76000 | 160000 | 38649 |
| | సంగారెడ్డి (జహీరాబాద్ మినహాయించి) | 59092 | | 5000 | 61092 | 25889 |
| 5. | సంగారెడ్డి (జహీరాబాద్) | 13908 | | | 13908 | 2765 |
| | మొత్తం | 70000 | | | 75000 | 28594 |
| 6. | హైదరాబాదు | 75000 | | | 75000 | 3635 |
| 7. | మహబూబ్‌నగర్ | 70000 | 30000 | 4000 | 194000 | 36742 |
| 8. | నల్గొండ | 60000 | | 12120 | 72120 | 38520 |
| 9. | ఖమ్మం | 50000 | | | 50000 | 45673 |
| 10. | వరంగల్లు | 80000 | 25354 | 3000 | 88354 | 76880 |
| | మొత్తం | 625000 | 90354 | 136147 | 881501 | 361736 |

**శ్రీమతి బోడిగ శోభ:** – క్రొత్త తెలంగాణ రాష్ట్రంలో దీపం కనెక్షన్ల పథకం క్రింద లబ్ధి పొందుతున్న తెలంగాణ ఆడపడుచుల కుటుంబాల పక్షాన గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో దీపం పథకం కింద ఇప్పటివరకు ఎన్ని కనెక్షన్లు ఇచ్చారు. కొన్ని ఉమ్మడి కుటుంబాలు ఒకే కనెక్షన్ మీద కొనసాగుతున్నాయని సమాచారం ఉంది. ఒకే ఇంట్లో ఉండే అత్తా కోడళ్లకు రెండు కనెక్షన్లు ఇచ్చే అవకాశం ఉందా? అదే విధంగా గ్రామాల్లో కనెక్షన్లు ఇచ్చిన తరువాత లబ్ధిదారులు గోదాము నుండి తీసుకు వెళ్లడమా, లేక మనమే ఆటోల ద్వారా గ్రామాల్లో ఇవ్వడమా అనే విషయాన్ని మీ ద్వారా గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారిని అడుగుతున్నాను.

మా చొప్పదండి నియోజకవర్గంలో స్కూల్స్‌ను విజిట్ చేస్తున్న సందర్భంలో ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్, అంగన్‌వాడీ సెంటర్లు కూడా గ్యాస్ కనెక్షన్లు కావాలని అడుగుతున్నాయి. వాటి కోసం గ్యాస్ కనెక్షన్లు మనం ఏమన్నా ఇవ్వగలుగుతామా ? ఇప్పటికీ ఈ తెలంగాణ రాష్ట్రంలో కట్టెల పొయ్యి మీద వండుకునే కుటుంబాలు ఎన్ని, జిల్లాల వారీగా ఇచ్చిన కనెక్షన్లు ఎన్నని మీ ద్వారా ఆర్థిక శాఖా మంత్రి గారిని అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో చాలా చోట్ల దీపం పథకం క్రింద ఇచ్చే కనెక్షన్లలో అవకతవకలు జరుగుతున్నాయని, గోదాముల్లో ఇచ్చే గ్యాస్ కనెక్షన్లకు మండలాల్లో ఒక రకంగా, జిల్లాల్లో ఒక రకంగా, రకరకాల రేట్లు చెబుతుండడంతో ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన కొందరు మహిళలు ఇబ్బంది పడుతున్నట్లుగా మా దృష్టికి వచ్చింది. గ్యాస్ ధరను మనం ప్రభుత్వం తరపున ఏమన్నా ఫిక్స్ చేశామా, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ధరకు ఇస్తున్నామా, ఈ ధర విషయంలో ఏమన్నా అవకతవకలు జరిగితే ప్రభుత్వ పక్షాన ఎంత ధర నిర్ణయిస్తాము? దానికి సంబంధించిన క్లారిటీని జిల్లా కలెక్టర్లకు గాని, ఎమ్.ఆర్.ఒ.లకు గాని ఇవ్వగలిగామా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీమతి కోవా లక్ష్మి:**– మన ప్రభుత్వం వచ్చిన తరువాత దీపం పథకం క్రింద ప్రతి మహిళకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఎవరైతే మహిళలు గ్రూప్‌లో ఉండేవారో ఆ గ్రూప్ మహిళలు మాత్రమే గ్యాస్ కనెక్షన్ పొందేవారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా మంది మహిళలు గ్యాస్ కనెక్షన్ తీసుకోవడం మేము కూడా పంపించడం జరిగింది. దీపం పథకం క్రింద ఇచ్చే సబ్సిడీని కొంచెం పెంచుకుంటే బాగుంటుందని తమరి ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

**శ్రీమతి గొంగిడి సునీత:**– మంత్రి గారు డీటైల్డ్ రిప్లైను, దానికి సంబంధించి పూర్తి జిల్లాల వారీగా ఒక షీట్ కూడా ఇచ్చారు. 2014-15, 2015-16, 2016-17 మూడు సంవత్సరాలకు సంబంధించి ప్రతి జిల్లాకు ఎన్ని దీపం కనెక్షన్లు కేటాయించారనే విషయాన్ని చాలా క్లియర్‌గా ఇచ్చారు. గతంలో పది జిల్లాలు మాత్రమే ఉండేవి కాని ఇప్పుడు జిల్లాల సంఖ్య పెరిగింది కాబట్టి ఇంకా జిల్లాల వారీగా కనెక్షన్లు శాంక్షన్ చేసినా, జిల్లాలోని శాంక్షన్స్ కాకుండా టార్గెట్స్ ఏవైతే అలాగే ఉండిపోయాయో ఆ జిల్లా టార్గెట్స్‌ను కొత్తగా ఏర్పడిన జిల్లాలకు ఏమన్నా వాటిని పంపిణీ చేస్తారా? ఆ సంఖ్యను బైఫర్‌కేట్ చేసి ఏ జిల్లాకు సంబంధించి ఆ జిల్లాకు, కొత్త జిల్లాలకు కూడా ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జి.కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, ఒకసారి కట్టెల పొయ్యి మీద వంట చేస్తే సుమారు 400 సిగరెట్లు కాల్చిన దానితో సమానంగా ఆరోగ్యం దెబ్బ తింటుందని ఈరోజు పరిశోధనలో తేలింది. దేశమంతా కూడా ఈ కట్టెల పొయ్యి సిస్టమ్‌ను తీసేసి మహిళల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి ఆకాంక్ష. ఈ సందర్భంగా కొన్ని లక్షల గ్యాస్ కనెక్షన్లను దేశమంతటా ఇవ్వబోతున్నారు. మన తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని గ్యాస్ కనెక్షన్లు కావాలంటే అన్ని కొత్తవి ఇవ్వడానికి వారు సిద్ధంగా ఉన్నారు. హైదరాబాద్ లాంటి సిటీలో 150 శాతం గ్యాస్ కనెక్షన్లున్నాయి. ప్రధాన మంత్రి కోరిక మేరకు ఈరోజు మన రాష్ట్రంలో గ్యాస్ కనెక్షన్ లేని మహిళలందరికీ గ్యాస్ కనెక్షన్లు సరఫరా చేయాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్ర శాసనసభకు జరిగినటువంటి ఎన్నికల ముందు కొన్ని మంజూరు అయ్యాయి గాని కనెక్షన్లు ఇవ్వలేదు. ఈ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని రద్దు చేసింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని మంజూరు చేశారు. అందరికీ అవి గ్రౌండ్ కావడం లేదు. వీటి మీద ఈరోజు కొద్దిగా క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ తెలంగాణ ప్రభుత్వం జిల్లాల వారీగా ఇచ్చిన షీట్‌లో ఇప్పటి వరకు 8 లక్షల 51 వేల 500 కనెక్షన్లను మంజూరు చేయగా, అందులో లబ్ధి పొందిన వారు మాత్రం 3 లక్షల 61వేల 716 మాత్రమే అంటున్నారు. దీంట్లో గ్రౌండ్ కావాల్సినవి ఇంకా ఉన్నాయా మంత్రి గారు చెప్పాల్సిన అవసరం ఉంది. గౌరవ సభ్యురాలు చెప్పినట్లు అనేక జిల్లాల్లో, గ్రామాల్లో ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ అనేది సరిగ్గా లేదు. ఈ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌కు సంబంధించి ప్రభుత్వం సరైన ఆదేశాలను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న డిస్ట్రిబ్యూటర్లకు ఇవ్వాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

**10.40**
**ఉ.**

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ دیپم اسکیم جو خاص طور پر خواتین کے لئے ہے، بہت اچھی اسکیم ہے۔ ہمارے GHMC limits کے اندر جو process ہے وہ GHMC اور GHMC میں ایک ڈپارٹمنٹ ہے UCD، اس کے ذریعہ Civil Supplies Department کو جاتا ہے۔ میں آپ کے ذریعہ بتانا چاہتا ہوں کہ GHMC سے اس subject کو لاتے ہوئے جتنے بھی دیپم اسکیم میں اپلائی کرتے ہیں ان کو Civil Supplies کے عہدیداروں کے حوالے کیا جائے۔ حیدرآباد کے اندر جو figure بتاتے ہیں، 75,000 میں کہتا ہوں کہ جو sanction ہوئے وہ 75,000 ہیں مگر جو release ہوئے وہ کم سے کم 2500 یا 2700 حیدرآباد میں release ہوئے جس کی حکومت کے محکمہ میں عہدیدار نہ ہونے کی وجہ سے اکواری نہ ہو سکی۔ اور اسی طرح سے GHMC کے پاس کئی درخواستیں pending پڑی ہوئی ہیں تقریباً سات آٹھ مہینے سے لگاتار GHMC اور Civil Supplies Department کے پاس pending applications پڑے ہوئے ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ دیپم اسکیم کا یہ subject جی ایچ ایم سی سے نکالتے ہوئے Civil Supplies Department کے حوالے کرنے کی ہدایت دے۔ اور ساتھ ہی ساتھ مارکیٹ میں ایجنسی کے پاس سلنڈر، ریگولیٹر اور اسٹو جو 4,200 میں مل رہا ہے، وہ دیپم کے تحت sanction ہوا تو 2900 میں ملتا ہے۔ اس میں بھی قیمت میں کچھ کمی کی گئی تو بہتر رہے گا۔ میں آپ کے ذریعہ پھر ایک بار حکومت کو یہ بتانا چاہتا ہوں۔ شکریہ۔

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి (ఖైరతాబాద్):–** అధ్యక్షా, అటల్ బిహారీ వాజ్‌పాయ్ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, మహిళలు కట్టెలపొయ్యి మీద వంట చేసుకుంటున్నారని ఆలోచించి, అందరికీ గ్యాస్ కనెక్షన్స్‌ను రూ. 330 కే ఇవ్వాలని దీపం పథకం ప్రవేశపెట్టారు. ఇప్పుడు మన భారత ప్రధాన మంత్రి గారు అయిదు కోట్ల మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలని సంకల్పించారు. అందులో భాగంగా మన రాష్ట్రానికి ఉచితంగా ఎన్ని గ్యాస్ కనెక్షన్స్ వచ్చాయి? ఏజెన్సీ ప్రాంతాలలో ఉంటున్న వారికి గ్యాస్ స్టౌ కొంటే గాని కనెక్షన్ ఇవ్వడం లేదు. బయటైతే అయిదారు వందలకు గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రూ. 1100- 1200 కి గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నారు. ఈ మధ్య రూ. 1930 కి గ్యాస్ కనెక్షన్ ఇచ్చారంట. ఫుల్ సిలెండర్, రెగ్యులేటర్, పైప్‌తో రూ. 900 కు గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలి. ఈ విధంగా ఏజెన్సీ ప్రాంతంలో అధికారులకు మంత్రి గారు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. గ్యాస్ స్టౌ కొనక్కరలేదని మొదటి నుండీ మనం చెబుతూనే వస్తున్నాము. గ్యాస్ స్టౌ కొంటే గాని కనెక్షన్ ఇవ్వడం లేదు. ఈ విషయం గ్రామాలలో ఉన్న ప్రజలకు తెలియడం లేదు. సిటీలో ఉన్న వారికి తెలుస్తుంది. బయట గ్యాస్ స్టౌ విడిగా కొనకున్నా గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దుబ్బాక): –** అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలో గతంలో చాలా మంది పేదలకు దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారు. వైట్ రేషన్ కార్డులున్న మహిళా సంఘాలకు ఇచ్చారు. కొంత మంది పెత్తందార్లు ఇంట్లో గ్యాస్ సిలెండర్స్ ఉండడం ప్రమాదకరం, ల్యాండ్ మైన్స్ ఉన్నట్లు అవుతుందని బెదిరించి వారి కనెక్షన్లను తీసుకున్నారు. రేషన్ కార్డులలో మాత్రం దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ ఉన్నట్లు నమోదయ్యింది. నిజంగా గ్యాస్ కనెక్షన్స్ లేవు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు రుణమాఫీని చేశాయి. ప్రజలకు ఎన్నో ఆర్థిక సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఇది పేద గ్రామీణ మహిళలకు సంబంధించిన అంశం. శాచ్యురేషన్ మోడ్‌లో అందరికి దీపం కనెక్షన్స్ ఇవ్వాలి. తెలిసో తెలియకో కొద్దిగా డబ్బు తీసుకొని కనెక్షన్స్‌ని పెత్తందారులకు ఇచ్చి వారు కట్టెలపొయ్యి మీద వంట చేసుకుంటున్నారు. వారికి కొత్తగా గ్యాస్ కనెక్షన్స్ మంజూరు చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! بہت بہت شکریہ آپ نے مجھے دیپم اسکیم پر بولنے کا موقع دیا ہے۔ میں سب سے پہلے آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ دیپم اسکیم بی پی ایل خاندانوں کے لئے ہے جس میں حکومت بہت سنجیدہ ہے کہ بی پی ایل خاندانوں کے لئے گیس کنکشن دیا جائے۔ 13.11.2104 کو ہمارے منسٹر ایٹلا راجندر صاحب نے یہ اعلان کیا تھا کہ ٹی آر ایس حکومت ہر سال دس لاکھ کنکشن دے گی۔ تو ٹی آر ایس حکومت آکر ڈھائی سال ہو چکے ہیں۔ ڈھائی سال کے اندر مجھے ایک جواب ملا جس میں یہ کہا گیا ہے کہ 8,51,000 sanction ہوئے ہیں۔ It is OK. It is a

Sir, good figure کر اس کے حساب سے 25,00,000 ہوتا تھا۔ جیسا کہ آپ sanction کر رہے ہیں تو 2014 کے اندر شہر حیدرآباد میں 75,000 sanction ہوئے۔ 75,000 میں حکومت کے figure کے حساب سے صرف 3,635 خاندانوں کو فائدہ ہوا ان کو آپ نے گیس کنکشن دیا ہے۔ تو میرے کہنے کا مطلب 2015-16 میں آپ کا Nil sanction ہے اور اسی طرح 2016-17 میں بھی آپ کا Nil sanction ہے۔ تو میں یہ کہنا چاہتا ہوں کہ بی پی ایل خاندانوں کا ریکارڈ آپ کے پاس ایک دن کے سروے میں موجود ہے تو جب ریکارڈ موجود ہے تو میری گزارش ہے کہ آپ ان بی پی ایل خاندانوں کو اگر آپ اس اسکیم میں door to door connection پہنچائیں گے تو آج وہ غریب عورت گیس کے چولہے پر کھانا پکائے گی اور آپ کو اور ہم سب کو دعا دے گی۔ تو میری خواہش یہ ہے کہ آپ اس کو seriously لیجئے اور جلد سے جلد جیسا کہ اس سے پہلے ہمارے ساتھی ممبر نے گزارش کی ہے اس کو Civil Supplies کے ذریعے دیجئے۔ Thank you.

**శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి):–** అధ్యక్షా, చాలా మంది గౌరవసభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు. నేను కొంచెం టైం తీసుకొని చెబుతాను. గౌరవ సభ్యులు రాంచంద్రారెడ్డి గారు చెప్పినట్లుగా ఈ దీపం పథకం 1999-2000 సంవత్సరంలో మొదలయ్యింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి అంటే 2000-2014 మధ్య కాలంలో రాష్ట్రంలో 19 లక్షల 85 వేల మందికి దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బడ్జెట్ రూపకల్పన జరుగుతున్న సందర్భంలో, గౌరవ ముఖ్యమంత్రి గారు, తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ ఆడపడుచుల పాత్ర గొప్పగా ఉందని భావించి, వారికి గిఫ్ట్ ఇవ్వాలని అనుకున్నారు. ఏ ఒక్క ఇంటి ఆడపడుచు కట్టెలపొయ్యి మీద, పిడకల పొయ్యి మీద, కిరోసిన్ స్టౌ మీద వంట చేసుకోకూడదని భావించి శాచ్యురేషన్ మోడ్‌లో గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలని, ముఖ్యమంత్రి గారు అధికారులకు ఆదేశాలిచ్చారు. ఫస్ట్ టైం, బడ్జెట్ రూపకల్పనలో భాగంగా, దీని కోసం వంద కోట్ల రూపాయలు కేటాయించారు. చరిత్రలో ఎప్పుడూ చేయలేదు అధ్యక్షా. సెకెండ్ బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించారు. మేము సర్వే చేస్తే, 20 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వగలిగితే, శాచ్యురేషన్ మోడ్‌లో ఇచ్చిన వారమవుతాము అని తేలింది. గతంలో సీనియర్ మహిళా గ్రూపులకు, జూనియర్ మహిళా గ్రూపులకు, పైరవీలు చేసే వారికి గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చేవారు. లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్స్ అందే అవకాశం తక్కువగా ఉండేది. తెలంగాణ రాష్ట్రంలో, సీనియర్ మహిళా గ్రూప్స్, జూనియర్ మహిళా గ్రూప్స్ అని కాకుండా పేద వారికి గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలనే సంకల్పంతో పది లక్షల గ్యాస్ కనెక్షన్స్ మొదటి సంవత్సరంలో శాంక్షన్ చేయడం జరిగింది. మరొక పది లక్షల గ్యాస్ కనెక్షన్స్ కోసం రూ. 50 కోట్లు కేటాయించడం జరిగింది. పెట్రోలియం శాఖా మంత్రి గారి వద్దకు, నేను మా పార్టీ ఎంపీ వినోద్ గారు వెళ్లాము. మా ముఖ్యమంత్రి గారు పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలని కోరుకుంటున్నారు, హరితహారం కార్యక్రమం మొదలుపెట్టబోతున్నాము అని చెప్పాము. మేము గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నాము, పది లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వమని కోరడం జరిగింది. వారు కొన్ని కనెక్షన్స్ మంజూరు చేశారు. కిషన్‌రెడ్డి గారు చెప్పినట్లు కట్టెల పొయ్యి మీద వంట చేస్తే పొల్యూషన్ ఏర్పడుతుందన్న మాట నిజమే. నేను స్వయంగా మెదక్, అదిలాబాద్, ఖమ్మం జిల్లాలకు వెళ్లి గ్యాస్ కనెక్షన్ శాంక్షన్ చేశాను. శాచ్యురేషన్ మోడ్‌లో గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వదలచుకున్నాము. ఏ ఒక్కరికీ రిజెక్ట్ చేసే ఆస్కారం లేదు. నేను స్వయంగా జిల్లాల వారీగా వెళ్లి, దీపం కనెక్షన్స్ క్రింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడానికి ప్రారంభోత్సవం చేసి వచ్చాను. పూర్తి స్థాయిలో ఏ జిల్లాలో కూడా గ్రౌండ్ చేసుకోలేకపోయారు. రామలింగారెడ్డి గారు చెప్పారు. గతంలో గ్యాస్ కనెక్షన్స్ తీసుకొని గ్రౌండ్‌లో లేకపోయినా లిబరల్‌గా వారికి గ్యాస్ కనెక్షన్స్ ఇస్తాము. రిజెక్ట్ చేసే ఆస్కారం లేదు. జిల్లాల వారీగా లిస్ట్ మీ దగ్గర ఉంది. యాక్చ్యువల్‌గా శాంక్షన్ చేసిన కనెక్షన్స్ 8 లక్షల 51 వేల 501 అధ్యక్షా. అందులో 3 లక్షల 61 వేల 716 కనెక్షన్స్ దీపం పథకం ద్వారా ఇవ్వడం జరిగింది.

**10.50 ఉ.** కేంద్ర ప్రభుత్వం నుంచి కార్పోరేట్ రెస్పాన్సిబిలిటీ కింద 4 లక్షలా 73వేల కనెక్షన్లు ఇచ్చాం. అంటే మొత్తం కలిపితే ఇప్పటివరకు 8 లక్షలా 34వేల గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వడం జరిగింది. ఇంకా నేను సభ్యులకు విజ్ఞప్తి చేసేదేమిటంటే ఎంత మందికి ఏ నియోజకవర్గంలో ఎవరు దరఖాస్తు పెట్టినా అన్నింటిని మంజూరు చేశాము. జిల్లాలలో కలెక్టర్లు ఛైర్మన్‌లుగా ఉండి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకపోతున్నారు. ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గం అంటే 119 నియోజకవర్గాలలో ఏ ఎమ్మెల్యేగారైనా నా నియోజకవర్గంలో గ్యాస్ కనెక్షన్‌లు కావాలని అడిగితే అన్ని శాంక్షన్ చేయించి గ్రౌండ్ చేయించే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇప్పటికే మండలాలవారీగా గ్యాస్ కనెక్షన్‌లకు సంబంధించిన సిలిండర్లు గోడౌన్‌లలో ఉన్నాయి. పెద్దగా ఇబ్బంది లేదు. 8 కిలో మీటర్లలోపు ఒక రూపాయి ఖర్చు లేకుండా ఫ్రీగా సప్లై చేస్తాం. 8 కిలోమీటర్ల నుంచి 30 కిలోమీటర్ల వరకు రూ.10 చార్జ్ చేస్తారు. 30 కిలోమీటర్ల పైబడి ట్రాన్స్‌పోర్ట్ చేయాల్సి ఉంటే రూ.15 చార్జ్ చేస్తాము. ముఖ్యమంత్రిగారు హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంలో అనేకమార్లు ఈ చెట్లను నరకొద్దు, కట్టెల పొయ్యి మీద వండుకోవద్దని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా గౌరవసభ్యులందరూ దానిని స్పిరిట్‌గా తీసుకొని తూ.చా. తప్పకుండా అమలుచేయాలని నేను కోరుతున్నాను.

**శ్రీమతి బోడిగ శోభ:–** అధ్యక్షా, నేను మంత్రిగారిని ఇంతకుముందే అడగడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ కట్టెల పొయ్యిమీదనే వంట చేస్తున్నారు. కాబట్టి దీనికి సంబంధించి మంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, అన్ని నియోజకవర్గాలలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కట్టెల పొయ్యి మీద వంట చేయకుండా గ్యాస్ కనెక్షన్లు సరఫరా చేస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.1866 Minister for Medical & Health. రాష్ట్రంలో డెంగ్యూ మరియు టైఫాయిడ్‌కి సంబంధించి చెప్పండి.

## వైరస్ సంబంధ వ్యాధుల వ్యాప్తి

ప్రశ్న నెం.100(1886)

శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), డా. జి చిన్నారెడ్డి(వనపర్తి), శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్):– వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో డెంగ్యూ, టైఫాయిడ్ మున్నగు విష జ్వరాలు పెరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రతి సంవత్సరం దాదాపు 10 లక్షల తీవ్ర డయేరియా వ్యాధి (ఎ.డి.డి.) కేసులు నివేదించబడుతున్న విషయం, సరైన చికిత్స అందకపోవడం వల్ల అనేకుమంది తమ ప్రాణాలు కోల్పోతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ సి. లక్ష్మారెడ్డి ):** (అ) లేదండీ

(ఆ) లేదండీ

(ఇ) నివారక, చికిత్స చర్యలను చేపట్టడమయింది. అధ్యక్షా, ప్రభుత్వ పరంగా విష జ్వరాలు ప్రబలకుండా ఎన్నో రకాల చర్యలు చేపట్టడం జరిగింది. గతంలో వర్షాకాలం రాగానే ఏజెన్సీ ప్రాంతాలలో విషజ్వరాల బారినపడి ఎంతోమంది చనిపోయారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారి సూచనల మేరకు ఏజెన్సీ ప్రాంతాలలో ఎట్టి పరిస్థితులలో విష జ్వరాలు ప్రబలకుండా వాటిని కంట్రోల్‌చేయడానికి ప్రజలలో అవేర్‌నెస్ తీసుకురావాలనే ఉద్దేశంతో ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గత సంవత్సరం అదిలాబాద్ జిల్లాలో విష జ్వరాలు ప్రబలడంతో అక్కడ ప్రజలను అప్రమత్తంచేసే భాగంలో నేను కూడా అక్కడ రెండు రోజులుండి ఆ ప్రాంత ప్రజాప్రతినిధుల సహకారంతో అన్ని గ్రామాలు తిరిగి పూర్తిస్థాయిలో వారికి చికిత్సను అందించి ఒక్కరు కూడా చనిపోకుండా కంట్రోల్‌చేయడం జరిగింది.

అట్లాగే ఈ సంవత్సరం కూడా వర్షాకాలం రాకముందే మే మాసంలోనే ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి అన్ని శాఖలను సమన్వయం చేయడంతోబాటు మా హెల్త్ డిపార్ట్‌మెంటును పూర్తిగా అప్రమత్తంచేసి విషజ్వరాలు రాకుండా ముందే కంట్రోల్‌చేయడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతాలలో మూఢ నమ్మకాలతో జ్వరాలు వచ్చినా డాక్టరుకు చూపించుకోకపోవడం వల్ల జ్వరం ముదిరి గతంలో వారు చనిపోవడం కూడా జరిగింది. అందువల్ల ఆ ప్రాంతాలకు కళా బృందాలను పంపించి వారికి అవగాహన కల్పించాం. వీటితోబాటుగా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగింది. ఈ రకంగా ప్రభుత్వపరంగా అనేక రకాల చర్యలు చేపట్టడం జరిగినందున పూర్తిగా కంట్రోల్‌చేయగలిగాం. అట్లాగే రాష్ట్రవ్యాప్తంగా నేను గౌరవ సభ్యులను కోరేదేమిటంటే ఇది ఒక్క హెల్త్ డిపార్ట్‌మెంటుతో కంట్రోల్ కాదు. RWS, పంచాయతీరాజ్, నగరాలలో మున్సిపాలిటీలు సమన్వయంతో ఆయా ప్రాంతాలలో పరిశుభ్రత ఉండే దిశగా, దోమలు నివారించే దిశగా అందరం కలసికట్టుగా చర్యలు చేపడితేనే మనం దీనిని అరికట్టడానికి అవకాశముంటుంది. కాబట్టి ఆ దిశగా మీరందరూ కలసిరావాలని కోరుతున్నాను. శాసనసభ్యులు ఎవరి నియోజకవర్గంలో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దోమల నివారణ కావచ్చు, ఆ ప్రాంతాల పరిశుభ్రత కావచ్చు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి వాటిల్లో ప్రజాప్రతినిధులు కూడా కొంత చొరవ తీసుకొని ప్రభుత్వపరంగా, మా శాఖపరంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుంది.

**శ్రీ గంగుల కమలాకర్(కరీంనగర్):–** అధ్యక్షా, గౌరవ మంత్రి గారికి మా అందరిపక్షాన చేసే రిక్వెస్ట్ ఏమిటంటే డెంగ్యూ అనే ప్రాణాంతకవ్యాధి గతంలో కలరా మాదిరిగా రాత్రికిరాత్రే స్ప్రెడ్ అవుతుంది. ఒకేసారి వందల మందికి ఆ డిసీజ్ వచ్చే ఆస్కారమున్నది. కాబట్టి దీనికి ప్రివెన్షన్ తప్పనిసరిగా అవసరం. అన్ని టౌన్‌లలో మునిసిపాలిటీల కోఆపరేషన్‌తో చేయాలి. ఎందుకంటే డెంగ్యూ మురికి కూపంలో నుంచి రాదు. స్టాగ్‌నేషన్ వాటర్ నుంచి వస్తుంది. ఒకవేళ డెంగ్యూ వస్తే ఇమ్మీడియట్‌గా వారికి తెల్ల కణాలు ఎక్కించేందుకు ప్లేట్‌లెట్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ఒక ప్లేట్‌లెట్ సెంటర్లో SDP గానీ RDP గానీ చేయాలంటే రూ.7వేల నుంచి

రూ.8వేల ఖర్చు వస్తున్నందున ఆ కిట్లను ఏరియా ఆస్పత్రులలో గానీ, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో గానీ డెంగ్యూ వ్యాధిగ్రస్తుల కోసం ప్లేట్‌లెట్లు ఎక్కించేందుకు ప్లేట్‌లెట్ సెంటర్‌తోబాటు కిట్ కూడా అందుబాటులో ఉంటే అక్కడి నుంచి హైదరాబాదు రాకుండా అక్కడనే బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ చేసుకుంటే బ్రతికే అవకాశముంటుంది. ఎందుకంటే ఒకసారి డెంగ్యూ వచ్చిన పేషెంటుకు రాత్రికి రాత్రే లక్ష నుంచి లక్షా యాభై వేల తెల్ల కణాలు పడిపోతాయి కాబట్టి వాటిని వెంటనే రికవర్ చేయాలంటే only single donor platelets SDP ద్వారా మాత్రమే రికవరీ అవుతుంది. లేదంటే RDP ద్వారా మినిమం పది, పదిహేను రోజులుంటే మనిషి కోమాలోకి వెళ్లే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ప్రతి ఏరియా ఆస్పత్రిలో ప్లేట్‌లెట్‌లను ఎక్కించడానికి ప్రత్యేక మెషినరీనిచ్చి ఆ కిట్లను కూడా అందుబాటులో ఉంచాలని గౌరవ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను.

11.00 ఉ. **శ్రీ బి. మదన్ లాల్ (వైరా):–** అధ్యక్షా, ఏజెన్సీ ఏరియాలోనే కాకుండా మైదాన ప్రాంతాల్లో, సిటికి దగ్గర ఉన్న ప్రాంతాల్లో కూడా డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు వచ్చి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరం వచ్చిన వ్యక్తులు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగానే మీకు ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గిందని, ప్లేట్‌లెట్స్‌ను ఎక్కించాల్సిన అవసరం ఉన్నదని రోగులను భయపెడుతున్నారు. ప్లేట్‌లెట్స్ విషయమై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించడానికి గ్రామ స్థాయిలో ఏమైనా చర్యలు చేపడుతున్నారా? మా నియోజకవర్గంలోని సింగరాయ పాలెం గ్రామంలో 250 మంది వ్యక్తులకు డెంగ్యూ జ్వరం రావడం వల్ల కుటుంబాలకు కుటుంబాలే పూర్తిగా వారం , పది రోజుల తరబడి ఆసుపత్రిలో ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఒక్కో కుటుంబం కూడా లక్షనుంచి లక్షన్నర రూపాయలు ఖర్చు చేసేనప్పటికి ఆరుగురు వ్యక్తులు చనిపోవడం జరిగింది. కాబట్టి ఈ డెంగ్యూ జ్వరాన్ని ఆరోగ్యశ్రీ జాబితాలో చేర్చినట్లైతే పేదలకు మేలు కలిగించనట్లౌతుందని మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

**శ్రీ డి. చిన్నయ్య(బెల్లంపల్లి):–** అధ్యక్షా, డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు వర్షకాలం లో పెరిగిపోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. రాష్ట్రంలో 10 లక్షల తీవ్ర అతిసార వ్యాధి కేసులు నమోదయ్యాయని వార్తాపత్రికల్లో వచ్చిన విషయం వాస్తవమేనా; మా నియోజకవర్గంలోని కాసుపేట మండలంలో గత 30 సంవత్సరాల నుంచి ఒక అంబులెన్స్ వ్యాన్ ఉండేది. కానీ, పోయిన సంవత్సరం మాజిల్లా అధికారులు ఆ వ్యాన్‌ను కాగజ్‌నగర్‌లో పెట్టడం జరిగింది. ఈ విషయమై నేను నాలుగు సార్లు జిల్లా పరిషత్ సమావేశాల్లోనూ, డి.హెచ్.ఎమ్.ఓ.ను కోరడం జరిగింది. గత వర్షకాలంలో 4గురు వ్యక్తులు చనిపోవడం జరిగింది. ప్రతి పి.హెచ్.సి.కి మంత్రి గారు అంబులెన్స్‌లను ఇస్తున్నామని చెబుతున్నందున తప్పకుండా అక్కడ కూడా అంబులెన్స్‌లను ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి:–** అధ్యక్షా, గత సంవత్సరం డెంగ్యూ, టైఫాయిడ్, అతిసార వ్యాధులు సోకడం వల్ల ఎవరైనా చనిపోయారా? చనిపోయినట్లైతే జిల్లాల వారీగా ఆ వివరాలను తెలియజేయండి. ఎవరూ చనిపోకుండా ప్రికాషనరీ మెజర్స్‌ని తీసుకున్నట్లైతే సదరు విషయాలను తెలియజేయాలని మనవి. ఒక్క దోమ 250 దోమలకు జన్మనిస్తుంది. ఈ హైదరాబాద్ పరిసరాల చుట్టూ ఉన్న చెరువుల దగ్గర దోమలు విపరీతంగా పెరగడం వల్ల నోటిఫైడ్ చేసిన 1450 స్లమ్‌లతోబాటు, నోటిఫైడ్ చేయని స్లమ్‌లలోని ప్రజలందరూ నిద్రపోలేకపోతున్నారు. ఆరోగ్య శాఖ జి.హెచ్.ఎమ్.సి.తో కలిసి ఈ దోమల నివారణకు ఏవైనా ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నదా? అనే విషయాలను తెలియజేయాలని కోరుకుంటున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! بہت بہت شکریہ۔ آپ ہم کو ہی بھول گئے تھے صاحب! آج یہ جو سب سے اہم question ہے وہ health کے اوپر ہے۔ یہ جو viral fever پھیل رہا ہے اس کے اوپر یہ ایک اہم سوال ہے۔ اس viral کے اندر fever آتا ہے ڈینگو، ملیریا یا چکن گونیا ایسی کئی بیماریاں آ رہی ہیں صاحب۔ یہ بیماریاں کس لئے آ رہی ہے؟ اس لئے آ رہی ہیں کہ ہم برابر precaution نہیں لے رہے ہیں۔ تو میرا آپ کے ذریعہ حکومت کو یہ سوال ہے کہ پچھلے سال کے مقابلہ اس سال دواخانوں میں پانچ گنا زیادہ کیسس آئے ہیں صاحب۔ مثال کے طور پر تین مہینے پہلے فیور ہاسپٹل کے اندر 11,474 کیس آئے۔ تو میرا حکومت سے یہ سوال ہے کہ یہ جو بیماریاں بڑھ رہی ہیں یہ کیوں بڑھ رہی ہیں؟ اس پر precaution لینا ضروری ہے۔ چونکہ ہم لوگ کوئی بھی چیز ہونے کے بعد treatment کرتے ہیں، کسی کو ointment لگاتے ہیں۔ اس سے نہیں ہوتا۔ Precaution اس لئے لینا ضروری ہے کہ ڈینگو کے ایک کیس میں میرے حلقہ کے محلہ فرسٹ لانسر میں ایک معصوم بچہ مر گیا ہے۔ اس لئے میں آپ کے ذریعہ حکومت کو کچھ suggestions دینا چاہتا ہوں۔ ڈینگو کا جو form ہوتا ہے وہ مچھر کے ذریعہ صاف پانی میں ہوتا ہے۔ اس کے ساتھ ملیریا آتا ہے وہ گندے پانی سے آتا ہے۔ ہمارے پاس جتنے بھی open spaces ہیں، جتنے ponds ہیں، اور اس کے ساتھ ہی ساتھ جیسا کہ military area ہوتا ہے اور سرکاری اسکولس ہوتے ہیں جو صبح سے شام تک چلتے ہیں۔ اس کے بعد ان کو کوئی نہیں پوچھتا۔ تعطیلات میں دو دو، تین تین مہینے بند رہتے ہیں صاحب۔ اس میں کوئی صاف صفائی نہیں ہوتی۔ وہاں سے مچھر form ہوتا ہے۔ اور ایک اہم چیز یہ ہے کہ پرانے شہر میں کئی گلیوں اور سڑکوں پر گاڑیاں کئی دنوں سے ٹھہری رہتی ہیں۔ ان گاڑیوں کے اندر بھی مچھر breeding کرتا ہے۔ Main چیز یہ ہے کہ جہاں پر larva رہتا ہے وہاں پر breeding شروع ہوتی ہے۔ ہم کو anti larva پر زیادہ توجہ دینا ہے۔ مچھر اگر form ہو جاتا ہے تو وہ spread ہو جاتا ہے۔ راستے پر tyres پڑے ہوئے رہتے ہیں تو ایسی situation میں میں حکومت سے مطالبہ کرتا ہوں کہ local police اور ٹرافک پولیس کو لگا کر تمام گاڑیاں لے جا کر scrap کیجئے۔ ان لوگوں کو پہلے نوٹس دیجئے کہ وہ گاڑیاں ہٹائیں۔ ان کا کام یہ ہے کہ وہ کچرا اور سامان ہٹائیں، اپنا سامان ہٹائیں، جس کی وجہ سے معصوم لوگ پریشان ہو رہے ہیں۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ کیا سرکاری دواخانوں میں پورے posts بھرے ہوئے ہیں؟ ہمارے پاس Primary Health Centers شہر میں 85 ہیں۔ ان میں بھی posts خالی پڑے ہوئے ہیں۔ تو یہ تمام posts کو fill کرنا چاہئے۔ آئندہ مانسون آنے سے پہلے ہم precaution لیں اور GHMC کو بھی ساتھ لے کر ہم ان بیماریوں کو ختم کریں گے تو وہی ہماری اور حکومت کی سب سے بڑی کامیابی ہوگی۔ مجھے وقت دئے جانے پر میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

**శ్రీ ఎమ్. యాదగిరి రెడ్డి (జనగామ):–** అధ్యక్షా, ప్రస్తుతం జనగాం జిల్లాగా మారింది. జనగామలోని ఏరియా ఆసుపత్రికి ఇంకా జిల్లాస్థాయి హోదా రాలేదు. ఈ ఆసుపత్రిలో డెంగ్యూ పరీక్షలు మాత్రమే జరుగుతున్నాయి కానీ వైద్యం మాత్రం అందడం లేదు. కావున, ఈ ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరానికి సంబంధించిన వైద్యాన్ని అందించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

**శ్రీమతి కోవా లక్ష్మి:–** అధ్యక్షా, ఉట్నూరు, జైనూర్, సిరిపూర్, నానూర్, లింగాపూర్ ప్రాంతాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలు, ఈ ప్రాంతాల్లో గిరిజనులు, ఆదివాసీలు ఎక్కువగా ఉంటారు. ప్రతి సంవత్సరం వైరల్ ఫీవర్ వల్ల అనేక మంది చనిపోతున్నారు. గత ప్రభుత్వాల సమయంలో ఈ వ్యాధుల వల్ల 250–300 మంది చనిపోగా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హెల్త్ మినిస్టర్, జిల్లా మంత్రులు ఈ వైరల్ ఫీవర్స్‌ని అరికట్టడం జరిగింది. మా జైనూర్ ప్రాంతంలోని 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మారుస్తామని హెల్త్ మినిస్టర్ గారిచ్చిన హామీని నెరవేర్చినట్లైతే గిరిపుత్రుల ప్రాణాలను కాపాడిన వారామౌతామని తెలియజేస్తున్నాను.

11.10 ఉ.

**డా. సి. లక్ష్మారెడ్డి :–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది డెంగ్యూ వ్యాధి గురించి వివిధ రకాల ప్రశ్నలు అడగడం జరిగింది. మనమందరం కలసికట్టుగా జాగ్రత్తలు తీసుకుంటే తప్ప డెంగ్యూ వ్యాధిని నివారించడానికి అవకాశం లేదు. హెల్త్ డిపార్ట్‌మెంట్ తరఫు నుండి పూర్తి స్థాయిలో అన్ని చర్యలు చేపడుతున్నాము. డెంగ్యూ వ్యాధి అనేది మంచినీటిలో పెరిగిన దోమల ద్వారా మరియు పగటి పూట కుట్టిన దోమల ద్వారా వస్తుంది. దోమల నివారణ కార్యక్రమం చేపడుతూ, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మా శాఖ తరఫు నుండి ఫ్రైడే రోజు నిల్వ ఉన్న నీటిని పారద్రోలడం ద్వారా దోమలు పెరగకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరుగుతుంది. డెంగ్యూ విషయంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే వారు భయపడి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చుపెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఏ జ్వరానికి సంబంధించి అయినా కొంత ప్లేట్‌లెట్స్ తగ్గినంత మాత్రాన అది డెంగ్యూ జ్వరము కాదు. 10వేల కన్నా ఎక్కువ ప్లేట్‌లెట్స్ పడిపోతే తప్ప ప్లేట్‌లెట్స్ ఎక్కించాల్సిన అవసరం ఉండదు. కాబట్టి, ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ట్రీట్‌మెంట్ ప్రోటోకాల్ పాటించకుండా, అనవసరంగా సర్జరీస్ చేసిన వారి మీద తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్ని ఆసుపత్రులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఈ విషయమై మంత్లీ రిపోర్ట్ కూడా తెప్పించే విధంగా మెడికల్ డిపార్ట్‌మెంట్ నుండి అన్ని రకాల చర్యలు చేపడుతున్నాము. మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఢిల్లీ నుండి పర్మిషన్ తీసుకుని గద్వాల్, తాండూరు, సంగారెడ్డి, సిద్దిపేట, కామారెడ్డి, నిర్మల్, జగిత్యాల, జనగాం, కొత్తగూడెం, భద్రాచలం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో 12 ఆసుపత్రుల్లో ప్లేట్‌లెట్స్ సపరేటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అవి అందుబాటులోకి కూడా వచ్చాయి. డెంగ్యూ వ్యాధికి సంబంధించిన కేసులు పెరిగిన మాట వాస్తవమే. గతంలో పట్టించుకునే వారు లేక టెస్టులు కూడా చేయక ఈ కేసులు పెరిగాయి. మా శాఖ పరంగా ఎక్కడికక్కడ టెస్టులు చేయించి వెంటనే ట్రీట్‌మెంట్ అందించడం వలన కొంత కంట్రోల్ అయ్యాయి. హైదరాబాదులో 2 కేసులు, డోర్నకల్‌లో 2 కేసులు పూర్తిగా డెంగ్యూ వ్యాధితో చనిపోయిన మాట వాస్తవము. ఏజెన్సీ ప్రాంతాల్లో గాని, మైదాన ప్రాంతాల్లో గాని మిగతా నగర ప్రాంతాల్లో గౌరవ సభ్యులందరి సహకారంతో మరియు మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల కోఆర్డినేషన్‌తో అవగాహన మరియు పరిశుభ్రత కార్యక్రమాలు పటిష్ఠంగా చేపట్టి భవిష్యత్తులో వీలైనంత వరకు నివారించడానికి ప్రయత్నం చేస్తాము.

**శ్రీ జి.కిషన్ రెడ్డి :–** అధ్యక్షా, అవసరమైన విషయం చెప్పకుండా అన్ని విషయాలు చెబుతున్నారు. ఈ డెంగ్యూ వ్యాధిని ఆరోగ్యశ్రీ లో భాగంగా తీసుకోవాలి. ఉస్మానియా ఆసుపత్రిలో నర్సింగ్ స్టూడెంట్ విష జ్వరానికి గురై చనిపోయింది. చాలా మంది పేద కుటుంబాలు లక్షల రూపాయలు ఖర్చు పెట్టలేక బాధపడుతున్నారు కాబట్టి, దీనిని ఆరోగ్యశ్రీ క్రింద తీసుకోవాలి. విష జ్వరాలతో చనిపోయిన వారిని ప్రభుత్వం దాచిపెడుతోంది. ప్రైవేటు ఆసుపత్రుల వారు కూడా బయటకు పొక్కకుండా చేస్తున్నారు. డెంగ్యూ ద్వారా మరణాలు చాలా పెరిగిపోతున్నాయి కాబట్టి, ఇప్పటికైనా ఈ వ్యాధిని ఆరోగ్యశ్రీ క్రింద తీసుకోవాలని కోరుతున్నాను.

**డా. సి. లక్ష్మారెడ్డి :–** అధ్యక్షా, డెంగ్యూ అనేది ఇప్పటికే గత సంవత్సరం నుండి ఆరోగ్యశ్రీలో చేర్చడం జరిగింది. డెంగ్యూ అనే పేరుతో కాకుండా కోడ్–సెప్సిస్ అనే అంశంగా చేర్చడం జరిగింది. డెంగ్యూ అంటే ప్రైవేటు ఆసుపత్రుల్లో మిస్ యూజ్ చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి సెప్సిస్ అనే కోడ్‌తో డెంగ్యూకి ఆరోగ్యశ్రీలో భాగంగా ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతోంది.

## వెల్‌నెస్ సెంటర్లు

ప్రశ్న నెం. 101 (152-సి)

సర్వశ్రీ సోలిపేట రామలింగా రెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):– వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదార్లు మరియు జర్నలిస్టులకు అవసరమయితే కార్పోరేటు ఆసుపత్రులకు రిఫరల్ సౌకర్యంతో పాటు ఉచిత ఓ.పి. చికిత్సను సమకూర్చడానికి ప్రభుత్వం ఇటీవలే వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, సదరు కేంద్రాలలో సమకూర్చాలని ప్రతిపాదించిన సేవల వివరాలు ఏమిటి;

(ఇ) రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన వెల్‌నెస్ సెంటర్ల సంఖ్య ఎంత?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు ( డా. సి. లక్ష్మారెడ్డి):** (అ) అవునండీ. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదార్లు మరియు జర్నలిస్టుల కోసం 17-12-2016 తేదీన ఓ.పి. చికిత్సా సౌకర్యాన్ని సమకూర్చడానికి వెల్‌నెస్ సెంటర్లని ప్రారంభించడమయింది.

(ఆ) ఎ) జనరల్ మెడిసిన్, డెంటల్, ఆప్తమాలజి, గైనకాలజి, ఆయుష్, ఫిజియోథెరపి, యోగాకు సంబంధించిన అవుట్ పేషెంట్ సేవలు.

(బి) ఫార్మసీ.

(సి) ప్రాథమిక ల్యాబ్ పరీక్షలు.

(ఇ) ప్రారంభంలో 14 కేంద్రాలు వనస్థలిపురం, ఖైరతాబాదు, కూకట్‌పల్లి, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, గాంధీ & నిమ్స్ వద్ద హైదరాబాదులో 6 కేంద్రాలు, మునుపటి జిల్లా ప్రధాన కార్యస్థానాలలో 8 కేంద్రాలు.

**శ్రీ సోలిపేట రామలింగా రెడ్డి :–** అధ్యక్షా, మంత్రి గారు స్వయంగా వైద్య వృత్తి నుండి వచ్చిన వారు. నేను జర్నలిస్టు వృత్తి నుండి వచ్చిన వ్యక్తిని. మంత్రి గారు ఇచ్చిన సమాధానం కొద్దిగా సత్యదూరం అనిపిస్తుంది. వెల్‌నెస్ సెంటర్లు ప్రారంభించారు కాని, జర్నలిస్టులకు సంబంధించి ట్రీట్‌మెంట్ ఎక్కడా చేయడం లేదని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన కార్డును కూడా కొన్ని ప్రైవేటు మరియు కార్పోరేట్ ఆసుపత్రుల వారు కొంత రెఫ్యూజ్ చేసినా పరవాలేదు కాని అవమానకరంగా తిరస్కరిస్తున్నారు. పేషెంట్‌ను అవమానం చేసి పంపిస్తున్నారు తప్ప ఇప్పటి వరకు ట్రీట్‌మెంట్ అయితే జరగడంలేదు. ఈ విషయమై ఎన్ని ప్రైవేటు ఆసుపత్రుల మీద చర్యలు చేపట్టారు. ప్రభుత్వం అన్ని రకాలుగా సౌకర్యాలు అందిస్తున్నప్పటికీ, మన సౌకర్యాలతో తెలంగాణ గడ్డ మీద ఆసుపత్రి పెట్టుకుని ఒక పేషెంట్ పోతే కనీసం మనిషి అని మర్చిపోయి అమానుషంగా ప్రైవేటు మరియు కార్పోరేట్ ఆసుపత్రి యజమానులు తిరస్కరిస్తుంటే ఇప్పటి వరకు యాక్షన్ తీసుకోలేదు. ఈ రాష్ట్రంలో 8వేలకు పైగా జర్నలిస్టులు ఉన్నారు. అందులో ఎంత మందికి ఈ సెంటర్ ద్వారా ట్రీట్‌మెంట్ చేశారు. సుమారు 5వేల కుటుంబాలకు హెల్త్ కార్డులు ఇచ్చారు. అంటే 18వేల మంది సభ్యులకు హెల్త్ కార్డులు ఉన్నట్టు లెక్క. అందులో ఎంత మందికి ట్రీట్‌మెంట్ జరిగింది, ఏమేమి ట్రీట్‌మెట్లు జరిపారు? కేవలం హైదరాబాదులోనే కొన్ని సెంటర్లు పెడితే సరిపోదు. జర్నలిస్టులు తెలంగాణ వ్యాప్తంగా ఉన్నారు. అన్ని సెంటర్లలో సౌకర్యాలు ఉండాలి. హైదరాబాదు ఓ.పి. సెంటర్‌కు రిఫర్ చేస్తే ఓ.పి. సెంటర్‌కు వచ్చే వరకు ప్రాణం పోయే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వాన్ని నిందించడం కాదు. ఒక పరిశ్రమలో ఎవ్వరైనా ధర్నా చేశారంటే పరిశ్రమ యజమానికి వ్యతిరేకంగా చేస్తారు. వాస్తవంగా పత్రికా యజమానులు ఎవరూ పట్టించుకోవడంలేదు. ఈ రాష్ట్రంలో కనీస కార్మిక చట్టాన్ని కూడా అమలు చేయని ఏకైక పరిశ్రమ అంటే అది పత్రికా పరిశ్రమ తప్ప మరొకటి కాదు. కార్మికుల గురించి పుంఖానుపుంఖాలు స్టోరీలు వ్రాస్తారు. కాని, పని చేసే కలం కార్మికుల గురించి అసలు పట్టించుకోరు. మాట్లాడినా దాని మీద వార్త వేయరు. కాని ఇది కరెక్ట్ వేదిక. ఎవరితోనో వ్రాయించుకుని విలేఖరులను ప్రక్కన పెట్టి పే ఆర్టికల్స్ ప్రింట్ చేస్తారు. యాజమాన్యం అసలే పట్టించుకోవడంలేదు. ప్రభుత్వమైనా పట్టించుకోవాలి. ముఖ్యమంత్రి గారు కూడా మొదటి నుండి జర్నలిస్టుల పట్ల పక్షపాతంగా ఉండే వ్యక్తి. నేను జర్నలిస్టు యూనియన్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు సిద్దిపేటలో మెదక్ జిల్లా జర్నలిస్టులందరికి అప్పుడు కేసీఆర్ గారు సిద్దిపేట ఎమ్.ఎల్.ఏ.గా ఉండి, మొత్తం జర్నలిస్టులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి బస్ పాస్‌ల సౌకర్యం, భోజన సౌకర్యం కల్పించిన చరిత్ర మన ముఖ్యమంత్రి గారికి ఉంది. జర్నలిస్టుల పట్ల ప్రేమ ఉన్నప్పటికీ కార్పోరేట్ యాజమాన్యం కావచ్చు, పత్రికా యాజమాన్యం కావచ్చు అధికారులు కూడా పట్టించుకోకపోవడంతోనే జర్నలిస్టులకు 100 శాతం రావాల్సిన సౌకర్యాలు అందడం లేదు. ఈ విషయమై మంత్రి గారు విపులంగా సమాధానం ఇచ్చి, ఈ సమస్యను సమాధానంతోనే కాకుండా ఇక్కడే పరిష్కారం అయ్యే విధంగా మంచి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

11.20 ఉ. **శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:–** అధ్యక్షా, ఉద్యోగులకు ఈ స్కీమ్ వరంలాంటిది. గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఈ స్కీమ్ కావాలని అడుగుతున్నాము. గతంలో చాలా మంది ముఖ్య మంత్రులు మారిపోయారు, వందకు పైగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఉద్యోగుల తరఫున సెక్రటరీ జనరల్‌గా, అందరి ఉద్యోగుల తరఫున నేను పోరాడిన సందర్భాలు ఉన్నాయని తెలియజేస్తున్నాను. కాని గతంలో సమావేశాలకే ఈ బిల్లు పరిమితమైంది, తప్ప కార్యాచరణలోకి రాలేదు. కాని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేట్ ఆసుపత్రిలో కూడా వైద్యం అందిస్తామని ప్రకటించడమే కాకుండా, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు మాత్రమే ఈ స్కీమ్‌లో ఉండేవారు. కాని వీరితోపాటు తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్ట్‌ల పాత్ర కూడా చాలా ఉందని, వారిని కూడా ఇందులో యాడ్ చేయాలని మొట్టమొదటిసారిగా ఆలోచన చేసింది గౌరవ ముఖ్య మంత్రి గారు.

కొన్ని రోజుల క్రితం వరకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వీరిని అడ్మిట్ చేసుకునేవారు కాదు. దీనివల్ల నాలుగు రోజుల క్రితం వారితో ఒప్పందం చేసుకుని, ఎన్.ఐ.జి.హెచ్. ఆసుపత్రుల్లన్నిటిలో సమర్థవంతంగా ఈ స్కీమ్ అమలు అవుతున్నదని తెలియ జేస్తున్నాను. ఎవరైతే అపోలో, కేర్, ఆసుపత్రుల్లో కోటీశ్వరుడు వైద్యం చేయించుకుంటున్నాడో, ఆ ఆసుపత్రుల్లో సామాన్య రిటైర్డ్ ఉద్యోగి, ఉద్యోగులు, జర్నలిస్ట్‌లు కూడా వైద్యం చేయించుకుంటున్నారు. కాని 14 సెంటర్లలో మాత్రమే ఏర్పాటు చేసారని మంత్రి గారు తెలిపారు. కాని 31జిల్లాలు ఉన్నాయి, కనుక కనీసం జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఒక వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుంది, కనుక ఈ విషయమై ప్రభుత్వం ఏమైనా ప్రతిపాదనలు తయారు చేస్తున్నారా? ప్రస్తుతం ఒక వెల్‌నెస్ సెంటర్‌ను మొదలు పెట్టారని చెప్పారు. మిగిలిన వాటిని ఎప్పటిలోగా మొదలుపెడతారు? ప్రస్తుతం మొదలు పెట్టిన వెల్‌నెస్ సెంటర్‌లో ఎమ్.ఆర్.ఐ., సీటీ స్కాన్‌ను ఏర్పాటు చేశారా? ఒకవేళ వీటిని ఏర్పాటు చేయకపోతే వీటిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు, ఎప్పటి లోగా వీటిని ఏర్పాటు చేస్తారు? ఓ.పి విభాగంలో స్పెషలిస్ట్ డాక్టరును ఏర్పాటు చేశారా? ఒక వేళ ఏర్పాటు చేయకపోతే ఎప్పటిలోపు వీరిని ఏర్పాటు చేస్తారు? హార్ట్, క్యాన్సర్, మరియు కొన్ని క్రానిక్ డిసీజెస్‌కి సంబంధించిన మెడిసిన్స్‌ను కూడా అందించాల్సిన అవసరం ఉంది, వీటిని ఎప్పటిలోపు అందుబాటులోకి తెస్తారు? రోగి ఛాయిస్ ప్రకారమే వెల్‌నెస్ సెంటర్లద్వారా లేక కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్ళే ప్రతిపాదన ఉందా? ఇ.హెచ్.ఎస్.కు ప్రత్యేక ఆఫీసు మరియు సి.ఇ.ఓతో కమిటీ వేసి, కొంతమంది సిబ్బందితో ఏ ఆసుపత్రుల్లో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి, ఏ ఆసుపత్రిలో చికిత్స సరిగా అందించడం లేదు, ఎవరైనా రోగులను ఇబ్బందులు పెడుతున్నారా, అనే విషయాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకుని ఆధునికీకరించడానికి ఈ కమిటీ అవసరమని తెలియజేస్తున్నాను. కనుక ఈ కమిటీని ఏర్పాటు చేస్తున్నారా, కమిటీని ఏర్పాటు చేస్తే సిబ్బందిని మరియు ఈ విషయానికి కావలసిన బడ్జెట్ ఎంత అనే విషయాలను తెలపాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**డా. సి.లక్ష్మారెడ్డి:–** అధ్యక్షా, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమును ఎప్పటి నుంచో ఉద్యోగస్థులు, రిటైర్డ్ ఉద్యోగస్థులు అందించమని అడుగుతున్నారు. కనుక ఈ విషయమై ముఖ్యమంత్రి గారు సుముఖంగా వ్యవహరించి, ఉద్యోగులు ప్రీమియమ్ కట్టవలసిన అవసరం లేదని, ప్రభుత్వమే పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తుందని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. తదుపరి జర్నలిస్టులను కూడా ఈ కార్యక్రమంలో భాగంగా చేర్చడం జరిగింది. గతంలో చాలా కాలం నుంచి ఈ స్కీమ్ ఉన్నప్పటికీ, కార్పొరేట్ హాస్పిటల్ వారితో, ప్రభుత్వం అగ్రిమెంట్ కాకపోవడం వల్ల ఆ ఎన్.ఏ.బి.హెచ్. ఆసుపత్రుల్లో వైద్యం అందలేదని తెలియజేస్తున్నాను. ఈ విషయమై ఉద్యోగస్థులు, రిటైర్డ్ ఉద్యోగస్థులు, జర్నలిస్టులు, కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్యం అందించాలని కోరినందున, కార్పొరేట్ హాస్పిటల్ వారితో పలు దఫాలు చర్చలు జరిపి, ఒక ఎమ్.ఓ.యు.ను చేసుకోవడం జరిగింది. ఈనెల 17వ తేదీనాడు ఎమ్.ఓ.యు.ను చేసుకుని ఆరోజు నుంచి అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఎన్.ఏ.బి.హెచ్. ఆసుపత్రుల్లో ట్రీట్‌మెంట్ అందించడం జరుగుతుంది. గతంలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నడిపినందున, కొన్ని ఇబ్బందులు వస్తున్న కారణంగా, దీనికోసం ప్రత్యేకంగా సి.ఇ.ఓ స్థాయి అధికారిని ఏర్పాటు చేసి పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది. దీని కోసం స్పెషల్‌గా ఒక యాప్‌ను కూడా తయారు చేశాము. రావులింగారెడ్డి గారు గతంలో ఉన్న విషయాలను ప్రస్తావించినట్టున్నారు. 17వ తేదీ నుంచి మొదలు పెట్టిన ఈ కార్యక్రమంలో అందరికీ ట్రీట్‌మెంట్ జరుగుతోంది. ఎక్కడా ఏ ఇబ్బందులు జరగడం లేదు. వెల్‌నెస్ సెంటర్లు కేవలం ఓ.పి కోసం మాత్రమే, చిన్న జబ్బులకు అక్కడే ట్రీట్‌మెంట్ చేస్తారని తెలియజేస్తున్నాను. స్పెషలిస్ట్ డాక్టర్లను వారంలో ఒకసారి లేక రెండు సార్లు ట్రీట్‌మెంట్ నిమిత్తం ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఎమర్జెన్సీ సమయంలో వెల్‌నెస్ సెంటర్‌కే కాకుండా ఏదైనా కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్ళవచ్చు. 17వ తేదీ నుంచి మొదలైన కార్యక్రమాన్ని రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్నాము. సి.ఇ.ఓ.గారు

ప్రతిరోజు ఓ.పిలు, ఐ.పిలు, ఎటువంటి కేసులు వస్తున్నాయన్న విషయాలను మానిటర్ చేస్తున్నారు. ఇందులో జర్నలిస్ట్‌లు, ఉద్యోగస్థులు, రిటైర్డ్ ఉద్యోగస్థులు ఎంత మంది ఆసుపత్రులకు వస్తున్నారన్న విషయాలను పరిశీలిస్తున్నాము. ఈ స్కీమ్ మొదలు పెట్టిన తరువాత సన్‌షైన్ హాస్పిటల్‌లో కొంత టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల, అప్‌లోడ్ కానందున, ఒకటి, రెండు రోజులు ఇబ్బందులు వచ్చాయి తప్ప, ఎక్కడ కూడా ఏ ఆసుపత్రిలో కూడా ఇబ్బంది లేదు. ఈ స్కీమ్‌లో గల ఆసుపత్రులను యాప్ ద్వారా ట్రీట్‌మెంట్ చేయించుకోవచ్చన్న దిశగా చూసుకోవచ్చు. ఎక్కడైనా ఇబ్బందులు వస్తే సి.ఇ.ఓ గారితో మాట్లాడడానికి ప్రత్యేకమైన సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో ఈ స్కీమ్ పకడ్బందీగా అమలు కావడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. తొందరలోనే అన్ని సెంటర్లను ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

## 11.30 ఉ. పాడి రైతులకు జీవనోపాధి పథకాలు

ప్రశ్న నెం.102(145–సి)

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్:– పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమల శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో పాడి పరిశ్రమ రైతుల కోసం జీవనోపాధి పథకాల వివరాలేమిటి;

(ఆ) అయితే, అమలులో ఉన్న పథకాల సంఖ్య ఎంత;

(ఇ) లేనట్లయితే, పాడిపరిశ్రమపై పూర్తిగా ఆధారపడిన రైతులకోసం ఏదైనా జీవనోపాధి పథకాన్ని రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తున్నదా?

పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమల శాఖా మంత్రి ( శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్): (అ & ఆ ) పాడి పరిశ్రమ రైతుల కోసం పశుసంవర్థక శాఖ ప్రధానంగా ఎటువంటి జీవనోపాధి పథకాలను అమలుచేయడం లేదు. అయితే, ఎస్.సి.ఎస్.పి. క్రింద పాడి పశువుల పంపిణీని అమలుచేయడం కోసం ప్రభుత్వం రూ.35.00 కోట్లను కేటాయించింది. ఈ పథకాన్ని ఎస్.సి. అభివృద్ధి శాఖ అమలుచేస్తున్నది.

ఇ ) ప్రస్తుతం అట్టి ప్రతిపాదనలు ఏవీలేవు.

**శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:–** అధ్యక్షా, హైదరాబాద్‌లో దాదాపు కోటి జనాభా ఉన్నది. ఇరవై వేల నుంచి ముప్పై లక్షల లీటర్ల పాలు కేవలం హైదరాబాద్‌లోనే అవసరం ఉంటుంది. ప్రస్తుత పాల ఉత్పత్తి మన తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా కేవలం నలభై లక్షల లీటర్లు మాత్రమే పాలను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ పాల ఉత్పత్తి పెంచడానికి ఏమైన ప్రతిపాదనలు ఉన్నాయా అని అడుగుతున్నాను. హైదరాబాద్ లాలాపేటలో ఉన్నటువంటి శుద్ధి కేంద్రం ఏదైతే ఉన్నదో అది కేవలం నాలుగు నుంచి నాలుగున్నర లక్షల లీటర్ల పాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యం మాత్రమే కలిగి ఉన్నది. దానిని కూడా పెంచే ఆలోచనలో ఉన్నారా? రైతుల నుంచి పాలను సేకరించడానికి ఏమైనా ఆలోచనలు చేస్తున్నారా? తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కొంత ధరను పెంచడం జరిగింది. అయినా కూడా మార్కెట్‌లో లీటరు రూ.50లు ఉంటే, రైతుల దగ్గర నుంచి రూ.36కు కొంటున్నాము. ఏలాగైతే రైతుల దగ్గర నుంచి కందులు, వడ్లు కొనుక్కొని రైతులకు లాభం చేస్తున్నామో, ఈ పాడి రైతులకు కూడా మద్ధతు ధరను ఇచ్చి వారు నష్టపోకుండా ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా అని అడుగుతున్నాను.

పశువులకు సంబంధించిన దాణా విషయంలో సునంది కృత్రిమ ఉత్పత్తుల ద్వారా ఏర్పడిన దూడలకు మాత్రమే ఇస్తున్నారు. మిగతా పశువులకు కూడా దానా ఇచ్చే అవకాశం ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను. అదే విధంగా సబ్సిడీ మీదగా పాడి పశువులను సరఫరా చేసే అవకాశం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. ఉంటే వచ్చే సంవత్సరం వరకు ఎన్ని పశువులను సరఫరా చేసే అవకాశం ఉంది. కల్తీ పాలు ఈ మధ్య చాలా ఎక్కువగా అమ్ముతున్నారు. ఎందుకంటే దాదాపు ముప్పై లక్షల లీటర్ల పాలు హైదరాబాద్‌కు అవసరం ఉన్నది. ప్రభుత్వం ద్వారా సుమారు 5లక్షల పాలు, మిగతా డైరీల ద్వారా సుమారు 20 లక్షల పాలు అవసరం అవుతాయి. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మనం పాలను దిగుమతి చేసుకుంటున్నాము. దీని మూలాన కొంత మంది పాలల్లో యూరియా కలపడం, పాలల్లో కొన్ని రసాయనికాలు కలపడం వంటి చర్యలు చేపడుతున్నారు. దాని మీద ప్రభుత్వం ఏమైన చర్యలు చేపట్టనుందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ప్రివెన్షన్ ఆఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం కల్తీ పాలపైన ఏమైన కేసులు పెట్టారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

పశువులు పాలు ఎక్కువగా ఇవ్వడానికి ఒక ఇంజెక్షన్‌ను ఇస్తున్నారు. దాని ద్వారా పాలల్లో విష రసాయనాలు వస్తున్నాయి. సాధారణంగా దూడ పాలను త్రాగిన తర్వాత పాలను పిండే వారు. ఈ సంస్కృతి పూర్తిగా మారిపోయింది. పాలను కొనేటటువంటి వాళ్లే ఇంజెక్షన్లను సరఫరా చేస్తున్నారు. ఇంజెక్షన్ ధర చాలా తక్కువగా ఉన్న మూలాన ఆ ఇంజెక్షన్‌ను ఎక్కువ మంది వాడుతున్నారు.

అనిమల్ యాక్ట్ 1916,14 సెక్షన్ ప్రకారం ఈ ఇంజెక్షన్‌ను నిషేధించడం జరిగింది. మరి నిషేధించినా కూడా ఈ అక్రమాలకు పాల్పడుతున్న వారి మీద ఎన్ని కేసులు పెట్టారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాము.

**శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:-** గౌరవ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు చెప్పినట్లు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయాధారిత కుటుంబాలు ఎన్ని అయితే ఉన్నాయో దానికి సమాంతరంగా పాడి పరిశ్రమ అనేది ఉన్నదనే విషయం మనందరికి తెలిసిందే. సుమారు 30లక్షల మంది ప్రజలు జీవనాధారంగా దీని మీదనే ఆధారపడి ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు పాడి, పరిశ్రమ మీద పెద్దఎత్తున ఖర్చు పెట్టాలనే సంకల్పంతో కొన్ని కార్యక్రమాలు ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ జంటనగరాల్లో సుమారు 23 లక్షల నుంచి, 25 లక్షల వరకు పాలు అవసరం ఉన్నది. రూ.4లు ఇన్‌సెంటీవ్ పెట్టిన తర్వాత గతంలో 85వేల లీటర్లు ఉండేవి, ఇప్పుడు మనం 5లక్షల లీటర్లు వరకు ఉత్పత్తి చేయగలుగుతున్నాము. ప్రైవేటుగా వాళ్లు కూడా పాలను ఉత్పత్తి చేస్తున్న మాట మనందరికి తెలుసు. విజయ డైరీని మాడ్రనైజ్ చేసి, పాలసేకరణ పెద్దఎత్తున జరగాలనే ఉద్దేశంతో రాష్ట్రమంతటా ఒక కార్యక్రమాన్ని తీసుకోవడం జరుగుతుంది. రాబోయో కాలంలో పాడి పరిశ్రమ కుటుంబాలకు పెద్దఎత్తున వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించడానికి వారిని కూడా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో చాలా కార్యక్రమాలను చేస్తున్నాము. యాదవులకు, కూర్మలు, ఇతరత్రా కుటుంబాలు ఈ పాడి పరిశ్రమపై ఆధారపడుతున్నాయి. కేంద్రప్రభుత్వం 1996వ సంవత్సరంలో కౌంటర్ గ్యారంటీ ఇవ్వమని శాంక్షన్ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ గ్యారంటీని ఇవ్వలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి మేము ఈ విషయాన్ని తీసుకొని వెళ్లిన తర్వాత తెలంగాణలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వారికి గ్యారంటీ మనం ఇవ్వకపోతే ఎవ్వరు ఇస్తారని చెప్పి గ్యారంటీ ఇచ్చారు. కేంద్రం నుంచి వాటి కోసం రూ.400కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. అన్ని జిల్లాలల్లో ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగింది. దీనితోపాటు వారికి వడ్డీ ఎక్కువ అవుతుందనే విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళితే, దానిని కూడా పావలా వడ్డీ క్రింద మారుస్తామని చెప్పి స్పెషల్ జి.వోను ఇవ్వడం జరిగింది. రాబోయో కాలానికి పెద్దఎత్తున ప్రణాళికను తయారు చేశాము.

అదే విధంగా ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి ఇంతకు ముందు లక్షరూపాయలు ఉండేది. దానిని 5లక్షలకు పెంచుతున్నామని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా మనకు వెటర్నరీ ఆసుపత్రులు డైలాపిడేటెడ్ కండీషన్‌లో ఉన్నాయి. ఈ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఏవైతే మొబైల్ వాహనాలు104,108 వాహనాలు ప్రభుత్వం ఇచ్చిందో, ఈ మొబైల్ వాహనాలు ప్రతి నియోజక వర్గాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మార్చి, ఏప్రిల్ మాసంలో ఈ వాహనాలు అన్ని నియోజక వర్గాలకు వస్తాయని నేను ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రభుత్వం చాలా కార్యక్రమాలను చేపడుతుంది. సంచార పశు వైద్యశాలను కానివ్వండి, పశుసంపద బీమా కానివ్వండి, గొర్రెల, మేకల ఉచిత నట్టల మందు కానివ్వండి, నట్టల మందు గత ప్రభుత్వాలల్లో ఈ మందుల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరిగేవారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు అవసరమైతే రెండు మూడు సార్లు ఈ మందును పంపిణీ చేయవలసినదిగా ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. మనకు ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయింది. ఈ పాడిపరిశ్రమ కుటుంబాలకు సంబంధించి ఎడ్యుకేట్ చేయడానికి కొన్ని శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. సునందిని ద్వారా మేలు జాతి పెయ్యదూడల పోషణ వంటి కార్యక్రమాలు కాకుండా విజయ డైరీని పెద్దఎత్తున ప్రమోట్ చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఔట్ లెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాము. అక్కడ ఒక్క పాలు మాత్రమే కాకుండా నెయ్యి, స్వీట్స్ వంటి అనేక రకాలు ఐటమ్‌లు కూడా ఉన్నాయి. దీన్ని కూడా పెద్దఎత్తున ప్రమోట్ చేయాలను కుంటున్నాము.

ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రిగారు మా డిపార్ట్‌మెంట్ అధికారులను, నన్ను పిలిచి ఎన్ని పాడిపరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలు ఉన్నాయో వీరిని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకొని వెళ్లాలి. అవసరం అనుకుంటే పెద్దఎత్తున బడ్జెట్‌ను పెడదామన్నారు. గతంలో రూ.5కోట్లు కేటాయిస్తే ఆ రూ.5కోట్లు మనకు వచ్చిన దాఖలాలు ఎక్కడా లేవు. ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు 100కోట్లు అయినా సరే, ఖర్చు పెడతానంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు స్వాతంత్ర్యం వచ్చిందనే విధంగా ప్రజలు సంతోషపడుతున్నారు.

**శ్రీ జి.కిషన్ రెడ్డి:-** పాల బకాయిలు ఉన్నాయి.

**శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:-** మీరు ఏదంటే అది మాట్లాడకండి, తెలుసుకొని మాట్లాడండి. రూ.4ల ఇన్‌సెంటీవ్ ఉన్నది. ఆ ఇన్‌సెంటీవ్‌ను ఇవ్వమని ఎవరూ అడగలేదు. కిషన్‌రెడ్డిగారు గాలిమీద మాటలు మాట్లాడకండి. ముఖ్యమంత్రి గారి దగ్గరకు కొద్ది

మంది పాడిపరిశ్రమ సంఘాలకు సంబంధించిన వాళ్లు వచ్చి రూ.2 ఇన్‌సెన్‌టీవ్ కావాలని అడిగారు. ముఖ్యమంత్రిగారు పేద ప్రజల ఆకలి తెలిసిన వ్యక్తి కాబట్టి రూ.2లు ఏమి సరిపోతాయి, రూ.4 ఇస్తానని చెప్పారు.

**11.40 ఉ.** గతంలో రైతుల దగ్గర నుంచి సేకరించే పాలు 85 వేల లీటర్లుంటే రూ.4 ఇన్సెంటివ్ చేసిన తరువాత 5 లక్షల పైన లీటర్లు ఈ రోజు తీసుకుంటున్నాము. ఇదే కాకుండా ఇంకా పెద్ద ఎత్తున దీన్ని ప్రమోట్ చేయాలనే ఉద్దేశంతో ఇతరత్రా కార్యక్రమాలను కూడా చేపడుతున్నాము. ఎవరైతే రైతులు పాలు సప్లై చేస్తున్నారో వారి అమౌంట్ సపరేట్ చేశాము. వారికి ఇన్సెంటివ్ కొంచెం అటూ ఇటూ అవుతుంది, గత సంవత్సరమే రూ.100 కోట్లు ఇచ్చాము. రైతులు కూడా ఆలోచించుకోవాలి, ప్రభుత్వం మీ వైపే ఉంది. ఈ రోజు మన ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం ఈ కార్యక్రమాలను ఇంకా పెద్ద ఎత్తున తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

**శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:–** హైదరాబాద్‌లోనే 30 లక్షల లీటర్ల పాలకు డిమాండ్ ఉంది. కాని మనం ఉత్పత్తి చేసేది 4, నుంచి 5 లక్షలు మాత్రమే. వృత్తికి సంబంధం లేని వారు హెరిటేజ్ అని ఇతరత్రా కంపెనీల పేరు మీద ఉత్పత్తి చేసే వారు కొంత మంది ఉన్నారు. వారు కూడా ఇతర రాష్ట్రాల నుంచి పాలు కొనుక్కొని మనకు సప్లై చేస్తున్నారు. మనమే రైతులకు ఎక్కువగా బర్రెలను ఇస్తే పాల ఉత్పత్తిని పెంపొందించుకునే అవకాశం ఉంటుంది. పాల వ్యాపారం యాదవులది. గొర్రెలు, బర్రెలు యాదవులవైతే బర్రెలు పోయి, గొర్రెలు మిగిలాయి. ఆ గొర్రెలను కూడా ఎక్కడో దూరంగా తీసుకొని వెళ్లి మేపుతున్నారు. రైతులకు ఇది ప్రత్యామ్నాయ జీవనోపాధి. రైతు కరువు కాటకాల్లో ఉన్నప్పుడు అతని దగ్గర రెండు బర్రెలుంటే అతనికి ఒక సంవత్సరం జీవనోపాధి దొరుకుతుంది. పేడ ద్వారా ఎరువులు వేసుకుని కృత్రిమంగా పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంది. పాడి పరిశ్రమ చాలా గొప్పది అధ్యక్ష.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి):–** మంత్రి గారు సమాధానం చెబుతుంటే కిషన్ రెడ్డి గారు విన్నారు. శ్రీనివాస్ గౌడ్ గారు ఈ అంశానికున్న ప్రాధాన్యతను చెప్పారు. ఈ మధ్యనే మంత్రి శ్రీనివాస్ యాదవ్ గారిని పిలిచి రెండు మూడు విషయాలను సమగ్రంగా చెప్పాను. గతంలో వారు కమర్షియల్ ట్యాక్స్ మినిస్టర్‌గా ఉండేవారు. ఆయన చాలా యాక్టివ్ పర్సన్. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్లో ప్రభుత్వానికి డబ్బులు వస్తాయి తప్ప చేయడానికి పెద్దగా పని ఉండదు. నేనే వారిని పర్సనల్‌గా పిలిచి రిక్వస్ట్ చేశాను. ఆనిమల్ హజ్బెండరీ గాని, ఫిషరీస్ గాని వెనుకబడిన తరగతులకు సంబంధించిన వారిలో వృత్తి ఉన్న వారు, వృత్తిలో లేని వారి గురించి మనం చాలా చేయాల్సి ఉందని చెప్పినప్పుడు వారు మీ ఇష్టం మీరు ఏమి చెబితే అది చేస్తానంటే అప్పుడు వారిని ఆ శాఖ నుంచి తప్పించి ఇక్కడకు మార్చాను. ఆ శాఖ నుంచి ఇక్కడకు మార్చిన తరువాత వారు ఈ సంవత్సరం చక్కటి కార్యక్రమాలు చేశారు. చేప పిల్లల విషయంలో మంత్రి గారిని నేను అభినందిస్తున్నాను. నిండుగా ఉన్న చెరువులను తీసుకొని డిపార్ట్‌మెంట్ వారు, మంత్రి గారు బాగా చేసి ఇతర మంత్రులను, ఎమ్.ఎల్.ఎ.లను కూడా ఇన్‌వాల్వ్ చేసుకొని చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా నిర్ణయం తీసుకొని ఆయన చేస్తున్నారు.

ఆనిమల్ హజ్‌బెండరీ గాని, ఫిషరీస్ గాని, యాదవ సోదరులకు సంబంధించి షీప్ బ్రీడింగ్ కాని మంచి అంశాలు. గొర్రెల యూనిట్లను ఇప్పిస్తే చాలు. మంత్రి గారు ఈ మధ్య రూ.400 కోట్లను ఎన్.సి.డి.సి. నుంచి తీసుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశారు. గతంలో కంటే చాలా మెరుగ్గా ఉంది. సభ్యులు కోరినట్లుగా బలహీన వర్గాల్లో రెండు, మూడు పెద్ద కులాలకు సంబంధించిన కార్యక్రమం ఇది. కాబట్టి, దాని మీద తదుపరి బడ్జెట్ వరకు పెద్ద ఎత్తున ప్రిపేర్ కావాలని మంత్రి గారిని ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సురేష్ చంద్ర గారిని నాలుగైదు రోజుల క్రితం వారిని పిలిచి చెప్పడం జరిగింది. షీప్ బ్రీడింగ్‌కు మనం యూనిట్లు ఇస్తే చాలు, వారికి ట్రైనింగ్ ఇవ్వాల్సిన అవసరం లేదు. అందుకే నేను జనవరిలో కూడా ఒక వారం రోజులు సభ నడపాలని కోరాను. ఈ విషయాలన్నీ చర్చ చేసి సభ్యుల సూచనలను తీసుకొని, రేపు రాబోయే బడ్జెట్ రూపకల్పనలో షీప్ బ్రీడింగ్‌ను మత్స్యకారులను ప్రోత్సహిస్తాము. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు సముద్రం ఒడ్డున ఉన్న వారినే మత్స్యకారులుగా గుర్తించారు. తెలంగాణా వారిని మత్స్య కారులుగా చూడలేదు. ఆ కార్యక్రమాలు పెద్దగా మనం ఏమీ చేయలేదు. పల్లెకారులనే పేరు పెట్టి సముద్ర తీరంలో ఉన్న వారే అనే ధోరణిలో పోయారు.

మన దగ్గరున్న ముదిరాజ్ కులస్తులకు ఏ వృత్తి లేకుండా ఉంది. మత్స్య పరిశ్రమలను చాలా పెద్ద ఎత్తున చేసుకునే అవకాశం మన దగ్గర ఉంది. ఎకనామిస్ట్‌లు చెప్పిందేమిటంటే, కాకతీయ రెడ్డి రాజుల పుణ్యమా అని మనకున్న మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ గాని, మేజర్ పాయింట్ గాని మీడియం పాయింట్ గాని, వాటిల్లో నాలుగున్నర వేల కోట్ల రూపాయల చేపలను పెంచే అవకాశం ఉందని రిపోర్ట్ ఇచ్చారు. ఇది చాలా గొప్ప విషయం. దీని మీద రాబోయే బడ్జెట్‌లో సభ ముందుకు వస్తున్నామని సభ్యులకు హామీ ఇస్తున్నాను. కొన్ని

గమ్మత్తు ప్రశ్నలున్నాయి, వాటి గురించి ఆలోచన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు పాలను బెంగుళూరు నుంచి గుజరాత్ నుంచి తీసుకువచ్చి ఇక్కడ అమ్ముతున్నారు, వారికి ఎలా గిట్టుబాటు అవుతుంది? ట్రాన్స్‌పోర్ట్ ఎంత? ఇందులో ఏదో కీలకమైన అంశం ఉంది. మినిష్టర్ గారు, అధికారులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారు దీనికి సెక్రటరీగా ఉన్నారు. వారు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వచ్చే బడ్జెట్‌లో పాజిటివ్ నిర్ణయాలతో ఆనిమల్ హజ్‌బెండరీ విషయంలో గాని, పాల ఉత్పత్తుల విషయంలో గాని కిషన్ రెడ్డి గారు చెప్పినట్టు పాల ఉత్పత్తిదారులకు బకాయిలు ఎక్కువ కాలం ఉండకుండా వెంటనే చెల్లింపులు జరిగే విధంగా ఒక మంచి స్కీమ్‌ను తీసుకు వస్తాము. తమరి అనుమతితో మొదటి వారంలో జరిగే సభలో ఈ విషయాలు చర్చిద్దాము. చర్చనే తీసుకుంటాము కాబట్టి గౌరవ సభ్యులు ఆ రోజు ఆంపిల్‌గా సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా మనవి చేస్తున్నాను.

## ప్రభుత్వోద్యోగులకు ఫిట్‌మెంట్ బకాయిలు

ప్రశ్న నెం. (103)1958

శ్రీ జి.కిషన్ రెడ్డి, డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), సర్వశ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, చింతల రామచంద్రా రెడ్డి, ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి.నగర్):– ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫిట్‌మెంట్ బకాయిలను ఇప్పటివరకు చెల్లించలేదన్న విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, సదరు బకాయిలను ఎప్పటిలోగా చెల్లించడమవుతుంది ;

(ఇ) హెల్త్ కార్డులను ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వర్తింపు చేయలేదన్న విషయం కూడా వాస్తవమేనా ;

(ఈ) ప్రభుత్వ ఉద్యోగులందరికీ గృహాలను సమకూర్చుతామనే ప్రభుత్వ హామీని ఎప్పటిలోగా నెరవేర్చడమవుతుంది ?

**ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్) :** (అ) అవునండీ.

(ఆ) ఈ విషయాన్ని చురుకుగా పరిశీలించడం జరుగుతున్నది. ప్రభుత్వం సముచిత సమయంలో నిర్ణయం తీసుకుంటుంది.

(ఇ) లేదండీ.

(ఈ) అట్టి ప్రభుత్వ హామీ ఏదీ లేదు.

**డా.కె. లక్ష్మణ్:–** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగస్థులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, పోలీస్ వృత్తిలో ఉన్న వారు కూడా తెగించి పోరాటంలో పాల్గొని తెలంగాణ సాధించారు. వీరికి ముఖ్యమంత్రి గారు 43 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించడమే కాకుండా కొత్త వేతనాలను కూడా మార్చిలో ప్రకటించారు. ఏప్రిల్ నుంచి వేతనాలను ఖచ్చితంగా నగదు రూపంలోనే తీసుకుంటారని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. ఇప్పటికి దాదాపు 9 నెలలు కావస్తోంది, 10వ పి.ఆర్.సి. బకాయిల కోసం ఉద్యోగస్థులు కళ్లకు వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. పాత ఉద్యోగస్థులందరి బకాయిలు జి.పి.ఎఫ్.లో జమ చేస్తారని పుకార్లు వస్తున్నాయి. పెన్షనర్లకు అలాగే జనవరి 2004 నుంచి ఉద్యోగస్థులుగా నియమితులయిన వారంతా కూడా నగదు రూపంలోనే బకాయిలు చెల్లిస్తారు. ఈ రకంగా చిన్న స్థాయి అటెండర్ ఉద్యోగి కూడ రూ.20 వేల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉంటుంది. జూనియర్ ఉపాధ్యాయులకు రూ.40 వేలు, సీనియర్ ఉపాధ్యాయులకు రూ.1 లక్ష వరకు బకాయీలు ఉన్నాయి. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా ఉందని చెబుతూనే ఒకవైపు ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని కూడా చెప్పుకుంటున్నారు. 4 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు యంత్రాంగం పని చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం కావాలని మొదటగా ఆకాంక్షించింది ఉద్యోగస్థులు. ఆ రోజు 610 జి.ఓ. గాని ఇతరత్రా మనకున్న అవకాశాలన్నింటిని కూడా ప్రక్క వాళ్లు తీసుకుపోయారనే ఆవేదనతో ఆ రోజు ఉద్యమంలో పాల్గొని చరిత్రలో నిలిచిపోయే విధంగా సమ్మెలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో దసరా, దీపావళి, క్రిస్మస్, రంజాన్ అన్ని పండుగలు వెళ్లి పోయాయి. ఇప్పుడు మళ్లీ సంక్రాంతి వస్తోంది.

**11.50 ఉ.** ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు. ఉద్యోగస్థుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం 9 మాసాల బకాయిలను చెల్లించకపోతే ఎట్లా? ఉద్యోగస్తులు అంతా మధ్యతరగతి వారే. ఎన్నో వర్గాలకు ముఖ్యమంత్రి గారు అనేక విధాలుగా రాయితీలు కల్పిస్తున్నారు. ఉద్యోగస్తులకు న్యాయపరంగా రావలసిన వేతన బకాయిలను అందించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. సెకెండ్ ఏ.ఎన్.ఎమ్స్. ఉద్యోగులు రెగ్యులరైజేషన్ గురించి చెబుతున్నారు. ఈ.ఎస్.ఐ., హెల్త్ కార్డుల గురించి అడుగుతున్నారు. మెటర్నిటీ లీవ్ వర్తింపచేయడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. లేటెస్ట్ పీ.ఆర్.సి. ప్రకారం, సెకెండ్ ఏ.ఎన్.ఎమ్స్.కి కూడా వేతనాలు కావాలని అడుగుతున్నారు. కేంద్రప్రభుత్వ పథకాలైన రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్, ఐ.ఎస్.ఎల్.కి సంబంధించి చాలా బిల్స్ పెండింగ్‌లో

ఉన్నాయి. ఉద్యోగస్తులకు సంక్రాంతి కానుకగా అయినా బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని కోరుతున్నాను. లేని పక్షంలో ఉద్యోగస్తులు అసంతృప్తి చెందుతారు. మా పట్ల వివక్ష ఎందుకు అని ఆవేదన చెందే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో విద్యార్థులు, ఉద్యోగస్తులు మా పాత్ర వహించాము అని చెబుతున్నారు. వారికి బకాయిలు చెల్లిస్తే, వారి ఆవేదనకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నాను. ఇంకొకసంవత్సరంన్నర అయితే 11వ పి.ఆర్.సి. అమలులోకి వచ్చే అవకాశం ఉంది. 10వ పి.ఆర్.సి. అమలుకాకపోతే ఇబ్బంది అధ్యక్షా. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కి జీతాలు పెంచామని అన్నారు. ఆ ఫైల్ ఇంకా క్లియర్ కాలేదు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కి సంబంధించి జీతాలు పెంచామని ప్రకటించారు కాని అవి చెల్లించడంలేదని వారిలో ఆవేదన ఉంది. కాంట్రాక్ట్ బేసిస్ మీద పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్స్, డిగ్రీ లెక్చరర్స్, అదే విధంగా నాలుగు లక్షల కుటుంబాలకు సంబంధించిన అంశం ఇది. తప్పకుండా ప్రభుత్వం ఈ విషయమై నిర్ణయం తీసుకోవాలి. జీఓ 409 ప్రకారం లెక్చరర్స్ వేతనాలను పెంచాలని కోరుతున్నాను. ఆ జీఓ అమలుకు నోచుకోలేదు. సంక్రాంతి కానుకగా వారికి పి.ఆర్.సి. బకాయిలు చెల్లించాలని, స్పష్టమైన హామీతో ముందుకు రావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి : –** అధ్యక్షా, జూన్, 2,2014 నుండి ఫిబ్రవరి, 2015 వరకూ ఫిట్‌మెంట్ బకాయిలున్నాయి. ఉద్యోగస్తుల లెక్క ప్రకారం రూ. 3450 కోట్ల రూపాయలు ప్రభుత్వం వారికి చెల్లించాలి. ఆ డబ్బును వెంటనే విడుదల చేసినట్లయితే బాగుంటుంది. ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లుగా ఉద్యోగస్తులు అసంతృప్తిగా ఉన్నారు. బకాయిలకు సంబంధించి బాండ్స్ ఇస్తామన్నారు. బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం అనేక రకాలుగా చెప్పింది. ఆ బకాయిలను నగదు రూపంలో చెల్లిస్తే బాగుంటుందని వారి అభిప్రాయం. ముఖ్యమంత్రి గారు ఉద్యోగస్తులకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇచ్చారు. దానిని బేసిక్ పే లో కలపకపోవడం వల్ల అసంతృప్తితో ఉద్యోగస్తులున్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి 2014 నుండి గ్రాట్యుయిటీ ఇవ్వడం లేదు. రిటైర్ అయిన ఉద్యోగస్తులకు, జీతం, బేసిక్ పేలో సగం వస్తుంది. ఆర్థిక ఇబ్బందులతో రిటైర్డ్ అయిన ఉద్యోగులున్నారు కాబట్టి గ్రాట్యుయిటీని వెంటనే విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 2014లో కొత్త రాష్ట్రం ఏర్పడింది, అప్పుడు ట్రాన్స్‌ఫర్స్ లేవు. 2015కి వచ్చేసరికి ఉద్యోగుల విభజన జరుగుతోందని ట్రాన్స్‌ఫర్స్ చెయ్యలేదు. 2017లో అయినా ట్రాన్స్‌ఫర్స్ చెయ్యాలి. 2018లో మళ్లీ లోకల్ బాడీ ఎలక్షన్స్ వస్తాయి, మళ్లీ అప్పుడు ట్రాన్స్‌ఫర్స్ ఉండవు. 2017 లో అయినా సరే, ఉద్యోగస్తులకు సంబంధించి ట్రాన్స్‌ఫర్స్ నిషేధాన్ని తొలగించాలని కోరుతున్నాను. ఈ విషయంలో స్పష్టమైన మెసేజ్‌ను ఉద్యోగస్తులకు ఇవ్వాలని ఈ సభద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఇ. రాజేందర్: –** అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు చెప్పినట్లుగా తెలంగాణ ప్రభుత్వోద్యోగులకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి అవినాభావ సంబంధం ఉంది. తెలంగాణ ఉద్యమంలో వారి పాత్ర ఏమిటో, వారితో అనుబంధం ఉంది కాబట్టి మాకు తెలుసు. ఉద్యమంలో మేము ప్రత్యక్షంగా పాల్గొన వాళ్లం కాబట్టి .......

**శ్రీ జి. కిషన్ రెడ్డి : –** మనము అనండి.

**శ్రీ ఇ. రాజేందర్ : –** సరే మనం. మీరు మధ్యలో మాతో జాయిన్ అయ్యారు.

అధ్యక్షా, పదవ పి.ఆర్.సి. రిపోర్ట్‌ను ప్రభుత్వానికి సబ్మిట్ చేసిన తరువాత ఉద్యోగ, టీచర్స్ సంఘాలతో ప్రభుత్వం చర్చోపచర్చలు జరిపాయి. నాలుగు నెలలు, ఆరు నెలలు, సంవత్సరాల తరబడి కుస్తీ పట్టి చివరికి ఉద్యోగులు విసుగు చెంది రకరకాలుగా మాట్లాడిన సందర్భాలు చూశాము. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు వారిని పిలిపించి రిపోర్ట్ గురించి, ఏం చేద్దామని అన్నారు. మీరు వేరు, మేము వేరు కాదు కదా, అందరం కలసి తెలంగాణ తెచ్చుకున్నాము, అందరం తెలంగాణాను గొప్పగా నిర్మించుకోవలసిన బాధ్యత మన పైన ఉంది. గవర్నమెంట్ వేరు, ఎంప్లాయిస్ వేరు కాదనే కాన్సెప్ట్ ఉండదన్నారు. వారు మాట్లాడింది నాకు తెలుసు. వారు వచ్చి ఫిట్‌మెంట్ ఎంత ఇవ్వాలని చర్చలు జరిపినప్పుడు, నాకు తెలుసు ఎంత అడుగుతారో అని, వారు అడిగిన దానికంటే ఎక్కువగా 43 శాతం ఫిట్‌మెంట్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు అరగంటలో ప్రకటించారు. అప్పుడు నేను పక్కనే ఉన్నాను. నేను లెక్కలు పట్టుకొని కూర్చున్నాను. ఇంత శాతం ఇవ్వమని నేను ఒక చిట్ ఇచ్చాను. కోమటాయన లాగ చేసున్నావు ఏంటయ్యా నువ్వు అని, వాళ్లు మన వాళ్లు అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వాళ్ల శ్రమ ఉంది, త్యాగం ఉంది అని 43 శాతం ఫిట్‌మెంట్‌ను ఇచ్చిన రాష్ట్రం నాకు తెలిసి దేశంలో ఎక్కడా లేదు. రెండవది, డెసిషన్ తీసుకున్న తరువాత దాన్ని ఇంప్లిమెంట్ చేస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పి.ఆర్.సి.ని ఇంప్లిమెంట్ చెయ్యాలని చర్చ వచ్చింది. గతంలో ఎప్పుడూ పాత ఎరియర్స్ ఇచ్చిన సందర్భాలు లేవు. గౌరవ ముఖ్యమంత్రి గారు, మన వాళ్లకే ఇస్తున్నాము

కదా అని గొప్ప స్పిరిట్‌తో, గొప్పగా ఇవ్వాలని, టక్కు న తొమ్మిది నెలల బకాయిలు కూడా ఇస్తామని ఒప్పుకున్నారు, అది వాస్తవం. అందుకు సభ్యులు చెప్పినట్లుగ్లా రూ. 3400 కోట్లు అవుతుంది. అది భారమైనప్పటికీ, అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, ఉదారంగా ముఖ్యమంత్రి గారు వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయమై ఎలా ఇద్దాము, ఏం చేద్దామని దాదాపుగా ఆరేడు సార్లు మా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అధికారులతో చర్చించాము. తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా ముందుకు పోతుందో తెలుసు. కొంచెం డిలే అయిన మాట వాస్తవం. ఈ మధ్యకాలంలో డీమానిటైజేషన్ ముందు కూడా చర్చ జరిగినప్పుడు తప్పకుండా ఏ గొప్ప భావంతో అయితే ఉద్యోగులకు బకాయిలు ఇస్తామని చెప్పామో, తప్పకుండా ఈ బకాయిలను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పే చేసే దాంట్లో సందర్భాన్ని బట్టి అవసరాన్ని బట్టి స్పందిస్తామని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

**12.00 మ.** రెండవది కాంట్రాక్టు ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటికే జీతాలు పెంచడం జరిగింది. కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో లక్ష్మణ్ గారు మాట్లాడిన దానికి సమాధానంగా ఎక్కడెక్కడైతే కేసులు లేకుండా ఉన్నాయో, ఎక్కడెక్కడైతే ఎమినెంట్ వారున్నారో డిపార్ట్‌మెంట్ పరిధి ప్రకారంగా ఇప్పటికే ప్రాసెస్ చేశాం, కొంతమందికి ఇప్పటికే ఇవ్వడం జరిగింది. త్వరలోనే ఎవరెవరైతే శాంక్షన్ పోస్టులకు అదనంగా కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారో వారందరినీ అంచెలంచలుగా పూర్తిస్థాయిలో రెగ్యులరైజ్ చేస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి:–** అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి నుంచి మొదలు పెడితే అందరు మంత్రులు కూడా ఈ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం విషయంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే విషయం మీదనే పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామనే విషయం గురించి నిన్న కూడా ముఖ్యమంత్రి గారు సభలో మాట్లాడిన సంగతి మనందరికీ తెలుసు. దేశంలో ఎక్కడ కూడా రాష్ట్రప్రభుత్వోద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్‌నిచ్చిన రాష్ట్రం లేదని చెప్పారు. ఇది వాస్తవమే. కానీ పెంచినటువంటి జీతాలు రెండున్నర సంవత్సరాల వరకు ఫిట్‌మెంట్‌ని ఇవ్వని రాష్ట్రం కూడా ఈ దేశంలో మన రాష్ట్రమే కనిపిస్తున్నది. నాకు ట్రేడ్ యూనియన్‌లో 30 సంవత్సరాల అనుభవం ఉన్నది.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, తప్పు చెప్పారు. సభ్యుడిని నేను కరెక్ట్ చేస్తున్నాను. తేది. 5-2-2015నాడు ఉద్యోగసంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకున్న ప్రకారం తేది.1.7.2013 నుంచి నోషనల్‌గా చూపించి తేది. 2.6.2014 నుంచి మానిటరీ బెనిఫిట్ ఇస్తున్నాము. తేది.1.3.2015 నుంచి నగదు రూపంలో పెంచిన 43 శాతం జీతాలు ఇస్తున్నాము. వారేమో ఇవ్వడం లేదని చెబుతున్నారు. అది చాలా తప్పు.

బకాయిలకు సంబంధించి ఏనాడు కూడా ఏ ప్రభుత్వం ఎరియర్స్ ఇచ్చిన సందర్భాలు లేవు. కానీ మన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చాలా ఉదారంగా మన ఉద్యోగులనే గొప్ప సంకల్పంతో తొమ్మిది నెలల అరియర్స్ ఇస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం మాది. మేం ఎరియర్స్ ఇస్తామని చెప్పిన ప్రకారం ప్రభుత్వం సందర్భాన్ని బట్టి అమలు చేసుకుంటూ ముందుకు పోతుంది. ఉద్యోగులు వేరు, మేం వేరు కాదు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ఉద్యోగుల పాత్ర కూడా గొప్పగా ఉన్నది కాబట్టి తప్పకుండా సందర్భం వచ్చినప్పుడు అరియర్స్‌ను చెల్లిస్తామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా హెల్త్ కార్డుల విషయంలో కూడా వారు మాట్లాడారు. ఇప్పటికే గౌరవనీయులు మా లక్ష్మారెడ్డి గారు ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు మొన్ననే కార్పోరేట్ ఆస్పత్రులతో ఒప్పందం చేసుకొని గొప్పగా ఉద్యోగులందరికీ కార్పోరేట్ వైద్యం అందించే విషయంలో వితవుట్ కాంట్రిబ్యూషన్ ఆ కార్యక్రమం కొనసాగుతున్నది.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి:–** అధ్యక్షా, నేను ప్రభుత్వోద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల గురించే చెప్పాను. గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నింటికీ వరాలిస్తారు. చివరికి ఎమ్మెల్యేలకిచ్చే రూ.3 కోట్లు కూడా డైరెక్టుగా అభివృద్ధి గురించి వారే ఇచ్చారు. ఈ రాష్ట్రం సాధించడానికి సకలజనుల సమ్మె చేసిన వాళ్లు, వారితోబాటు ఉన్నవాళ్లు, మనందరితోబాటు ఉన్నటువంటి వాళ్లు, ఈ తెలంగాణ రాష్ట్రం కావాలని కోరుకున్న ఆ ఉద్యోగులకు ముఖ్యమంత్రిగారు దయతో వారికివ్వాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. మొన్నటిరోజున పేద ప్రజలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ స్వగృహ గురించి రూ.4వేల కోట్ల వరకు బకాయిలను వారు మాఫీ చేసిన ముఖ్యమంత్రి గారు నిరంతరం మన గురించి పనిచేస్తున్న ఉద్యోగుల గురించి దయచేసి వెంటనే రూ.3,450 కోట్ల బకాయిలు చెల్లించాలి. సభలో ముఖ్యమంత్రిగారు ఉన్నారు కాబట్టి వారు వెంటనే స్పందించి వారికి సంతోషకరమైన వార్త కొత్త సంవత్సరంలో ప్రకటించాలని కోరుతున్నాను.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, మిత్రులు రాంచంద్రారెడ్డి గారికి రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల గురించి ఎంత కన్సర్న్

ఉన్నదో, అంతకంటే ఎక్కువ కన్సర్న్ మా ప్రభుత్వానికి ఉన్నది. ఈ రాష్ట్ర చరిత్రలోనే కాకుండా ఎక్కడ కూడా బకాయిలు ఇచ్చే సంప్రదాయం ఉండనే ఉండదు. చరిత్రలో మన రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు పీఆర్సీ బకాయిలను ఎప్పుడూ ఇవ్వలేదు. ఫస్ట్ టైం మా టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం ఆఫర్ చేసింది. పీ.ఆర్సీ ప్రకటన చేసినప్పుడు నాతోబాటు మిత్రులు శ్రీనివాస్ గౌడ్ గారు ఉన్నారు. వారు గతంలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా పనిచేశారు. ప్రజలకు బాగా ఆలోచనా శక్తి పెరిగింది. మునుపటి మాదిరిగా లేరు. ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విషయాలు మాట్లాడినప్పుడు అంత గొప్పగా అడ్వాంటేజ్ రాదు. కారణమేమిటంటే పీ.ఆర్.సీ. ప్రకటించినప్పుడు నేను చెప్పిందేమిటంటే ఉద్యోగ సంఘాలు అడుగుతున్న బకాయిలను తప్పనిసరిగా ఇస్తాము కానీ ఏ విధంగా అడ్జస్ట్ చేసుకుంటారు? సడన్‌గా ఇంత పెద్దమొత్తంలో అమౌంట్ ఇవ్వాలంటే ప్రభుత్వానికి ఇబ్బందిగా ఉంటుందని చెప్పాను. మంత్లీ రిసీట్స్, మంత్లీ ఎక్స్‌పెండీచర్ ఉంటాయి. ప్రతీనెలా రిసీట్లు వస్తాయి. డీమానిటైజేషన్ ముందువరకు రూ.8వేల కోట్ల రిసీట్లు వచ్చేవి. అనివార్యంగా మనం పెట్టాల్సిన ఖర్చు అయిదున్నర వేల కోట్ల రూపాయలు. అవి ఎట్టి పరిస్థితులలోనూ సదరు ఖర్చు చేయాల్సిందే. దానికి వేరే మార్గమే లేదు. రూ.5వేలా 600 కోట్ల పైచిలుకు ఖచ్చితంగా నిర్దేశిత కార్యక్రమాలకు పోవలసిందే. డెబ్ట్ సర్వీసెస్ ఉంటాయని సభ్యులు కిషన్‌రెడ్డి గారికి కూడా తెలుసు. మనం తీసుకున్న అప్పుల మీద మనం ఎట్టి పరిస్థితులలో డీఫాల్ట్ కాకూడదు. మన ఫిస్కల్ ప్రూడెన్స్, మన ఫిస్కల్ డిసిప్లీన్ ఎలా ఉందనేది చాలా వాటికి ప్రాతిపదిక అవుతుంది. కాబట్టి ఎట్టి పరిస్థితులలో మనం చెల్లించాల్సిన అప్పుల విషయంలో డీఫాల్ట్ కాము. ఎందుకంటే డీఫాల్ట్ అయితే రాష్ట్రానికి చెడ్డపేరు వస్తుంది, ఆ పద్ధతి మంచిది కూడా కాదు. అందువల్ల అవి పోయిన తరువాత మిగిలిన వాటిని ఖర్చు చేయడం జరుగుతుంది.

ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే కొత్త సభ్యులకు, పాత సభ్యులకు అవగాహన పెంపొందితే మంచిది. మొదటి ఆరు మాసాల కంటే కూడా రెండవ ఆరు మాసాలలో ప్రభుత్వానికి డబ్బులు ఎక్కువ వస్తాయి. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వమిచ్చే డివల్యూషన్ కూడా నెలకింత చొప్పున 12 నెలలకు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ కేంద్రం అడ్జస్ట్‌మెంట్ ఏ విధంగా చేస్తుందంటే కొన్ని సందర్భాలలో 1400 కోట్ల రూపాయలు ఇస్తారు, మరికొన్ని సందర్భాలలో 1300 కోట్ల రూపాయలు ఇస్తారు. అది సమయం, సందర్భాన్ని బట్టి ఉంటుంది. ఈ మధ్య మేం లెక్కలు కూడా చూసుకున్నాం, మాకు లెక్క తగ్గింది. వాస్తవానికి మనకు ఒకనెలలో రూ.997 కోట్లు రావలసి ఉంటే రూ.500 కోట్ల చిల్లర మాత్రమే ఇచ్చి రూ.450 కోట్లు కోత పెట్టగా మా ఫైనాన్స్ కార్యదర్శి మరియు ఇతర సంబంధిత అధికారులు కేంద్రప్రభుత్వంతో మాట్లాడితే లెక్కలు చూసుకొని తరువాత నెలలో ఇస్తామని చెప్పారు. తదుపరి నెలకు పాత బకాయిలతోబాటు ఇంకొక రూ.500 కోట్లు అదనంగా ఇచ్చారు. ఆ విధంగా సెకండ్ హాఫ్‌లో మనకు కలిసొస్తుంది.

ఉద్యోగ సంఘాలు పీఆర్సీ ప్రకటించినప్పుడు నా సమక్షంలోనే ఒప్పుకున్నదేమిటంటే ప్రభుత్వం బకాయిలిస్తామని ప్రకటిస్తే మాకు వచ్చినట్లే, బకాయిలను ప్రభుత్వ వెసులుబాటును బట్టి ఇవ్వమని చెప్పారు. లక్ష్మణ్ గారు, కిషన్‌రెడ్డి గారు మాట్లాడేది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు వింటున్నారు. నేను మాట్లాడేది కూడా వింటున్నారు.

ఈ శాసనసభలో మనముందున్న అధికారులు మాత్రం మన ఉద్యోగులు కాదా? శాసనసభలో పనిచేసే ఉద్యోగుల జీతాలు కూడా కొంచెం జీతం ఎక్కువ పెంచాల్సిన అవసరమున్నది. పార్లమెంటులో ఆ సంప్రదాయం ఉంది. పార్లమెంట్‌కు కొంచెం అటానమీ ఉండి పార్లమెంటరీ సెక్రటరీ కేబినెట్ సెక్రటరీకి సమాన హోదా పెట్టుకున్నారు. ఇక్కడ మనం కూడా మన శాసనసభ సెక్రటరీకి చీఫ్ సెక్రటరీ సమాన హోదా రావాలని కోరుతున్నాను. ఆ పదవిలో ఎవరైనా ఉండొచ్చు, ఇక్కడ వ్యక్తి కాదు, ఇన్‌స్టిట్యూషన్ ముఖ్యం. గత సంవత్సరం గవర్నర్ గారి దగ్గరికి ఫైల్ వెళ్లగా కొంత అదనపు సమాచారాన్ని కోరడం జరిగింది. అందువల్ల అది కార్యరూపం దాల్చలేదు. కానీ ఈసారి నేను గవర్నర్ గారిని రిక్వెస్ట్ చేస్తాను.

శాసనసభలో పనిచేసే ఉద్యోగులకు ప్రత్యేక ప్రివిలేజ్ ఉంటుంది. ఎందుకంటే ఈ శాసనసభే మిగిలిన ప్రభుత్వ శాఖలకు పద్దులను గ్రాంట్ చేస్తుంది. ఏ విధంగా అయితే పార్లమెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రివిలేజ్ కింద భావించి ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకంటే కొంచెం స్కేలు ఎక్కువగా ఫిక్స్ చేశారో, అదే మాదిరిగా వచ్చే బడ్జెట్‌లో మన శాసనసభ ఉద్యోగులకు చెల్లించే జీతభత్యాలకు సంబంధించి కూడా అదనంగా బడ్జెట్‌ను కేటాయించుకుందాం. ఇష్యూ ఏమిటంటే కిషన్‌రెడ్డి గారు శాసనసభా పక్ష నాయకులు కావచ్చు, లక్ష్మణ్ గారు రాష్ట్రస్థాయి నాయకులు కావచ్చు, రాంచంద్రారెడ్డి గారు కావచ్చు వారు ఉద్యోగుల పట్ల ఎలాంటి కన్సర్న్ చూపిస్తున్నారో మాకు కూడా అంతే కన్సర్న్ ఉన్నది.

ఇప్పుడు డీమానిటైజేషన్ వచ్చింది. మన రాష్ట్ర ఖజానాపై దీని ఇంపాక్ట్ జనవరిలో తెలుస్తుంది. అందువల్ల ఆర్థిక శాఖామంత్రిగారు చెప్పినట్లుగా ప్రభుత్వోద్యోగులకు ఇవ్వాల్సిన పీఆర్సీ బకాయిలను వీలైనంత తొందరగా చెల్లించే ప్రయత్నం తప్పకుండా చేస్తాము.

12.10 మ. వారికి అరియర్స్‌ను ఇచ్చితీరుతాము. సాధ్యమైనంత త్వరగా వారికి తప్పకుండా అడ్జస్ట్ చేసే ప్రయత్నం చేస్తాము. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాలది గణనీయమైన పాత్ర. ప్రభుత్వంగా మాకు ప్రతిపక్షాల పట్ల గౌరవం ఉంది. మంచి సూచనలనిస్తే తప్పకుండా తీసుకునే అలవాటు ఉంది. మొండిగా పోయే ఆలోచన మాకు లేదు. నేను సభకు కొద్దిగా ఆలస్యంగా వచ్చాను. కాంగ్రెస్ పార్టీతోబాటు, మరో రెండు పక్షాలు కూడా నిరసన వ్యక్తం చేసి బయటకు వెళ్లారనే విషయాన్ని విని బాధపడ్డాను. ప్రతి పక్షాలు బయటకు పోవాల్సిన అవసరం లేదు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య రాజకీయాల్లో అధికారాలు రావడం, పోవడం రొటీన్‌గా జరిగే విషయం. ఈ విషయాన్ని అందరూ స్పోర్టీవ్‌గా తీసుకోవాలి. అది ప్రజలు గ్రాంట్ చేసే విషయం, మన చేతుల్లో ఉండదు. సందర్భాన్ని బట్టి వస్తుంది. ఎవరూ ఊహించని విధంగా మొన్నటిసారి కేంద్రంలో కాంగ్రేసేతర పక్షం బి.జె.పి. మొదటిసారిగా స్వశక్తితో అధికారంలోకి వచ్చింది. గతంలో ఎన్డీఏ మిత్ర పక్షాలతో అధికారంలోకి వచ్చింది. 70 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశ చరిత్రలో మొదటిసారిగా బి.జె.పి. పూర్తి స్వశక్తితో కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఆయా సందర్భాల్లో ప్రజలు స్పందించే దానిని బట్టి, ప్రజలు ఇచ్చే అవకాశాన్ని బట్టి, సందర్భాలు, అవకాశాలు కలుగుతాయి. ఇక్కడ కూడా ఉద్యమ సంస్థగా పని చేసిన పార్టీ బాగు చేస్తుందని ఆలోచించి ప్రజలు టి.ఆర్.ఎస్.కు అధికారం ఇచ్చారు. ఆ మాత్రానికే ఇతరులెవ్వరూ అసూయ చెందాల్సిన అవసరం లేదు. ప్రతిపక్షాలను ఎవరూ ఇక్కడ అవమానించినట్లు కూడా లేదు. కొత్త రాష్ట్రం, కొత్త సంప్రదాయాలు నిలబెట్టుకోవాలన్న ఆలోచనతో వాస్తవానికి పోడియంలోకి సభ్యులెవరూ రాకూడదనే కఠిన నిబంధనను పెట్టుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు మీరు బిఏసిలో లేరు కానీ కిషన్‌రెడ్డి గారు అక్కడ ఉన్నారు. ఎన్ని రోజులైన శాసనసభను నడపడానికి మాకు ఇబ్బంది లేదని, మీరే అంశం మాట్లాడిన మేము నిరాకరించమనీ తప్పకుండా అన్ని అంశాలను చర్చిద్దామని చెప్పాను. ఆ తరువాత ఈ విషయంలో ఎటువంటి శషబిషలు ఉండాల్సిన అవసరం లేదు. ఆ విషయంలో వివాదం ఉండటానికి ఆస్కారం లేదు. నిన్న కూడా సభ్యులు పోడియంలోకి వస్తే వారిని వెళ్లమని తమరికి అప్పీల్‌చేసి బిల్ పాస్ చేసే ముందు ఆపాము. వారి విధానం వేరేగా ఉంది.

కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు తెచ్చిన బిల్లుల్లో ప్రగతికి ప్రతిబంధకమైన అంశాలను తొలగించుకొని రాష్ట్ర బిల్లును పెట్టుకునే ప్రయత్నం చేశాము. మన రాష్ట్రమే కాకుండా చాలా రాష్ట్రాలు కూడా ఆ విధంగా చేశాము. నేను మాట్లాడిన తరువాత మల్లన్నసాగర్ ప్రాజెక్టు ప్రాంతం నుంచి నాకు అనేక మంది ఫోన్ చేసి "సార్ మేము మునిగిపోయే పరిస్థితి ఉందనే విషయం మాకు తెలవదని, మమ్మల్ని కన్ఫ్యూజ్ చేశారని " చెప్పడం జరిగింది. నేను ఆ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తినే కాబట్టి కొంత మంది నాతో మాట్లాడటం జరిగింది. ఈ రోజు ప్రజలకు విషయాలు తెలిశాయి.

దీపం పథకం, ప్రజలకు సంబంధించిన అనేక మంచి పథకాలను గురించి ఈ రోజు సభలో చర్చించడం జరిగింది. తమరి అనుమతితో ఈ రోజు షార్ట్ డిస్కషన్‌లో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని పెట్టుకోవడం జరిగింది. ఒక పత్రికలో అభివృద్ధికి పుట్టిన కోతి అనే అంశం రావడం జరిగింది. ప్రస్తుతం చాలా విపత్కరమైన పరిస్థితులు ఉన్నాయి. మొత్తం ప్రపంచంలోని 163 దేశాలు ప్యారిస్‌లో సమావేశాన్ని నిర్వహించుకొని గ్రీన్ కవర్ పాలసీ గురించి చర్చించడం జరిగింది. ఆ సమావేశంలో మనం అగ్రిమెంట్ కూడా చేశాము. ఆ సమావేశంలో మన ప్రధానమంత్రి గారు లీడ్ తీసుకున్న విషయాన్ని కూడా మీకు తెలియజేస్తున్నాను. ఇలాంటి సందర్భంలో మనం హరితహారం గురించి చర్చించబోతున్నాము. సభను పరిపుష్టిగా ఉంచుకొందాము, సభను నిండుగా ఉంచుకొందాము, సభను మంచిగా నడుపుకొందాము. ప్రతిపక్షనాయకులు జానారెడ్డి గారిని, వాకౌట్ చేసి వెళ్లిన ఇతర పక్షాల సభ్యులను సభలో పాలుపంచుకోవాలని వినయ పూర్వకంగా మనవి తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:** – గౌరవ ముఖ్యమంత్రి గారి విజ్ఞప్తి మేరకు ఈ రోజు సభా కార్యక్రమాలను బాయ్‌కాట్ చేసిన కాంగ్రెస్, టి.డి.పి., సి.పి.యం. పార్టీ సభ్యులను వచ్చి సభా కార్యక్రమంలో పాల్గొనాలని మా తరపున కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం -1)

### 400 K.V. SUB STATION IN PARIGI MANDAL

**11--**

**1778-Q.-** Sri Tammannagari Ram Mohan Reddy:- Will the Minister for Energy be pleased to state:

(a) the status of the 400 K.V. Sub Station proposed to be set up at Rangapur Village, Parigi Mandal, Ranga Reddy District ;

(b) whether any land has been acquired for the said purpose ;

(c) if so, the details of ryots those who lost their lands ;

(d) whether any compensation has been paid to them ; if so, the details thereof ?

11--

**1778-A.-** (a) The construction of the proposed 400 K.V. Sub-Station at Parigi will be taken up based on demand of Ranga Reddy and Mahaboobnagar Districts and as per the assessment of TSTRANSCO depending upon the load factor.

(b) No Sir.

(c) Doesn't arise

(d) Doesn't arise.

## SUPPLY OF SAND TO GOVERNMENT WORKS

12--

**1780-Q.-** Sri Tammannagari Ram Mohan Reddy:- Will the Minister for Information Technology, Mines and Geology be pleased to state:

(a) whether any action has been taken to supply sand through State Mineral Development Corporation for Government works ;

(b) if so, whether there is any proposal to establish sand distribution centre for Government Works in Parigi Headquarters in Parigi constituency ?

12--

**1780-A.-** (a) Yes Sir. Telangana State Mineral Development Corporation is providing sand for Government works as per the indent from the District Collectors.

(b) No Sir. However, the requirement for Government works will be met by Telangana State Mineral Development Corporation once its indented by the Collector.

## FOREST LAND TO NAVAL ACADEMY IN PARIGI CONSTITUENCY

13--

**1781-Q.-** Sri Tammannagari Ram Mohan Reddy:- Will the Minister for Forest be pleased to state:

(a) whether it is a fact that forest land has been allotted to Navy, a Government of India undertaking near Damagundam, Puduru Mandal in Parigi Constituency; if so, the details thereof ;

(b) whether Defence Ministry has paid any amount to the Forest Department; and

(c) whether the Navy has obtained all the required clearances in this regard; if so, the details?

13--

**1781-A.-** (a) No, Sir.

(b) No, Sir.

(c) No, Sir.

## WARDEN POSTS IN SCHEDULED TRIBES DEVELOPMENT DEPARTMENT

14--

**1832-Q.-** Sri Ryaga Krishnaiah:- Will the Minister for Scheduled Tribes Development be pleased to state:

(a) the steps being taken to fill up warden posts in Scheduled Tribes Development Department;

(b) the details of vacancies to be filled up ;

(c) the time by which the said posts will be filled up ?

14--

**1832-A.-** (a) ,(b) & (c) Consequent on formation of (31) districts and in the process of providing K.G. to P.G. Education to the ST children, the TW Hostels, Ashram Schools, Residentail Schools and Residential Junior Colleges are being rationalized and posts required for all categories are being worked out for sanction and filling up in due course.

## WARDEN POSTS IN SCHEDULED CASTES DEVELOPMENT DEPARTMENT

15--

**1833-Q.-** Sri Ryaga Krishnaiah:- Will the Minister for Energy & Scheduled Castes Development be pleased to state:

(a) the steps being taken to fill up warden posts in Scheduled Castes Development Department;

(b) the details of vacancies to be filled up ;

(c) the time by which the said posts will be filled up ?

15--

**1833-A.-** (a) The propsal to fill up the warden (now re-designated as Hostel Welfare Officer) posts by direct recruitment through TSPSC is being under examination. With regard to the posts to be filled up by promotion, suitable instructions have been issued to the District Collectors to take up promotions.

| | | |
|---|---|---|
| (b) By Direct recruitment | -- | 105 |
| By promotions | -- | 72 |
| Total : | -- | 177 |

(c) The posts will be notified to TSPSC after getting the clearance from the Finance Department for the direct recruitment and instruction have already been issued to Collectors to fill up all vacancies by promotion as early as possible.

## PORMOTIONS TO ZONAL CADRE SCHOOL ASSISTANTS

16--

**1840-Q.-** Sri Ryaga Krishnaiah :- Will the Deputy Chief Minister (Education ) be pleased to state:

(a) whether it is a fact that 480 School Assistant Teachers are appointed in zonal cadre under three tyre system through Andhra Pradesh Public Service Commission during 1997-99;

(b) whether it is also a fact that said school assistants are not given promotions for the last several years and their names are included in a single seniority list along with district cadre school assistants ;

(c) if so, the steps taken to protect the interests of the zonal cadre School Assistants ?

16--

**1840-A.-** (a) The Public Service Commission has issued Notification 4/1997 for Recruitment of 480 posts of School Assistants as per State and Subordinate Service Rules in force.

(b) As per the conditions governed under Service Rules and State and Subordinate Service Rules, the promotions were accorded to the teachers as per their seniority in the district, since all the teacher posts fall under District cadre only in terms of G.O.Ms.No. 674 (Presidential Orders), General Administration Department, dated 28-10-1975 as amended vide G.O.Ms.No. 224, General Administration (SPF.A) Department dated 30-06-2000 (with retrospective effect from 01-01-1994).

(c) Does not arise.

## PROBLEMS OF HAMALIES IN ELECTRICITY STORES

17--

**1851-Q.-** Sri Sandra Venkata Veeraiah:- Will the Minister for Energy be pleased to state:

(a) whether it is a fact that 200 hamalies are working on temporary basis for the last 20 years in Electricity Stores;

(b) whether it is also a fact that the said hamalies are not getting facilities like minimum wages, provident fund and E.S.I., and not applying labour laws to them;

(c) if so, the steps being taken in this regard ?

17--

**1851-A.-** (a) No, Sir

(b) Does not arise

(c) Does not arise.

## ABHAYA HASTAM PENSION

18-

**1871-Q.-** Sarvasri Challa Vamshichand Reddy, S.A. Sampathkumar, Tammannagari Ram Mohan Reddy and Dr. G. Chinna Reddy :- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the Abhaya Hastam Pension is not being paid to the beneficiaries regularly in the State ;

(b) if so, the reasons therefor; and

(c) the steps taken to pay the pension regularly ?

18--

**1871-A.-** (a) Out of 2,19,483 Abhaya Hastam pensioners, 1,21,453 pensioners are converted into “Aasara Scheme” and they are getting Rs. 1000/- per month pension amount regularly. For payment of Rs. 500/- pension to remaining 98,032 beneficiaries Rs. 70.12 Crs. BRO has been issued and Rs. 35.06 Crs. released. Pension amount will be adjusted to the beneficiaries’ accounts immediately. Balance pension amount also will be

adjusted to the beneficiaries accounts at the earliest.

(b) Rs. 70.12 Crores BRO was issued and Rs. 35.06 Crores were released for disbursement of Abhayahastham Pension. This amount will be released to the Abhayahastham beneficiaries immediately.

(c) Rs. 140.27 Crs. of budget allocated for Abhayahastham for the financial year 2016-17. Rs. 70.12 crores BRO issued for payment of Abhayahastham Pensions for the year 2016-17. Rs. 35.06 crores has been released and this amount released to Abhayahastham pension beneficiaries immediately and the balance pension amount also will be released at the earliest.

## I.D. CARDS TO TENANT FARMERS

**19--**

**1876-Q.-** Sarvasri S.A. Sampath Kumar, Jeevan Reddy Tatiparthi, Dr. G. Chinna Reddy, Sarvasri Challa Vamshichand Reddy and Tammannagari Ram Mohan Reddy :- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that around 14 lakhs of tenant farmers have not been issued the I.D. Cards so far due to which the farmers are unable to secure the bank loans, seeds subsidy or compensation for crop loss ;

(b) if so, the measures taken in this regard ?

**19--**

**1876-A.-** (a) Yes Sir.

From 2-6-2014 to 17-12-2016 the total number of applications received for issue of Loan Eligibility Cards is 1,65,313 out of which 87,964 Loan Eligibility Cards have been issued. (fresh applications 83,696 & renewals 4268).

Further 26,023 applications have been rejected and 51,326 applications are under process.

2. The Government have taken the following measures for issuing Loan Eligibility Cards to all the tenant farmers:-

The application formats both in Telugu & English languages are uploaded in Mee Seva Portal.

The applications for Loan Eligibility Cards are being received through Mee Seva Kiosks online with effect from June, 2015.

The entire process has been made online in Telangana Land Records Management System (TLRMS) wherein individual officer can process the file electronically and submit enquiry reports.

“Loan Charge Module” is also being created, which enables bankers to verify details online for sanction of crop loans.

Divisional and Mandal Level meetings have been conducted to create awarness among the tenant farmers and all the stake holders.

## CLEANING OF MANHOLES IN THE G.H.M.C. AREA

**20--**

**1878-Q.-** Sarvasri Tammannagari Ram Mohan Reddy, S.A. Sampathkumar, Dr. G. Chinna Reddy and Sri Jeevan Reddy Thatiparthi:- Will the Minister for Information Technology, Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether it is a fact that several workers are loosing their lives while cleaning the manholes in the twin cities;

(b) whether, it is also a fact that the Greater Hyderabad Municipal Corporation has failed to provide the Oxygen masks and other safety equipments for these works;

(c) if so, the measures taken in this regard?

**20--**

**1878-A.-** (a) No, Sir.

The Sewerage Manhole Mishap at Ayyappa Society, Hyderabad has occurred when the agency entrusted with the work of laying 500 mm dia RCC Sewer main under JnNURM Scheme engaged private workers to break the wall built inside the manhole for commissioning the sewer line and not due to workers entering the manhole to clean the sewerage.

(b) No, Sir.

(c) The Hyderabad Metropolitan Water Supply & Sewerage Board in its circulars issued from time to time have instructed all the concerned officials that, not to allow the personnel to enter into manholes and prohibited the entry into manholes without taking precautionary measures including i.e., wearing oxygen masks, safety body harness, hand gloves, safety goggles, safety helmet, head

lamp (cap lamp), reflecting jacket, wadder suit, chlorine mask, safety gumboots.

### DEATHS DUE TO OPEN MANHOLES

**21--**

**1890-Q.-** Sri Tammannagari Ram Mohan Reddy, Smt. Aruna D.K., and Dr. G. Chinna Reddy:- Will the Minister for Information Technology, Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether it is a fact that thousands of manholes are not covered and causing great hardships to the residents of Hyderabad and Secunderabad;

(b) whether it is a fact that a person died falling in the open manhole at Madhapur, Hyderabad recently;

(c) if so, the measures taken in this regard?

**21--**

**1890-A.-** (a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

### REGULARISATION OF A.N.M.S.

**22--**

**1911-Q.-** Sri Challa Vamshichand Reddy and Dr. K. Laxman:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that the 2nd ANM employees are agitating for regularization of their services and for sanction of increments as per the latest P.R.C.

(b) whether it is also a fact that the ANMs., are requesting to provide the facilities like E.S.I., Health Cards, T.A., D.A., Maternity Leave on par with regular employees;

(c) if so, the measures taken in this regard?

**22--**

**1911-A.-** (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c)

* The regularisation of the 2nd ANMs cannot be taken up at present. However, they will be given weightage of 30% in the future recruitment.

* Sanction of increments as per latest PRC cannot be taken up as they are drawing consolidated remuneration as per record of proceedings approved by the Govt. of India. They have been drawing remuneration of Rs. 10,500/- w.e.f. 01-04-2015 and the same has been enhanced to Rs. 11,500/- as per the approval of GoI in the supplementary PIP and further 10% increment as per GoI norms raising from Rs. 11,500/- to Rs. 12,650/- orders have already been issued.

* As the 2nd ANMs are working on Contract basis, facilities like, ESI, Health Cards, TA/DA does not arise.

* Proposal is under examination for sanction of Maternity leave on par with regular employees.

### APPOINTMENTS IN J.N.T.U.

**23--**

**1970-Q.-** Sri Putta Madhukar:- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) whether it is a fact that the appointments on deputation were made in J.N.T.U.H., C.E.S., Medak and J.N.T.U.H., C.E.M., Karimnagar, recently;

(b) if so, the details thereof?

**23--**

**1970-A.-** (a) & (b) The recruitment of teaching staff at CES and CEM is under process and yet to be completed. In order to carry out the regular academic activities, recently, two postings of Principal & Vice-Principal on deputation were made by the Vice Chancellor, JNTU at CES and the same are approved in the Executive Council Meeting of the University held on 07-12-2016, as follows:-

1. Dr. K. Eshwar Prasad, Professor of Mech. Engg. JNTUH CEH was posted as Principal, JNTUH, CES, on deputation basis until fruther orders vide University Proceedings No. C3/7014/ 2008-16 (Vol-IV) (1), dated 03-10-2016.

2. Dr. V. Venkateswara Reddy, Professor of Civil Engg. & Co-ordinator, BICS, JNTUH, CES, was posted as Vice-Principal, JNTUH CES on deputation basis vide University Proceedings No. C3/7014/2008-16 (Vol-IV) (1), dated 08-11-2016.

### COMPUTER AIDED REGISTRATION

**24--**

**1983-Q.-** Sri Srinivas Goud, V.:- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that Computer Aided Registration is being followed in the Registration Offices;

(b) if so, the agency to which the maintenance of the said system is entrusted, the amount paid as maintenance charge and the details of the agreement; and

(c) whether it is also a fact that certain types of registration services are being provided through the Mee Seva Centres; if so, the details there?

**24--**

**1983-A.-** (a) Yes Sir. It is being followed. Computer aided Administration of Registration Department (CARD) is now called as CCA (CARD Centralised Architecture) because of centralised Architecture.

(b) The FM agreement entered with M/s TCS was expired on 19-08-2016. After formation of State, an adhoc amount of Rs. 1,50,00,000/- was paid to M/s TCS. The total final amount payable is being worked out.

(c) Yes Sir. The services are:

1. Encumbrance Certificate
2. Certified Copy of Registration Document
3. Certified Copy of Bye-laws
4. Certificate of Registration Firms
5. Certified Copy of Certificate of Registration Societies
6. Pre-Registration/Slot Booking
7. Registration of Society
8. Registration of Firm
9. Firm name Change
10. Dissolution of firm
11. Amendments of Society
12. Submission of Appeal

## ILLEGAL CONSTRUCTIONS OF G.H.M.C. AREA

**25--**

**2012-Q.-** Sri T. Raja Singh:- Will the Minister for Information Technology, Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether it is a fact that the Town Planning Officials are allowing illegal constructions in Hyderabad;

(b) if so, the measures taken in this regards;

(c) whether it is a fact that the Town Planning Wing in Greater Hyderabad Municipal Corporation is indulging in most corrupt activities;

(d) if so, the measures being taken in this regard?

**25--**

**2012-A.-** (a) Due to lack of supervision and timely action by the Town Planning Officials, few illegal constructions have come up.

(b) In order to prevent the unauthorized constructions :

1. Construction of Buildings unauthorizedly is made as Cognizable Offence.

2. Constitution of Town Planning Tribunal is in process for speedy disposal of cases relating to unauthorized constructions.

3. Special drive is being taking up by Greater Hyderabad Municipal Corporation for demolition of unauthorized constructions.

4. Steps are being taken for amending all the Municipal Acts prohibiting the registration of unauthorised buildings/plots.

(c) No Sir.

(d) Necessary disciplinary action is being taken against the Town Planning Staff who failed to detect the unauthorized constructions and during the last 6 months in GHMC 9 Town planning staff were suspended.

## HARRASSMENT ON WOMEN IN DHOOLPET

**26--**

**2013-Q.-** Sri T. Raja Singh:- Will the Minister for Excise be pleased to state:

(a) whether it has been brought to notice that the Excise and Prohibition Officials are harrassing the women of Dhoolpet;

(b) if so, the steps taken in this regard?

**26--**

**2013-A.-** (a) No, Sir.

(b) Does not arise Sir.

## CHANGE OF INTERMEDIATE SYLLABUS

**27--**

**2049-Q.-** Dr. G. Chinna Reddy:- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) the criterion adopted for the revision of intermediate syllabus;

(b) whether it is a fact that the revised syllabus is more difficult for the students from rural areas;

(c) the reasons for delay in supply of text books by Telugu Academy;

(d) whether the Government aware the difficulty in syllabus for the 1st year History students;

(e) if so, the action to be taken to re-revise the said syllabus?

**27--**

**2049-A-** (a) According to the Board of Intermediate Education Regulations, syllabus should be revised once in every five Academic Years and selection of topics & syllabus is done by the Subject Committee.

(b) No, Sir.

(c) There is no delay in the supply of text books by Telugu Academy.

(d) There is no difficulty in the syllabusl for the 1st year History students.

(e) Does not arise.

## ALI SAGAR PROJECT

**28--**

**2052-Q.-** Dr. G. Chinna Reddy:- Will the Minister for Irrigation be pleased to state:

(a) the Quantum of water supplied to Nizamabad Town through Ali Sagar Project for the last two years;

(b) the alternate sources to ensure the water supply to Nizamabad town in case of failure of this project;

(c) whether there is any proposals to provide drinking water from Raghunath Tank to Nizamabad town during the present year;

(d) if so, the details thereof?

**28--**

**2052-A-** (a) During the last 2 years 660 MCFT water had been supplied to Nizamabad town through Ali Sagar Project.

(b) Ali Sagar Tank is a balancing tank on Nizamsagar canal. It is also fed by Lift Scheme from SRSP backwaters as an alternate source.

(c) No Sir.

(d) Doesn't arise.

## ALLOTMENT OF MUNICIPAL FUNDS TO OTHER DEPARTMENTS

**29--**

**2076-Q.-** Sri Ryaga Krishnaiah:- Will the Minister for Information Technology, Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether it is a fact that Rs. 3.00 crores which has allocated to Greater Hyderabad Municipal Corporation has been reallocated to other departments;

(b) if so, the department-wise amount so allocated?

**29--**

**2076-A-** (a) No Sir.

(b) Does not arise.

## DOUBLE BED ROOM HOUSES TO CONTONMENT CONSTITUENCY

**30--**

**2077-Q.-** Sri G. Sayanna:- Will the Minister for Information Technology, Municipal Administration and Urban Development be pleased to state:

(a) the number of houses allotted to Secunderabad Cantonment Constituency as a part of Double Bed Room Houses Scheme;

(b) whether required land has been identified for the said purpose;

(c) if so, the details thereof?

**30--**

**2077-A-** (a) 1400 houses sanctioned in the existing in-situ slums.

(b) Yes Sir.

(c) In Katta Maisamma, Silver Compound, Rasoolpura - Ac.2.19 Gts., Gandhi Nagar - Ac.1.05 Gts., Sri Ram Nagar - Ac.0.15 Gts., Ambedkar Nagar - Ac.2.35 Gts., and Old Maredpally - Ac. 5.18 Gts. lands were identified for construction of Double Bed Room Houses.

## ROAD FROM AOC TO MALKAJGIRI

**31--**

**2078-Q.-** Sri G. Sayanna:- Will the Minister for Information Technology & Municipal Administration & Urban Development be pleased to state:

(a) whether it is a fact that the Ministry of Defence has assured the State Government to give land for construction of alternative roads as they have closed the road from AOC to Malkajgiri in the purview of Secunderabad Cantonment area;

(b) whether it is also a fact that the State Govenment is discussing the matter with the Ministry of Defence in this regard;

(c) if so, the stage at which the matter stands at present ?

**31--**

**2078-A.-** (a) No, Sir.

The Defence authorities have requested the State Government to provide alternative land of equivalent value in lieu of land required for constructions of alternative roads in AOC Centers.

(b) Yes sir.

(c) Government is examining the request of Defence authorities for providing alternative land.

## FILLING UP OF VACANCIES IN MEDICAL AND HEALTH DEPARTMENT

**32--**

**2080-Q.-** Sri Komatireddy Venkat Reddy and Smt. Aruna D.K.:- Will the Minister for Medical & Health be pleased to state:

(a) Whether it is a fact that more than 2000 posts of various categories in Medical and Health Department are vancant for the last two years;

(b) whether it is also a fact that the Government has decided to fill up all the above said vacancies through State Public Service Commission;

(c) if so, the reasons for not filling up the vacant posts so far;

(d) the time by which the said posts will be filled up ?

**32--**

**2080-A.-** (a) Yes, Sir.

(b) Yes Sir,

Government accorded permission to fill up the 2118 vacancies of various categories by direct recruitment through TSPSC.

(c) does not arise.

(d) TSPSC is taking up the recruitment and it will filled up soon.

## SUPPORT PRICE TO ONION GROWERS

**33--**

**2104-Q.-** Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for Irrigation & Marketing be leased to state:

(a) the quantum of onion crop produced during this season in the State;

(b) the measures taken in providing remunerative price to onion ryots; and

(c) whether the Government has approached the Central Government for purchase of onions ?

**33--**

**2104-A.-** (a) 5.30 lakh Qtls of Onion has been produced during this season in the State.

(b) To safeguard the interest of the onion growing farmers and to avoid distress sale, the Department of Agricultural Marketing has taken steps to procure Onion @ Rs. 8/- per kg directly from the farmers' fields. As of now, 2,11,447 Qtls. of Onion was procured from 3.225 farmers with any outlay of Rs. 19.18 crores and the cost of Gunny bags and transport in borne by the department.

(c) The State Government has procured onion directly from the farmers fields and proposals have been forwarded to Central Government for sanction of funds under Market Intervention Scheme.

## RECONSTRUCTION OF NALAS

**34--**

**2106-Q.-** Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for Information Technology, Municipal Administration & Urban Development be pleased to state:

(a) the specific plan with the Government towards reconstruction of nalas;

(b) the alternate arrangements made for the poor who sustained loss due to removal of illegal constructions on nalas after the heavy rains occurred in September;

(c) Whether the Government is showing transparency in removing of illegal constructions on nalas ?

**34--**

**2106-A.-** (a) Every nala is being surveyed in co-ordination with the Revenue and Irrigation Departments. After suvey, nala boundaries will be marked on the ground, encroachments will be identified and action will be taken against the encroachments. Further nalas will be developed.

(b) BPL families covered in encroachments are proposed for accommodating in the double bedroom scheme.

(c) Yes sir.

### MISAPPROPRIATION OF FUNDS IN G.H.M.C.

**35--**

**2129-Q.-** Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for Information Technology, Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether it has been brought to the notice that funds allocated for prevention of mosquitos have been misappropriated in Greater Hyderabad Municipal Corporation Entomology Department;

(b) If so, the steps taken in this regard; and

(c) the measures taken to solve the problems like non functioning of fogging machines and shortage of staff?

**35--**

**2129-A.-** (a) No sir.

(b) Does not arise.

(c) The fogging machines are getting repaired time to time and now all the machines are functioning and at present there is no shortage of staff in GHMC Entomology Wing.

MR. SPEAKER:The remaining questions are postponed. The Papers are deemed to have been laid.

### సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. <u>G.O. Ms. No. 298 & 299, MA & UD Dept., dt. 20.12.2016:</u>

"A copy in each of the G.O Ms. No. 298 and 299, MA & UD Department dated 20.12.2016 and published in Gazette Notification Nos. 186 and 187 dt. 22.12.2016 respectively for levy of Property Tax with penalty on un-authorized constructions in Municipalities and Municipal Corporations, as required under sub-section (3) of Section 585 of GHMC Act, 1955 and sub-section (4) of Section 326 of Telangana Municipalities Act, 1965."

2. <u>Annual Accounts of HMRL for 2010-11, 2011-12 and 2012-13:</u>

"A copy in each of the Annual Accounts of Hyderabad Metro Rail Limited (HMRL) for the financial years 2010-11, 2011-12 and 2012-13 as required under Section 619 (A) of the Companies Act, 1956."

### సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. హైదరాబాద్ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శ్రీ జి. కిషన్ రెడ్డి గారిచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2. భూసేకరణ చట్టం గురించి శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

**MR. SPEAKER:** & Now, Tea break for fifteen minutes.

(The House then adjourned at 12.15 P.M.)

**12.40 మ.** (తేనేటి విరామానంతరం సభ తిరిగి గం.12.40 నిమిషాలకు ప్రారంభమయింది.)

(గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

### లఘు చర్చ :

### "హరితహారం" గురించి

శ్రీ కె. చంద్ర శేఖర రావు : అధ్యక్షా, ఒక ముఖ్యమైన అంశాన్ని మనం ఈరోజు చర్చించబోతున్నాము.

ఈ ప్రపంచం ప్రకృతి ధర్మానికి లోబడి మనుగడ సాగిస్తున్నది. భూమ్మీద ఉనికిలో ఉన్న కోటానుకోట్ల జీవరాశులలో మానవజాతి కూడా ఒకటి. మనిషి వైజ్ఞానికంగా ఎంత ప్రగతిని సాధించినా, ప్రకృతి ధర్మానికి అతీతంగా జీవించడం అసాధ్యం. ఈ సత్యం మరిచిన మనిషి తను కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్నట్లు, తన మనుగడకు ఆధారమైన ప్రకృతిని తానే నాశనం చేస్తున్నాడు. మొట్టమొదట ఈ భూగోళం, నిండా నీళ్లు, చెట్లు మాత్రమే ఉండేవి. మనిషి మొదట తన జీవనాధారం కోసం చెట్లను నరికడం ప్రారంభించాడు. భూమిని

చదును చేశాడు, వ్యవసాయ క్షేత్రాలను, జనావాసాలను అభివృద్ధి చేసుకున్నాడు. ప్రకృతి ఇచ్చే ఫలాల మీద ఆధారపడి మానవజీవనం సాగింది. నాగరికత పెరిగే కొద్దీ మనిషి ప్రకృతి సూత్రాలతో సమన్వయం కోల్పోయాడు. విచక్షణా రహితంగా పర్యావరణ విధ్వంసానికి పాల్పడ్డాడు. ఈ వినాశనం ఫలితంగా భూకంపాలు, జలప్రళయాలు, తీవ్ర ఉష్ణోగ్రతలు సంభవిస్తున్నాయి. నదీనదాలు అదృశ్యమవు తున్నాయి. కాలుష్యం కాటుకు జనావాసాలు విలవిల్లాడుతున్నాయి. మంచినీటి కోసం, స్వచ్ఛమైన గాలికోసం మనిషి అల్లల్లాడుతున్నాడు. ప్రకృతి విధ్వంసం వల్ల కలిగిన దుష్పరిణామాలను అనుభవపూర్వకంగా తెలుసుకున్న తర్వాత పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు గుర్తిస్తున్నాయి.

ఈ భూమ్మీద 33 శాతం పచ్చదనం ఉంటేనే ప్రకృతి సమతౌల్యం సాధ్యం. కానీ ఈ రోజు మనదేశంలో ఆ స్థాయిలో పచ్చదనం లేదు. క్లైమెట్ రియాలిటీ ప్రాజెక్టు అనే సంస్థ ప్రపంచ వ్యాప్తంగా చేసిన సర్వే ప్రకారం కెనడాలో అత్యధికంగా సగటున ఒక మనిషికి 8,953 చెట్లుంటే రష్యాలో 4,461 చెట్లున్నాయి. అమెరికాలో 716 చెట్లుండగా, చైనాలో 102 చెట్లు ఉన్నాయి. అంటే భూమ్మీద ప్రతీ మనిషికి సగటున 422 చెట్లున్నాయి. మన భారతదేశంలో మాత్రం మనిషికి సగటున 28 చెట్లు మాత్రమే ఉన్నాయి. దీన్నిబట్టి పర్యావరణం విషయంలో మనదేశం ప్రమాదం అంచున ఉందని వేరే చెప్పనక్కరలేదు.

ఇక మన రాష్ట్రం విషయానికొస్తే, గొప్ప అటవీ సంపద ప్రకృతి తెలంగాణకు వరంగా ఇచ్చింది. అదిలాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో దట్టమైన అడవులు విస్తరించి ఉన్నాయి. తెలంగాణలో 26,903 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అటవీ భూమి ఉంది. ఇందులో ఒకప్పుడు 25 శాతం దట్టమైన అడవి, 50 శాతం ఓ మోస్తరు అడవి ఉండేది. మిగతా 25 శాతం అటవీ భూముల్లో చెట్లు, చిన్న చిన్న పొదలు ఉండేవి. కానీ, ఇప్పుడు ఈ అటవీ భమిలో 1.06 శాతం మాత్రమే దట్టమైన అడవి మిగిలింది. 28.95 శాతం మామూలు అడవి మిగిలింది. మిగతా అటవీ భూమి అనేక కారణాల వల్ల క్షీణించింది. అడవుల పరిరక్షణ అవసరాన్ని గత పాలకులు విస్మరించారు. పాలకులకు తగిన పట్టింపు లేకపోవడంతో చెట్ల నరికివేత పెద్ద ఎత్తున కొనసాగింది. కనీసం కోల్పోయిన అడవిని పునరుద్ధరించేందుకైనా ప్రయత్నించలేదు.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటికి కలిపి కూడ అడవుల సంరక్షణ, పునరుద్ధరణ, మొక్కల పెంపకం కోసం రాష్ట్రప్రణాళికా వ్యయంలో ఏటా సగటున ఖర్చు పెట్టింది కేవలం 14 కోట్ల రూపాయలు మాత్రమే. 2004–2014 మధ్య కాలంలో రాష్ట్ర ప్రణాళికా వ్యయం క్రింద అటవీశాఖ మొత్తం ఖర్చు 130.61 కోట్ల రూపాయలు మాత్రమే. ఇక మొక్కలు నాటే కార్యక్రమం మొక్కుబడిగానే సాగింది. 1980–2014 మధ్య కాలంలో తెలంగాణలోని అటవీభూమిల్లో 3.17 లక్షల హెక్టార్లలో మాత్రమే మొక్కల పెంపకం పరిమితమైంది. ఈ 34 ఏళ్లలో తెలంగాణలో నాటిన మొక్కల సంఖ్య కేవలం 35.3 కోట్లు మాత్రమే. ఇదే సమయంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 2.94 లక్షల హెక్టార్ల అటవీ భూమి అన్యాక్రాంతమై పోయింది. ఈ పరిణామం వల్ల తెలంగాణ ప్రాంతం చాలా మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని కొంత ప్రాంతం మినహా మిగతా తెలంగాణ అంతటా ప్రతి ఏటా తీవ్ర వర్షాభావం నెలకొంటున్నది.

అడవి దట్టంగా ఉన్నచోట వర్షాలు పడుతుంటే, వృక్ష సంపద తరిగిపోయిన చోట దుర్భిక్షం నెలకొంటున్నది. రాష్ట్రంలో అటవీశాతం ఎక్కువున్న జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్ తదితర జిల్లాల్లో ఎక్కువ వర్షపాతం ఉంది. అడవులు తక్కువున్న కరీంనగర్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, సిద్దిపేట, సిరిసిల్ల, యాదాద్రి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, వనపర్తి తదితర జిల్లాల్లో వర్షపాతం రాష్ట్ర సగటుకంటే కనిష్టంగా ఉంటున్నది. జిల్లా విస్తీర్ణంలో పదిశాతం కూడా అడవి లేని కరీంనగర్, గద్వాల, హైదరాబాద్, జనగామ, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి, సంగారెడ్డి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, మేడ్చల్, నల్లగొండ జిల్లాల్లో పరిస్థితి విషమంగా ఉంది. రానున్న రోజుల్లో ఈ జిల్లాలు ఎడారి వాతావరణాన్ని తలపించేంతగా మారిపోయే ముప్పు పొంచి ఉంది. 30 శాతంలోపే అటవీ విస్తీర్ణం కలిగిన ఖమ్మం, పెద్దపల్లి, వికారాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు కూడా పైన చెప్పిన జిల్లాల పరిస్థితికి దిగజారే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది.

విచక్షణా రహితంగా వనాలను విధ్వంసం చేయడంతో వన్యప్రాణుల స్థితి అగమ్యగోచరంగా మారింది. అడవే ఆవాసంగా బతికే జంతుజాలం ఆ అడవి నశించడంతో ఆహార అన్వేషణలో జనావాసాలపై పడుతున్నాయి. ఇవాళ వ్యవసాయ రంగాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో కోతుల బెడద ఒకటి. ఇందుకు నిందించాల్సింది మూగ జీవాలను కాదు. పూర్తిగా ఇది మానవ తప్పిదం అని గ్రహించాలి. సరిదిద్దుకునే మార్గాలు వెతకాలి.

ప్రమాద ఘంటికలు మోగతున్న ఈ దశలోనైనా మనందరం మెల్కొనకపోతే రేపు సంభవించనున్న తీవ్ర విపత్తుకు మనమే బాధ్యులం అవుతాం. ఈ నేపథ్యాన్నంతా దృష్టిలో పెట్టుకుని

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

పచ్చదనాన్ని పెంచేందుకు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన గొప్ప ప్రయత్నాల్లో తెలంగాణకు హరితహారం మూడవ అతిపెద్ద మానవ ప్రయత్నం. మొదటి ప్రయత్నం చైనాలో జరిగింది. అక్కడ గోబీ ఎడారి విస్తరణను నిలుపుదల చేసేందుకు యావత్ ప్రజానీకం పూనుకుని 4,500 కిలోమీటర్ల పొడవున మొక్కలు నా గ్రీన్ వాల్ ఆఫ్ చైనాను నిర్మించారు. రెండవ అతిపెద్ద ప్రతయ్నం బ్రెజిల్‌లో జరిగింది. అమెజాన్ నదీతీరంలో ఉన్న అడవిని పరిరక్షించడం కోసం "వన్ బిలియన్ ట్రీస్ ఫర్ అమెజాన్" అనే పేరుతో వంద కోట్ల మొక్కల పెంపకం జరిగింది. ఈరెండు ప్రయత్నాలను మించిన ప్రయత్నం ఈ రోజు తెలంగాణకు హరితహారం పేరుతో మన రాష్ట్రంలో జరుగుతున్నది.

రాష్ట్రంలో పచ్చదనాన్ని 33 శాతానికి పెంచాలన్నది హరితహారం లక్ష్యం. తెలంగాణ వ్యాప్తంగా 230 కోట్ల మొక్కలు నాటడం ధ్యేయంగా పెట్టుకున్నాం. 120 కోట్ల మొక్కలను గ్రామాలు, పట్టణాల్లోని బాటల వెంట, ఖాళీ ప్రదేశాల్లో, చెరువు గట్ల మీద, కాలువల దారుల వెంట, పొలం గట్ల మీద, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలలో, కాలనీలలో, ప్రతీ ఇంటిలో నాటుతున్నాం. అటవీ ప్రాంతంలో సరైన సంరక్షణ లేక ఎదగలేకపోతున్న 100 కోట్ల మొక్కలను తిరిగి పెంచేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నాం. జి.హెచ్.ఎం.సి. పరిధిలో పదికోట్ల మొక్కలు నాటుతున్నాం. 2015 జూలై 3న ప్రారంభమయిన ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి ఏడాది 15.86 కోట్లు, ఈ ఏడాది 31.67 కోట్ల మొక్కలు నాటాం. వచ్చే ఏడాది మరో 40 కోట్ల మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రతీ గ్రామంలో సగటున 40 వేల మొక్కల చొప్పున ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున అమలుపుతున్నది. కల్లుగీత వృత్తిని కాపాడేందుకు 5 కోట్ల ఈత మొక్కలు చెరువు గట్లమీద నాటే కార్యక్రమ కొనసాగుతున్నది. ఈ ఏడాది దాదాపు 50 లక్షల ఈత మొక్కలు నాటాం. మొక్కలు నాటడంతోనే బాధ్యత తీరిపోదు.

మొక్కలు నాటడంతోనే బాధ్యత తీరిపోయిందని ప్రభుత్వం భావించడంలేదు. నాటిన మొక్కలకు నీరు పోసేందుకు, కాపాడేందుకు కూడా చర్యలు తీసుకున్నాం. 3,200 ట్యాంకర్లతో మొక్కలకు నీరు పోస్తున్నాము. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలలో మొక్కల సంరక్షణ కొనసాగుతున్నది. అటవీ భూముల్లో నాటిన మొక్కల పరిరక్షణ బాధ్యతను అటవీశాఖ నిర్వర్తిస్తున్నది.

తెలంగాణ ఏర్పడే నాటికి గత 35 సంవత్సరాలలో నాటిన మొక్కలు 35 కోట్లని ప్రభుత్వ లెక్కల్లో ఉంది. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం రెండున్నరేళ్లలో నాటిన మొక్కలే 47.98 కోట్లు. గడిచిన 35 ఏండ్లలో 3.17 లక్షల హెక్టార్ల అటవీ భూమిలో అడవి పునరుద్ధరణ కోసం ప్రయత్నాలు జరిగితే, ఈ రెండున్నరేళ్లలో 4.31 లక్షల హెక్టార్లలో ప్లాంటేషన్ జరిగింది. మొక్కలను ఎక్కడికక్కడ అందుబాటులో ఉంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా 4 వేల నర్సరీలను అభివృద్ధి చేశాము. ఈ రోజున రాష్ట్రంలో సగటున రెండు గ్రామాలకు ఒక నర్సరీని అందుబాటులోకి తేగలిగాం.

నిర్లక్ష్యానికి గురైన అటవీశాఖను విస్తృత పరిచి బలోపేతం చేసే దిశగా సమగ్ర చర్యలు చేపట్టాం. బడ్జెట్లో నిధుల కేటాయింపును, ఉద్యోగుల సంఖ్యను పెంచాం. గత ప్రభుత్వంలో అటవీశాఖకు ఏడాదికి 14 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు 1,243 కోట్ల రూపాయలు హరితాహారంకు మా ప్రభుత్వం కేటాయించింది. అంటే సగటున ఏడాదికి తెలంగాణ ప్రభుత్వం 400 కోట్ల రూపాయలకు పైగా పచ్చదనం పెంచడం కోసం, ఖర్చు చేస్తున్నది. గత ప్రభుత్వాలు పెట్టిన ఖర్చుతో పోలిస్తే ఇది 30 రెట్లు ఎక్కువ.

అటవీశాఖను అవసరాలకు తగినట్లుగా పునర్వ్యవస్థీకరించాం. తెలంగాణలో మొదటిసారిగా 28 జిల్లా అటవీ అధికారుల నియామకం జరిగింది. గతంలో 28 ఫారెస్టు డివిజన్లుంటే, వాటిని 37 చేశాం. రేంజ్‌ల సంఖ్యను 106 నుండి 185కు పెంచాం. 469 సెక్షన్లను 831 చేశాము. బీట్ల సంఖ్యను 1428 నుండి 3132కు పెంచాం. ఉద్యోగుల సంఖ్యను కూడా ఇందుకు అనుగుణంగా పెంచాం. కొత్తగా 2058 పోస్టులను భర్తీ చేస్తున్నాము. 67 రేంజ్ ఆఫీసర్ పోస్టులు, 90 సెక్షన్ ఆఫీసర్ పోస్టులు, 1857 బీట్ ఆఫీసర్ పోస్టులు, మరో 44 ఇతర పోస్టులు అదనంగా మంజూరు చేశాము.

అటవీ భూముల పరిరక్షణ కోసం, కలప స్మగ్లింగ్‌ను అరికట్టడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. అడవిలో చెట్లు నరికివేతను చాలా వరకు నిరోధించగలిగాం. గతంలో ఏడాదికి సగటున 15 వేల వరకు ఇలాంటి సంఘటనలు జరిగితే, ఈ ఏడాది వాటి సంఖ్య 5 వేలకు తగ్గింది. పేరుమోసిన కలపస్మగ్లర్లు ఐదుగురిపై పిడి యాక్టు కింద అరెస్టు చేసి, జైలుకు పంపాము. గతంలో అడవిలో గస్తీ తిరిగేందుకు తగినన్ని వాహనాలు ఉండేవి కావు. గతంలో అటవీ

శాఖకు మొత్తం వాహనాలు 237 ఉండేవి. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 2,143 వాహనాలు కొత్తగా అటవీశాఖకు సమకూర్చాం. కొత్తగా సమకూర్చిన వాటిలో 26 కార్లు, 124 జీపులు, 1993 మోటారు సైకిళ్లు ఉన్నాయి.

అడవిమీద ఆధారపడి జీవించే ప్రజలకుండే హక్కుకు సంబంధించి కొంత స్పష్టత ఇవ్వవలచుకున్నాను. గతంలో ప్రభుత్వం ఆర్. ఓ.ఎఫ్.ఆర్.లు ఇచ్చింది. దీని ప్రకారం అటవీప్రాంత వాసులకు అటవీ ఉత్పత్తులను సేకరించుకుని జీవనం గడిపే హక్కు ఉంటుంది. అంతేతప్ప, అడవిని చదును చేసే హక్కు కాదు. ఆదివాసుల జీవన విధానాన్ని భంగపరచకుండా ఉండేందుకు ఈ హక్కు ఉద్దేశించబడింది. కానీ ఇది అటవీ భూమి మీద హక్కు కాదనే విషయం గ్రహించాలని ఈ సభ ద్వారా కోరుతున్నాను.

తెలంగాణకు హరితహారం యాంత్రికంగా జరిగే ప్రభుత్వ కార్యక్రమం వలే కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో ఒక హరిత ఉద్యమంగా సాగుతున్నది. వానలు వాపస్ రావలె, కోతులు వాపస్ పోవాలి అని నేనిచ్చిన నినాదం జనసామాన్యం గుండెలను తాకింది. గత వర్షాకాలంలో ఆబాలగోపాలం అమితోత్సాహంతో నర్సరీల నుంచి మొక్కలు తీసుకొచ్చి అనువైన చోటల్లా నాటారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపునందుకుని వేలాదిగా తరలివచ్చిన జనం విజయవాడ, బెంగులూరు రహదారుల వెంట భారీ స్థాయిలో మొక్కలు నాటారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ ఊరిలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ బాధ్యతగా మొక్కలు నాటడం లాంటి దృశ్యాలు ఎన్నో ఆవిష్కృతమయ్యాయి. తెలంగాణ భూమిపై పచ్చని నీడను పరిచే ఈ మహా యజ్ఞం నిరంతరాయంగా, నిరాటంకంగా కొనసాగిస్తామని సభకు తెలియచేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాలూ ముందుకొచ్చి ఆకు పచ్చని తెలంగాణను ఆవిష్కరించాలని ఈ సభ ద్వారా ప్రజలందరికీ మనవి చేస్తున్నాను.

12.50 మ. **శ్రీ చింతల రామచంద్రా రెడ్డి:–** అధ్యక్షా, "హరిత హారం" గురించి చేపట్టిన లఘుచర్చను మా బిజెపి పార్టీ తరపున ఆహ్వానిస్తూ, అభినందిస్తున్నాను. కార్యాచరణ రూపంలో ఈ ప్రకృతిని మానవుడు తన అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడానికి, ప్రకృతిని ఏ రకంగా నాశనం చేసాడనే విషయాలను ముఖ్య మంత్రి గారు అందించిన కాగితాల్లో పొందుపరిచారని తెలియజేస్తున్నాను. "మానవ సేవే మాధవ సేవ" అని యావత్ సమాజం గుర్తెరిగి వీటిని చేయాలని మొదలుపెట్టారో అప్పటి నుంచే ప్రకృతి హర్షించడం మొదలైందని తెలియజేస్తున్నాను. మానవ సేవగా సర్వప్రాణి సేవ అని మనం అనుకుంటే, దీనిలోనే ప్రకృతిని గౌరవించే వారమని, అదే విధంగా ఆనాటి నుండే హరిత హారంలో భాగంగా ప్రకృతిని పరిరక్షించడానికి అవకాశం ఉండేది. ప్రకృతిలో గల పశు పక్షాదులు, చెట్లు, నీరు, కొండలు, ఇవన్నీ మనిషితన అవసరానికి వాడుకున్నందున, ఈనాడు ఆస్ట్రేలియాలో అంతా కూడా ఓజోన్ పొర రంధ్రం పడ్డ విషయాన్ని పత్రికల ద్వారా చూస్తున్నామని తెలియజేస్తున్నాను. దీనిని పరిరక్షించడానికి, ఫారిస్‌లో జరిగిన 163 దేశాల యొక్క సమావేశాల్లో ఏప్రిల్ 24,2016నాడు గౌరవ ప్రధానమంత్రి గారు ప్రకృతిని పరిరక్షించడానికి పూనుకుని భూమి తాపాన్ని రెండు డిగ్రీలు తగ్గించాలనే ఆలోచనతో, ముక్త కంఠంతో అన్ని దేశాలు ఒక తాటిపైకి వచ్చిన క్షణాన్ని మనమందరం స్వాగతించామని తెలియజేస్తున్నాను. కనుక దీని ద్వారా సహజంగా వాడుతున్న బల్బులను తీసేసి, ఎల్ఇడి బల్బులను వాడి భూతాపాన్ని తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుని ముందుకు వెళుతున్న సంగతి మనకు తెలుసు. ముఖ్య మంత్రి గారు అందించిన కాగితాల్లో ఒక మనిషికి సగటున ఉన్న చెట్ల వివరాలు పొందుపరిచారు. ఇందులో మన దేశంలో 28చెట్లు ప్రతి మనిషికి ఉన్నట్టు తెలిపారు. మన రాష్ట్రం ప్రతి మనిషికి సగటున 422 చెట్లు పంచడానికి, ఆ దిశగా పయనించాలని మీ ద్వారా ముఖ్య మంత్రి గారిని, అటవీ శాఖామాత్యుల గారిని కోరుతున్నాను.

1.00 మ. ఈనాడు వృక్షంతో మంచి ఆక్సిజన్ వస్తుంది, ఎంత చెట్టు ఎదిగితే అంతకు ఒకటిన్నర సైజు వేర్లు భూమిలో ఉంటాయని జువాలజిస్ట్‌లు చెబుతున్న మాట మనందరికి తెలుసు. దాని ద్వారా ఈ భూతాపం తగ్గడానికి అవకాశం ఉంటుంది. చెట్లు సూర్యరశ్మి ద్వారా ఎంత వేడిని తీసుకున్నా కానీ మనకు మంచి గాలిని ఇస్తాయి. బ్రహ్మీ ముహుర్తంలో చాలా మంది మూడుగంటలు, నాలుగు గంటలకు చెట్ల సంపద ఉన్న చోట వాకింగ్, యోగ, వ్యాయామాలు చేస్తూ వాళ్ల జీవనాన్ని ఇంకా ఎక్కువ పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తుంటారు. ఈ చెట్ల నుంచి రకరకాల పండ్లు, రకరకాల కూరగాయలు వస్తున్నాయి. ఈనాడు మనం అసెంబ్లీ హాలులో చూస్తున్నటువంటి ఫర్నీచర్ ఏదైతే ఉన్నదో అది కూడా చెట్టు ద్వారానే వస్తుంది. ఈనాడు మనం గ్యాస్ స్టవ్ మీద వంట చేసుకుంటున్నాము. కానీ, ఇప్పటికీ దేవాలయాల్లో కట్టెల మీదనే వంట చేస్తున్నారు. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో రోజుకు 176 కేజీలు ఉదయం ఇచ్చేటటువంటి ఆరగింపు కట్టెలపైనే వండుతున్నారు. ఈ కట్టెలు మనకు ఎలాంటి పుణ్యాలను ఇస్తున్నాయో ఒకసారి ఆలోచించండి. అంతేకాకుండా మనం చనిపోయిన తర్వాత కూడా ఈ కట్టెలను మనం ఉపయోగిస్తాము.

టేకువుడ్‌ను అన్యాక్రాంతం చేస్తున్నటువంటి వారిని ప్రభుత్వం కనిపెట్టి అటువంటివి జరగకుండా చూస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు సంవత్సరానికి ఒక్క గ్రామానికి 40 వేల చెట్లు, నియోజకవర్గానికి దగ్గర దగ్గర సుమారు 4 లక్షల చెట్లు పెడతామని అంటున్నారు.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, రామచంద్రారెడ్డిగారు చాలా చక్కగా చెబుతున్నారు. వారికి ధన్యవాదాలు. 250కోట్ల మొక్కలు నాటబడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఎన్ని మొక్కలు బ్రతుకుతాయన్నది చాలా ముఖ్యమైనది. ఎక్కువ మొక్కలు మనం పెట్టాలని ఎంచుకున్న కారణమేమంటే ఈ సంవత్సరం మొక్కలు బాగా బ్రతికాయి. వర్షాలు మంచిగా కురిసాయి, పెట్టిన మొక్కలన్నీ చాలా వరకు బ్రతికాయి. గత సంవత్సరం చాలా నిరాశకు గురయ్యాము. ప్రతి గ్రామానికి ప్రతి సంవత్సరం 40వేల చెట్లు పెంచినట్లయితే అది ఫలించి నాలుగేళ్లల్లో లక్షా అర్ధవేల చెట్లు పెరిగితే ఎంత మార్పు వస్తుంది. అసలు ఊరు కనిపించదు. మొత్తం పచ్చదనం వస్తుంది. రామచంద్రారెడ్డిగారు నియోజకవర్గానికి 4 లక్షలు అన్నారు. ఒకసంవత్సరంలో ఒకనియోజకవర్గానికి 40లక్షల మొక్కలు నాటాలి.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి:-** ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పినందుకు చాలా సంతోషం. ఆ చెట్లను సంరక్షించడంలో మనం చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈనాడు మనం మొక్కలను నాటాము. గౌరవ ముఖ్యమంత్రిగారు 8.7.2016 తారీఖు నాడు నల్గొండ జిల్లాలో కదంబం అనే మొక్క నాటారు. ఈ చెట్టును చూస్తే చాలా సంతోషంగా ఉన్నది. ఈ చెట్టుకు చుట్టుప్రక్కల గ్రిల్‌ను లాక్ చేసిపెట్టి ఉన్నారు. ఈ ఫోటోను మీకు కూడా పంపిస్తాను. 80శాతం మొక్కలను బయోమెట్రిక్‌తో మేము ఇన్ని మొక్కలను చూసాము, ఇన్ని మొక్కలను కాపాడామని మంత్రిగారు కౌన్సిల్‌లో చెప్పారు. ముఖ్యమంత్రిగారు నాటిన మొక్క తప్పనిసరిగా ఎదగాలి. వారి పేరు చిరస్థాయిగా ఉండాలని మేము కోరుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మనిషికి కావలసిన 400 యావరేజ్‌మొక్కలు ఎప్పటి వరకు మనం పెట్టగలమో ఆ దిశగా మనం ఎప్పటివరకు పయనించగలమో ఆ విషయాన్ని కూడా తెలియజేయవలసినదిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. హరిత హారం లేనిదే అసలు జీవనమే లేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ హరితహారం ఆలోచన తీసుకొని కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కేంద్రప్రభుత్వం నుంచి మన రాష్ట్రప్రభుత్వానికి సుమారు రూ.140కోట్లు హరితహారంకు ఇచ్చినట్లు నాకు తెలిసింది. ఇది వాస్తవమా కాదా అని మంత్రిగారు చెప్పాలి. కేంద్రప్రభుత్వం నేషనల్ హైవేల పైన చెట్లు నాటి సంరక్షించడానికి ఆ కాంట్రాక్టర్ మీదనే బాధ్యత పెట్టి నాలుగు సంవత్సరాలు ఆ చెట్టును రక్షించిన తర్వాతనే అతనికి బిల్లును చెల్లిస్తున్నారు. మన రాష్ట్రప్రభుత్వం కూడా ఆ దిశగా గ్రామాలల్లో పెట్టే చెట్లకుకానీ, మండలాల్లో పెట్టే చెట్లకు కానీ, జిల్లా రోడ్లలో పెట్టే చెట్లకు కానీ, స్టేట్ హైవేల మీద పెట్టే చెట్లగానీ ఏమైనా సమగ్రమైన ఆలోచన చేసి ఈ విషయంలో కలెక్టర్లకు బాధ్యతను ఇవ్వడమే కాకుండా, మహిళా సంఘాలకు, స్కూల్లో చదివేటటువంటి పిల్లలకు, గ్రామ పంచాయతీకి బాధ్యతలు ఇస్తే బాగుంటుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో కానీ ఇండ్ల పర్మిషన్ ఇచ్చేటప్పుడు కానీ, మున్సిపల్ టాక్స్‌లు కట్టేవారికి చెట్లు పెంచితే ఏమైనా మినహాయింపు ఇవ్వగలమా, అలాంటివి చేసినట్లయితే ఎక్కువ చెట్లను పెంచడానికి అవకాశం ఉంటుంది.

మన అడవులు 24శాతం ఉన్నది. దాన్ని 33శాతానికి తీసుకువెళ్లాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు సంవత్సరానికి 40వేల చెట్లు గ్రామాలల్లో పెట్టాలని అన్నారు. అడవులు33శాతానికి పెరగాలి. అడవులకు సంబంధించి గత ప్రభుత్వాలు 2004 నుంచి 2014 వరకు ఏమి అభివృద్ధి చేశాయి, తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో ఎంత అభివృద్ధిని చేసిందనే విషయాన్ని అందరూ ఆలోచించాలి. ప్రజలల్లో అవేర్‌నెస్‌ను తీసుకొని రావాలి. మానవ సేవ, మాధవ సేవ కాకుండా, మాధవ సేవగా సర్వ ప్రాణాన్ని కాపాడాలని మనం నినాదాలు చేస్తే దేశం మొత్తం కూడా ఈ తెలంగాణ రాష్ట్రానికి ఒక పెద్ద బిరుదు వస్తుందని తెలియజేస్తున్నాను. మాధవుడు చేసే ప్రతి పనిలోను దేవుడు ఉండచ్చుకదా. జీసస్ ఉండవచ్చు, అల్లా ఉండవచ్చును అందరు ఉండవచ్చును. స్వీయ ఆరాధన సర్వ ఆదరణ. మనం నమ్ముకున్నటువంటి దేవున్ని మనం ఆరాధిస్తూ మిగతా వారు ఆరాధించే వారిని గౌరవించడం. అడవుల యొక్క పెంపకాన్ని ప్రజలు ఉద్యమం క్రింద తీసుకొని రావాలని ఈ సభకూడా ఆ దిశగా ముందుకు పోవాలని కోరుకుంటున్నాను. చాలా విషయాల్లో మనం ఈనాడు లక్షల వేల కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఒక చెట్టును సరైనటువంటి పద్ధతిలో పెంచుకుంటేనే పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతాము.

**1.10 మ.** ఖాళీ మరియు అడవీ ప్రాంతాల్లో మొక్కల పెంపకం గాని, కట్‌స్లింగ్, స్లింబింగ్ గాని, మరియు ఇతర సిల్వీ కల్చర్ పద్ధతుల ద్వారా దిగజారిన అటవీ శాతాన్ని చైతన్య పరచడం. పెద్ద

ఎత్తున నేల మరియు తేమ పరిరక్షణ పనులను చేపట్టడం, ఆర్.ఒ.ఎఫ్.ఆర్. ప్రాంతాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం, అడవి బయట ప్రాంతాల్లో మొక్కలను పెంచడం కోసం ప్రధాన ప్రాముఖ్యత, అవెన్యూ తోటల పెంపకం, సాధారణంగా బోలో వరుసలో గ్రామీణ రహదారులపైనే గాక, జాతీయ రహదారుల మీద కూడా సంస్థాగత చెట్లను పెంచడం. ముఖ్యమంత్రి గారు చెప్పిన దాంట్లో ప్రైవేట్ పాఠశాలల్లో గాని, ప్రభుత్వ పాఠశాలల్లో గాని, ప్రభుత్వ కార్యాలయాల్లో గాని, మొక్కలను పెంచే విషయంలో ఒక ఉద్యమం లాగా, ఏ విధంగా స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ హైదరాబాద్‌ను మనం తీసుకున్నామో, ఆ దిశగా ఈ చెట్ల పెంపకాన్ని చేపట్టాలి. కార్యాలయాల్లో అధికారులు విధిగా, నిధిగా తప్పనిసరిగా కార్యాలయం లోనికి వెళ్లేముందు ఆ చెట్లకు నీళ్లు పోసి వాటికి ఏమన్నా పురుగు పట్టిందా అనే విషయాలు గమనించాలి. ఎలాగూ చెట్లను పెడుతున్నాము కాబట్టి పండ్ల చెట్లను పెంచండి.

జార్ఖండ్ రాష్ట్రంలోని ట్రైబల్స్ ఏరియాల్లోని ట్రైబల్స్ అందరికీ మన సంస్కృతీ, సాంప్రదాయాలు చెప్పడానికి చిన జీయర్ స్వామి వెంట 22 రోజులు జార్ఖండ్ రాష్ట్రంలోని కుగ్రామాలకు వెళ్లడం జరిగింది. అక్కడ ఎక్కడ చూసినా లీజీ చెట్లు, మామిడి చెట్లు స్టేట్ రోడ్ల మీద గ్రామాల్లో కనిపిస్తూ ఉంటాయి. ఎవరైనా తెంపుకుని తినే విధంగా ఆ చెట్లు నాటారు, దాని వల్ల అందరికీ ప్రొటీన్లు వస్తాయి. పూర్వం గ్రామాల్లో ఎక్కడ చూసినా పెద్ద పెద్ద చింత చెట్లుండేవి. ఆ గ్రామ పంచాయితీకి అవి రెవెన్యూ. ఆ చింత చెట్లను పెంచి వాటిని వేలం వేసి దానికొచ్చే ఆదాయంతో గ్రామాల్లో రెవిన్యూ చూసే వాళ్లము. 30, 40, 50, 100 సంవత్సరాల నాటి చెట్లు కూడా ఉన్నాయి. ఇప్పుడు మనం వేప చెట్లను పెంచుతున్నాము. చింత చెట్ల క్రింద అరగంట నడిస్తే దగ్గు, దమ్ము వస్తుందని, వేప చెట్ల క్రింద నడిస్తే రోగాలన్నీ పోతాయనే వారు. ఈ చెట్ల పెంపకం వల్ల గ్రామ పంచాయితీలకు రెవెన్యూ రావడానికి అవకాశం ఉంటుంది. గ్రామాల్లో ఉన్నట్లుగా పండ్లనిచ్చే చెట్లను నాటే విధంగా మనం ప్రోత్సహించాలి.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను తీసుకొని కార్యక్రమాలను ఏరకంగా చేయాలని ఆలోచించాలి. మొక్కలను నాటడంలో ప్రైవేట్ నర్సరీలకు ఇచ్చిన దాంట్లో అవకతవకలు జరిగి సూర్యాపేటలో ఒక అధికారిని కూడా సస్పెండ్ చేశారని పేపర్లలో కూడా వచ్చింది. ప్రైవేట్ నర్సరీల్లో వెంటనే చెట్లు పొంది డైరెక్ట్‌గా వారికి డీడీలు ఇచ్చిన దాంట్లో నిజాంపేట్‌లో కొందరు, సూర్యాపేట నర్సరీలో రూ.4 కోట్లు అవకతవకలు జరిగినట్లు నిజామాబాద్‌లో కూడా జరిగినట్లు తెలిసింది. ఇలా అవకతవకలకు పాల్పడిన ఎంత మంది అధికారుల మీద ప్రభుత్వం చర్య తీసుకుందో చెప్పాలి. ఆఖరికి చెట్లను కూడా వదలని అధికారులున్నారు. సమాజానికి ఎంతో ఉపయోగపడే ఈ చెట్లను నాటడానికి ఈ ప్రభుత్వం ఎంతో ప్రయత్నం చేస్తూ అందరికీ అన్ని ఫలాలు అందాలనే ఆలోచనతో చెట్లను పెంచుతుంటే దాంట్లో కూడా నెల నెలా జీతాలు తీసుకుంటూ కూడా ఇలాంటి పనులకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలి, మన ముఖ్యమంత్రి గారే ధైర్యంగా కఠిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

సిటీలో కూడా గ్రేటర్ హైదరాబాద్‌లో ఇచ్చినట్టుగా "హైమా" హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్‌లో 120 కోట్ల మొక్కలను నాటించాలనుకున్నారు. సిటీలో వెయ్యి పైన పార్కులున్నాయి. ఆ పార్కులను అభివృద్ధి చేయండి. నా నియోజక వర్గంలో 200 పార్కులున్నాయి. 83 పార్కులకే పర్మిషన్ ఇవ్వడంతో మిగతావన్నీ కూడా బోసిగా ఉన్నాయి. వాట్లలో చెట్లు నాటి వాటిని అభివృద్ధి చేయాలి. కొన్ని చేశారు ఇంకా చేయాలి, ఉదాహరణకు కె.బి.ఆర్. పార్క్, జలగం వెంగళరావు పార్కు ఇలాంటి పార్కులు చాలా ఉన్నాయి. కిషన్ రెడ్డి గారు ఎమ్.ఎల్.ఏ. గా ఉన్నప్పుడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి వెంట పడి మెల్కొటే పార్కును పెట్టిస్తే ఈనాడు వేల సంఖ్యలో వాకర్స్ వాక్ చేస్తున్నారు. దాని ప్రక్కన కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి రెండు ఎకరాల స్థలం కూడా ఉంది. ఆ ల్యాండ్‌ను మనం తీసుకొని ఆ పార్క్‌ను డెవలప్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి లెటర్ కూడా ఇచ్చాను. కేంద్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు రెండెకరాలు ఆల్టర్నేట్‌గా వారికి ఎక్కడన్నా ఇచ్చినట్లైతే ఆ రెండెకరాలు పార్కుకు పనికి వస్తాయి. అలాంటి స్థలాలు ఇంకా ఎక్కడన్నా ఉంటే చూసి వాటి ద్వారా పార్కులను అభివృద్ధి చేయడం సులువు అవుతుంది. అక్కడ ఒక బోర్ వేసి ఒక మనిషిని పెట్టి మొక్కలను నాటి నట్లైతే బాగుంటుంది. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఈ 31 జిల్లాల్లో వేల సంఖ్యలో పార్కులను అభివృద్ధి చేసిన వారమవుతాము. వాకర్స్ వాకింగ్ చేయడానికి అవకాశం కల్పించిన వారమవుతాము. అక్కడ కొన్ని పండ్ల చెట్లను కూడా పెడితే పశుపక్ష్యాదులు తినడం వల్ల వాటికి జీవనోపాధి కల్పించిన వారవౌతామని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఇలాంటి రాడికల్ ఛేంజస్‌ను ఈ ప్రభుత్వం తీసుకు రావాలి. అందరిలాగా మనం చేస్తే సరిపోదు. 14, 20, 60 సంవత్సరాల నుంచి ఏమి చేశారు, రెండున్నర సంవత్సరాల నుంచి మనం ఏమి చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి గారికి ఈ సభ ఒకవేదిక అయింది. అందరూ చూస్తున్నారు. అప్పుడేమి జరిగింది,

پورا dry weather ہوتے چلے جا رہا ہے۔ فرض کیجئے کہ اگر کہیں موسم گرما کی گرمی زیادہ رہتی ہے تو وہ شہر میں رہتی ہے۔ سب سے زیادہ گرمی اسی لئے رہتی ہے کہ یہاں پر پودوں کی کمی ہے۔ تو ان پودوں کو بہت زیادہ develop کرنا ہے۔ میں حکومت تلنگانہ کو مبارکباد دیتا ہوں کہ سی ایم صاحب نے یہ سوچا کہ ہر انسان کو ایک پودا لگانا چاہئے۔ آج ہمارے یہاں شہر میں تو ہم کو greenery نہیں مل رہی ہے۔ ہر آدمی یہ سوچ رہا ہے کہ کسی کے فارم پر چلے جائیں گے یا خود کے فارم پر چلے جائیں گے تو ہم کو سکون ملے گا۔ تو ایسی صورت حال میں آپ کے پاس کیا proposal ہے یہ بتائیے۔ شہر میں میرے حساب سے 1200 سے زیادہ پارکس ہیں جو GHMC limits میں آتے ہیں۔ ان پارکس میں اگر آپ دیکھیں گے تو 800 سے زیادہ پارکس playgrounds کی طرح dry ہو گئے ہیں۔ تو آج ہمارے ہی گھر میں ہو کیا رہا ہے تو ہم دوسروں کو کیسے ترغیب دیں گے صاحب؟ جتنے بھی GHMC parks ہیں آپ کو پہلے ان کو نہ صرف develop کرنا چاہئے بلکہ ان میں خوبصورت پودے لگانا چاہئے۔ ماضی میں پارکس میں fruits کے بھی درخت ہوتے تھے مگر آج fruits کے کوئی درخت نہیں ہیں۔ ایک اور چیز ہائی وے کے اوپر، ORR کے اوپر آپ کو پورا کا پورا dry دکھے گا۔ آزو بازو plantation نہیں ہے۔ اگر آپ 157 kms. stretch پر جائیں گے تو وہاں کئی پودے لگ سکیں گے۔ اس کے بعد greenery شہر کے قریب آ جائے گی۔ تو آپ کو اس طرح سوچ کر آگے بڑھنا ہے اور حکومت کو یہ کہنا ہے کہ ہم اس پر بالکل کوئی کمی نہیں کریں گے۔ ہمیں حکومت اگر ایک پودا لگانے کے لئے کہتی ہے تو ہم آگے بڑھ کر دو پودے لگانے کی کوشش کریں گے۔ یہ ہمارے تمام ایم ایل ایز کی ذمہ داری ہوگی۔ ایک اور چیز فینانس منسٹر صاحب بھی یہاں بیٹھے ہوئے ہیں سی ایم صاحب بھی سن رہے ہیں تو میں چاہتا ہوں کہ آپ ہر ایم ایل اے کو ہرتا ہارم کے لئے کچھ separate budget دیجئے تاکہ ایم ایل اے وہ بجٹ استعمال کرکے اپنی نگرانی میں شجر کاری کرے۔ فرض کیجئے کہ اس کے حلقہ میں کچھ پودے دیں گے تو وہ اپنی ذمہ داری میں ان کو پانی ڈال سکتا ہے، کیونکہ پودا لگ جاتا ہے لیکن اس کو پانی ڈالنے والا کوئی نہیں رہتا۔ صرف ہم یہ کہہ کر خوش ہیں کہ ہم نے 20,000 پودے لگائے ہم نے پودے لگائے ہماری فوٹو سوشل میڈیا پر آ گئی، ہماری فوٹو اخبار اور ٹی وی میں آ گئی۔ اس کے لئے نہیں، بلکہ ہم کو کوئی ایسی تجویز کرنا چاہئے کہ حقیقت میں وہ پودے کو زندہ رہنا چاہئے۔ آج زمین کی قیمت بڑھنے کی وجہ سے لوگ شہر کے اطراف درخت کاٹ دیئے ہیں۔ تمام درخت کٹ کر پلاٹنگ ہو رہی ہے۔ تو میں آپ کے ذریعہ یہی کہنا چاہتا ہوں کہ ہم آنے والے سال مستقبل کے حساب سے ٹھوس چیز پر سوچیں گے اور ہم زیادہ سے زیادہ پودے لگا کر عوام کو یہ بتائیں گے کہ ہم کو pollution-free State بنانا ہے۔ ہمیں موسم گرما میں گرمی بالکل کم ہونا چاہئے اور ہمارے پاس سے جو پرندے چلے گئے ہیں وہ تمام پرندے ہمارے بچوں کو نظر آنے چاہئیں جس میں کوئل ہے، خان چوڑی ہے، جو طوطے ہیں، ایسے کئی پرندے ہیں تو یہ سب دکھائی دینے چاہئیں۔ اور forests کے لئے سی ایم صاحب نے کہا تھا کہ بے شک جنگلات کے سلسلہ میں سی ایم صاحب کی جو تجویز ہے وہ بہت اچھی ہے جیسا کہ range بھی بڑھائے ہیں، آفیسرس بھی بڑھائے ہیں، گاڑیاں بھی بڑھائے ہیں سب چیزیں بڑھائے ہیں مگر آج سوچئے کہ کافی جنگلات میں smuggling کے ذریعہ لکڑی کٹتی جا رہی ہے۔ یہ کون کر رہے ہیں؟ 15,000 سے آپ 5,000 پر لائے ہیں۔ فرض کیجئے کہ اگر 15,000 والا 5,000 کاٹ رہا تھا، 5,000 والا دس دس کاٹ رہا ہے تو

وہ اپنے average سے زیادہ ہو جا رہا ہے صاحب۔ آپ آئے دن دیکھئے کہ کہیں نہ کہیں سے لکڑی آتی ہے تو وہ جنگلات سے آتی ہے تو اس پر زیادہ توجہ دیجئے چونکہ جنگلات ایک ایسا علاقہ ہوتا ہے جہاں زیادہ درخت ہوتے ہیں۔ Forest Minister صاحب کے علاقہ میں سب سے زیادہ درخت ہیں، ان کو بچانا ضروری ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ یہ اسکیم بہت اچھی ہے۔ ہماری پارٹی اس اسکیم کی تائید کرتی ہے اور اس کو زیادہ improve کرنے کے لئے ہماری پارٹی گزارش کرتی ہے۔ اس میں کوئی اچھا پروگرام اگر حکومت بناتی ہے تو ہم سب مل کر آپ کا ساتھ دینے کے لئے تیار ہیں۔ مجھے یہ موقع دئے جانے پر میں آپ کا شکریہ ادا کرتا ہوں صاحب۔

1.30 మ. **శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి (మునుగోడు):–** అధ్యక్షా, హరితహారం కార్యక్రమంపై మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన లఘుచర్చలో పాల్గొనే అవకాశమిచ్చిన సభాపతి గారికి, ప్రభుత్వానికి ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తూ స్వాగతం పలుకుతున్నాను. "వృక్షో రక్షతి రక్షితహా" అని మన పెద్దలన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని మన పెద్దలు అన్నారు. పెద్దల మాటలు సద్దిమూటలు. ఇది నగ్న సత్యం. అందుకే చెట్లను పెంచుదాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం, వనాలు పెంచుకుందాం, వర్షాలు కురిపించుకుందాం. తెలంగాణ ఉద్యమ ఫలితం హరిత తెలంగాణ కాలుష్యరహిత తెలంగాణ. స్వరాష్ట్రం, స్వపరిపాలన లక్ష్యంతోనే కేసీఆర్‌గారి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం జరిగి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న అపూర్వ ఘట్టాన్ని మనం ఎప్పటికీ మర్చిపోలేము. తెలంగాణ ఉద్యమం కష్టమైనా ఇష్టంతో చేసిన ఉద్యమం. హరితహారం ఇష్టంతో చేస్తున్న మహాయజ్ఞం. మనది కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం, కొత్త ఆలోచనలతో ప్రజలంతా ఎదురుచూస్తున్న తరుణంలో మన గౌరవ ముఖ్యమంత్రి గారి మానస పుత్రిక ఈ హరితహారం. ఈ హరితహారం కార్యక్రమాన్ని కులాలు, మతాలు, వయసులకు, రాజకీయాలకు అతీతంగా ముందుకుసాగే ఒక పవిత్ర కార్యక్రమం. ప్రభుత్వమంటే కేవలం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకే పరిమితం కాదని మన తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. అందుకు మన గౌరవ ముఖ్యమంత్రి గారికి మా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బాధ్యత కలిగి సోయి ఉన్న ప్రభుత్వంగా సామాజిక బాధ్యతను నెత్తికెత్తుకున్నది మన ప్రభుత్వం. సెనిగలు బుక్కి చెయ్యి కడుక్కున్నట్లుగా గత సమైక్య ప్రభుత్వాలు చెట్ల పేర్లు చెప్పి కోట్ల రూపాయలు మింగేశారు. ఒక్క మొక్కను నాటి కోట్ల మొక్కలు నాటినట్లుగా లెక్కలు చెప్పారు. ఆ పాపమే కదా నేడు ఇన్ని అనర్థాలకు కారణం.

అడవులు, చెట్లు ఉండకుంటే ఎంత ఆగమైపోతామనేది మన కేసీఆర్‌గారు గుర్తించారు. అందుకే కోట్ల మొక్కలు నాటాలని, రాబోయే తరాలకు బంగారు భవిష్యత్తునివ్వాలని మన ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో ఆలోచించి పయనిస్తున్నారు. నాటిన మొక్కలను బతికించుకోవడానికి అడుగులు వేస్తున్నాము. అందులో భాగంగానే లక్ష మొక్కలు నాటేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో శ్రీకారం చుట్టాం. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ గారి నాయకత్వంలో హరితహారం ఒక ఉద్యమం మాదిరిగా జరుగుతున్నది. ఇప్పటివరకు రెండు విడతల హరితహారం కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నాం. ఈ ఏడాది రెండోదశ హరితహారం

ఉద్యమంలో భాగంగా మా మునుగోడు నియోజకవర్గంలోని రహదారుల వెంట ఉన్న చౌటుప్పల్‌లో ముఖ్యమంత్రి గారు ఒక మొక్కను నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. వారికి మా నియోజకవర్గం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఒకే రోజు లక్ష మొక్కలను రహదారుల వెంట నాటడమంటే చరిత్రలో మరవలేని సంఘటన. రహదారి వెంబటి ఇరువైపులా మూడు వరుసలుగా ఖరారుచేసుకొని మొదటి వరుసలో పూల మొక్కలు, రెండవ వరుసలో ఎత్తు తక్కువ పెరిగే ముక్కలు, మూడవ వరుసలో ఎత్తు ఎక్కువ పెరిగే మొక్కలను నాటించి రోడ్డు హరిత అందాన్ని సంతరించుకునే విధంగా తయారు చేశారు. అట్టి మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా మా బాధ్యతగా భావించి, గుర్తించి ఆ సమయంలో వర్షాలు లేనందున రైతులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సంపన్న వర్గాలు ఆ మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకొని ఆ ప్రాంతాలలోని ట్యాంకర్లు, ఫైర్ ఇంజన్ల ద్వారా నీటిని మొక్కలకు అందించి కాపాడుకున్నాము.

నిజంగా చెప్పాలంటే ఈ రహదారి వెంట పొరుగు రాష్ట్రానికి వెళ్లే ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రజాప్రతినిధులు రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను ఆశ్చర్యంగా చూడటమే కాకుండా గొప్పగా చెప్పుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారి దూరదృష్టి గురించి గొప్పగా, అబ్బురంగా చెప్పుకుంటున్నారని అక్కడున్న మా మిత్రులు చెబుతున్నారు. మన రాష్ట్రాన్ని చూసి ఇతర రాష్ట్రాలు నేర్చుకునే విధంగా ఒక్క పిలుపుతో అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేసి చూపించడానికి ఈ హరితహారం కార్యక్రమాన్ని తన భుజస్కంధాల మీద పెట్టుకున్నందుకు నిజంగా వారికి నా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

పర్యావరణ సమతుల్యతకు దోహదం చేసే చెట్లు మన సమాజం మనుగడతో పెనవేసుకొని ఉన్నాయి. ప్రాచీన కాలం నుంచే పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చేవారు. అందుకే చక్రవర్తులు, రాజులు వారి హయాంలో విరివిగా మొక్కలు నాటినట్లు చరిత్ర చెబుతున్నది. ఉదాహరణకు అశోకుడు రోడ్ల వెంబడి చెట్లు నాటించెను. అశోకుడు మొక్కలు నాటించినట్లు ఇప్పటివరకు పుస్తకాలలోనే చదివాం తప్ప వారి తరువాత ఇప్పటివరకు గత పాలకులలో ఏ ఒక్కరు కూడా మొక్కలపై దృష్టి పెట్టినట్లు మనం చూడలేదు. అశోక చక్రవర్తి తరువాత మళ్లీ ఆ స్థాయిలో మొక్కలపై దృష్టి పెట్టిన మరో అశోకుడిగా మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు నిలుస్తారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. అందుకు మన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గత పాలకులు అడవులను తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసినందున అడవుల విస్తీర్ణం బాగా తగ్గిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. 33 శాతం ఉండాల్సిన అడవులు 23 శాతానికి చేరుకున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మరీ తక్కువగా అంటే కేవలం 5.9 శాతం మాత్రమే అడవులున్నాయంటే ఈ పాపం గత పాలకులది కాదా? అడవులు అంతరిస్తున్న పర్యవసానంగా ప్రకృతి కన్నెర్ర చేస్తూ విపత్తులు, వైపరీత్యాల రూపంలో మన జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి.

(బెల్)

అధ్యక్షా, నేను కొత్త సభ్యుడిని.

**మిస్టర్ స్పీకర్:-** ముఖ్యమంత్రిగారు చెప్పింది మళ్లీ మీరు రిపీట్ చేస్తున్నారు.

**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి:-** అయితే అతివృష్టి లేదంటే అనావృష్టి, వాతావరణ సమతుల్యం దెబ్బతిని ఎన్నో అనర్థాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా నాటి పాలకులు పట్టించుకోని పాపం ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో వరుస కరవులు నెలకొంటున్నాయి. మనిషి లేకున్నా చెట్టు, చేమ మనుగడ సాగిస్తాయి. కానీ చెట్లు లేకుంటే మనిషి జీవితం ఎడారి. విస్తారమైన అటవీ సంపద తెలంగాణకు పక్రృతి ఇచ్చిన గొప్ప వరం. అతివృష్టి, అనావృష్టితో కాలం గతి తప్పకుండా కాపాడేవి చెట్లే. వరదలు వచ్చినప్పుడు నేల కోతకు గురికాకుండా నిలబెట్టేవి చెట్లే. ఒక్క మనిషికే కాదు సకల జీవరాశి మనుగడకు వృక్ష సంపదనే మూలం. పుట్టిన ప్రాణి గిట్టక మానదు. పుట్టిన నాడు ఊపే ఊయల నుంచి మరణించిననాడు పేర్చే చితిదాకా మానవ జీవితం చెట్టుతో ముడిపడి ఉంది. ఒక చెట్టు మనిషికి సరిపోయే ప్రాణవాయువునిస్తుంది. ఒక టన్ను కార్బన్‌డయాక్సైడ్‌ను తగ్గిస్తుంది. క్షమించరాని మానవ తప్పిదాలవల్ల అవసరాలు, అనివార్యతల వల్ల విచక్షణారహితంగా మనం అడవులను నరికేస్తున్నాం. ఫలితంగా తీవ్రమైన వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. భరించలేని స్థాయికి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వర్షాలు లేక వరుస కరవులు నెలకొంటున్నాయి. దీనికంతటికీ కారణం దూరదృష్టిలేకపోవడం, అంటే ఇది గత పాలకుల పుణ్యమే కదా. గత పాలకులు చేసిన పాపాలు కడగడం కోసమే మన ముఖ్యమంత్రిగారు ఈ హరితహారం మహాయజ్ఞాన్ని తలపెట్టడమంటే మన ప్రజల మీద, మన ప్రాంతం మీద ఉన్న ప్రేమకు ఇది నిదర్శనం. అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అప్పటి ఉద్యమ నాయకుడు నేటి మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ ఉద్యమ సమయంలోనే వీటన్నింటిని

గమనించి ఇప్పుడు పర్యావరణంపై ప్రత్యేక దృష్టి సారించారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో హరిత తెలంగాణను భాగం చేశారు. మన ముఖ్యమంత్రిగారు అయిదు సంవత్సరాలలో 230 కోట్ల మొక్కలను పెంచాలనే లక్ష్యంతో హరితహారానికి శ్రీకారం చుట్టి అభినవ అశోకుడిగా మారారు.

1.40 మ. గతంలో చైనా, బ్రెజిల్‌లో మాత్రమే ఇలాంటి మహా సంకల్పం జరిగింది. ముఖ్యమంత్రి గారు 230 కోట్ల మొక్కలను పెంచాలని చెప్పినప్పుడు అందరూ ఆశ్చర్య పోయారు. ఇదెలా సాధ్యం అనుకొని నొసలు చిట్లించారు, నొసలు రుద్దుకున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని ఆచరణలో పెడుతున్న సందర్భంగా ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కేసిఆర్ పక్కా ప్రణాళికలు రచించారు. ఐదేళ్లకు సమగ్రంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదములు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావడం అసాధ్యమన్న దానిని సుసాధ్యం చేసి చూపించిన కేసిఆర్ గారు జట్టుకట్టి తెలంగాణను ఆకుపచ్చ హరిత తెలంగాణగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రెండు విడతలు పూర్తయ్యాయి. మొదటి సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల లక్ష్యానికి కొద్దిగా తగ్గినా ఈ సంవత్సరం ఈనాటికే ముప్పైఏడు కోట్ల మొక్కలు నాటుకున్నాము. తెలంగాణ ఉద్యమస్ఫూర్తిగా రాష్ట్రమంతా హరితహారం సాగుతోంది.

**మిస్టర్ స్పీకర్:** – ప్లీజ్ కంక్లూడ్.

**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి:** – ముఖ్యమంత్రి గారి పిలుపునకు ప్రజలంతా ఉప్పెనలా కదిలారు. అన్ని జిల్లాల్లో, అన్ని గ్రామాల్లో చిన్నా, పెద్ద తేడా లేకుండా అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు, వార్డు మెంబర్ నుంచి ముఖ్యమంత్రి వరకు హరితహారం కార్యక్రమంలో పాల్గొనడమనేది ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ప్రోత్సాహమే.

**మిస్టర్ స్పీకర్:** – ఫైల్స్ అనేకం తీస్తున్నారు, ప్లీజ్ కంక్లూడ్.

**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి:** రెండు నిమిషాల్లో పూర్తి చేస్తాను. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా ఊరు, వాడా హరిత ఉద్యమంలో పాల్గొంటున్నాయి. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇల్లు పచ్చదనంగా మారబోతోంది. ప్రభుత్వ కార్యాలయాలు పచ్చదనాన్ని సంతరించుకుంటున్నాయి, పాఠశాలలు, కళాశాలలు నందనవనం లాగా దర్శనమిస్తున్నాయి. జాతీయ, రాష్ట్ర, ఆర్ అండ్ బి రహదారులన్నీ పచ్చదనంతో కొత్త అందాలను సంతరించుకుంటున్నాయి. గ్రామాల్లోని ఖాళీ ప్రదేశాలు, శ్మశాన వాటికలో కూడా హరితహారంలో భాగంగా మొక్కలు నాటుకున్నాము. ఈత, ఖర్జూర చెట్లను నాటడం గీతన్నలకు వరం. రైతుల పొలాల్లో టేకు మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ఆర్థిక సహాయం కూడా అందించడం అభినందకరం.

ప్రభుత్వమే ప్రత్యక్షంగా వేల సంఖ్యలో నర్సరీలను ఏర్పాటు చేసి అందులో పెంచిన పలురకాల మొక్కలను వివిధ గ్రామాలకు అందచేయడం, అభినందనీయం. తెలంగాణలో హరిత హారం అమలౌతున్న తీరుని చూసి ఇతర రాష్ట్రాలు ఆశ్చర్యపోయాయి. కేంద్ర ప్రభుత్వం కూడా అభినందించిన విషయం గౌరవ సభ్యులందరికి తెలిసిందే. ఈ రోజు తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ సంవత్సరాలు కరువే నెలకొంది. దీనికి కారణం అడవులు అంతరించడమే. రూ.35వేల కోట్లతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాము గానీ సరైన వర్షాలు రప్పిస్తామని చెబితే ఎంత డబ్బైనా ఖర్చు పెడతామని చెప్పారు. ఏదైనా ఈప్రపంచంలో కొనుక్కోవచ్చు. కానీ ఎన్ని డబ్బులు పెట్టైనా వర్షాన్ని మాత్రం కొనుక్కోలేము. అందుకే ఈ హరిత హారం కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యతకై మనందరం కార్యోన్ముఖులం కావాలని, ఈ సందర్భంగా కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** – లాస్ట్ ఒన్ మినట్, ప్లీజ్ కంక్లూడ్.

**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి:** – గతంలో కొందరు వర్షాల కోసం మేఘమథనం చేశారు. రైతుల కోసం డబ్బులు ఖర్చు చేశామని గొప్పలు చెప్పుకున్నారు. కానీ, వారి మేఘమథనంలో వాన చినుకులు కురవక పోగా అప్పటి నాయకుల జేబుల్లోకి మాత్రం కరెన్సీ వర్షం కురిసింది. మాప్రాంతంలో కోతులైతే విపరీతంగా ఉన్నాయి. దాదాపు అన్ని గ్రామాల్లో కోతుల సమస్య తీవ్రంగా ఉంది. ఇళ్లపై కోతులు దాడులు చేస్తున్నాయి, కోతులు కరుస్తున్నాయని పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదు కావడం జరిగింది.

(మైక్ కట్ చేయడం జరిగింది)

**మిస్టర్ స్పీకర్:** – లాస్ట్ ఒన్ మినట్, ప్లీజ్ కంక్లూడ్.

**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి:** – మనం కోతులను హనుమంతుని ప్రతిరూపంగా భావిస్తాము. వాటిని కొట్టలేము, ఏమి చేయలేము. అందుకనే కోతులు అడవులకు పోవాలంటే మనం అడవులను పెంచాలి. అడవులో ఉసిరి, రేగు, అనేక పెద్ద పండ్లను కోతులు తిని జీవనం గడిపేవి. కానీ, అడవులు అంతరించిపోవడం వల్ల, ఆ పండ్లు లేకపోవడం వల్ల కోతులు ఊర్లల్లోకి వచ్చి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయి. కోతులు వాపస్ పోవాలి, వానలు రావాలంటే అడవులను పెంచుకోవాలి.

(మైక్ కట్ చేయడం జరిగింది)

**మిస్టర్ స్పీకర్:** – లాస్ట్ ఒన్ మినట్, ప్లీజ్ కంక్లూడ్.

**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి:** – ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే మన ఆడపడుచులు కొంగు నడుముకి బిగించాలి, కవులు కవితలు వ్రాయాలి, గాయకులు గొంతెత్తి పాడాలి, దండిగా వానలు పడితే పర్యావరణ హితం కోరే తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి ఆదర్శంగా నిలవాలి, మన గౌరవ ముఖ్యమంత్రి గారి కలను సాకారం చేద్దాము. అందుకోసం రాజకీయాలకతీతంగా, కులమతాలకతీతంగా, మనమంత కలిసి రాబోయే తరాలకు బంగారు బాటలు వేద్దాము.

ఈ సందర్భంలో ప్రత్యేకంగా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నాను. ఇతర దేశాల్లో ఇల్లు కాని, ఇతర అవసరాల కోసం నిర్మించుకునే ఏ ప్రదేశంలో అయినా అనుమతులు కావాలంటే ఆ ప్రాంతంలో చెట్లను నాటితేనే వాటికి పర్మిషన్ ఇస్తారు. మన దగ్గర కూడా అలా చేస్తే బాగుంటుందనేది నా ఆలోచన. చెట్లు పెంచడం ఎంత ముఖ్యమో వాటిని నరకకుండా చూసుకోవడం కూడా అంతే ముఖ్యము. పర్మిషన్ లేకుండా చెట్లను నరికిన, నరకడానికి సహకరించిన వారిపై పి.డి చట్టాన్ని ఉపయోగించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇంతకు ముందు ఈత, తాటి చెట్లను నరికితే అలాంటి చట్టాలను ఉపయోగించేవారు. చెట్లు నరికే సందర్భంలో ఆ ప్రాంత సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే కారణమని తెలిస్తే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రతి ఒక్క రు తమ సంతానం పట్ల ఎంతటి శ్రద్ధను తీసుకుంటారో చెట్లపట్ల కూడా అంతే శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. వనసంపదను కాపాడుకోవాలని రాబోయో తరాలకు ఆదర్శం కావాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా గ్రామంలో 40వేల మొక్కల చొప్పున, మా నియోజకవర్గంలో 35 లక్షల మొక్కలు నాటాము. మా జిల్లా మంత్రి జగదీశన్న సహకారంతో ఈ వన సంపదను పెంచుకోవడానికి ప్రత్యేక కార్యక్రమాలు కూడా తీసుకుంటున్నాము. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు మరోసారి ధన్యవాదములు. జై తెలంగాణ, జై కెసిఆర్.

**శ్రీ హనుమంతు షిండే (జుక్కల్):** – అధ్యక్షా, ఈ పవిత్ర సబ్జెక్టుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు మరియు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు. సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయ రంగం కళకళలాడలంటే వాతావరణ సమతుల్యం అవసరమని మన ముఖ్యమంత్రి గారు దూరదృష్టితో చేపట్టిన కార్యక్రమమే హరితహారం. సమైక్య పాలకుల ముందు చూపు లేని చర్యల వల్ల తెలంగాణ రాష్ట్రంలో గణనీయంగా తగ్గిన అటవీ విస్తీర్ణ శాతాన్ని పెంచడం కోసం, గత సంవత్సరం జులై మూడవ తేది నాడు, చిలుకూరు బాలాజీ పవిత్ర ఆలయ ప్రాంగణంలో హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు ప్రారంభించడం జరిగింది.

అడవులు మన భూమికి ఊపిరితిత్తులు అని ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ అన్న మాటలే స్ఫూర్తిగా, భూతాపాన్ని తగ్గించి గ్రామీణ పేదల జీవనోపాధికి తోడ్పడే వర్షాల కోసం తెలంగాణ ప్రభుత్వం హరిత హారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్‌లో చెప్పడం, ఇతర సభ్యులు కూడా మాట్లాడటం జరిగింది. ఈ రోజు 230 కోట్ల మొక్కలను నాటాలని, అందులో 10 కోట్ల మొక్కలు హైదరాబాద్‌లో, 100 కోట్ల మొక్కలు అటవీ ప్రాంతంలో, 120 కోట్ల మొక్కలు ఇతర డిపార్టుమెంట్ల సమన్వయంతో అన్ని గ్రామాల్లో, నియోజకవర్గాల్లో నాటాలని, కార్యాచరణ తీసుకోవడం జరిగింది. మనది చెట్లను పూజించే సంస్కృతి మనది. దసరా పండుగ రోజు జమ్మి వృక్షాన్ని పూజిస్తాము, ప్రతి ఇంట్లో తులసి చెట్టును మనం పూజిస్తాము. యజ్ఞంలో సమిధలుగా జవ్వి, రావి,మేడి తదితర వృక్షాల పుల్లలను వాడుతాము. చెట్టు లేకపోతే నేల నరకమౌతుందనే విషయాన్ని మన ముఖ్యమంత్రి గారు గ్రహించిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేయాలనుకుంటున్నాను.

**1.50 మ.** సీక్వెన్స్ ఒకసారి మనం అర్థం చేసుకుంటే జూన్ 2వ తేది నాడు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైంది. జూన్, జూలై, ఆగస్ట్, సెప్టెంబర్ ఈ నాలుగు నెలలు వర్షాలు పడతాయేమోనని ఎదురు చూడడం జరిగింది. నవంబర్, డిసెంబర్‌లో ఎవరికీ తట్టనటువంటి ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి తట్టి, జనవరి మాసంలోనే దూళ్లపల్లి ఫారెస్ట్ అకాడమీలో అటవీ అధికారులతో, ఉన్నత అధికారులతో ముఖ్యమంత్రి గారు 7గంటల పాటు సుదీర్ఘ సమీక్ష జరిపి అటవిని ఏ విధంగా పెంచుకుందాము, అటవీ పెంపుదలకు ఏమైనా అవరోధాలు ఉన్నాయా అనే విషయాలపై సమావేశం జరిపి అధికారులు చెప్పిన సాధక బాధకాలు విని మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు, మీరు ధైర్యంగా ముందుకు వెళ్లండి, అడవిని పెంచండి. కలప స్మగ్లర్లు మీకు అవరోధాలుగా మారితే పి.డి. యాక్టులు పెట్టివారిని శిక్షించడం జరుగుతుందని అధికారులకు ధైర్యాన్ని ఇచ్చిన వారు ముఖ్యమంత్రి గారని మనవి చేస్తున్నాను. అన్ని అభివృద్ధి కార్యక్రమాల మంజూరు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు, మిషన్ కాకతీయ కార్యక్రమం క్రింద చెరువులు, పెన్షన్లు ఇవ్వడం, బియ్యం ఇవ్వడం, సంక్షేమ కార్యక్రమాలు వంటి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. చెట్ల గురించి

ముఖ్యమంత్రి గారు చదివిన స్టేట్‌మెంట్ చూస్తుంటే నాకు కూడా భయం వేస్తోంది. చెట్లు లేనిదే మానవ మనుగడ కష్టం.

చెట్ల విషయంలో 422 ఉండాల్సిన సగటు నేడు 28 ఉందంటే చాలా భయపడాల్సిన అవసరం ఉంది. ఈరోజు చెట్ల లేమి వల్ల మంచి గాలి, వాతావరణం కోసం ఊటీ, కొడైకెనాల్, కాశ్మీర్ వంటి ప్రాంతాలకు వెళుతున్నాము. ఇటువంటి ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా హైదరాబాదులోనే ఉన్న ఒక లక్ష అరవై వేల ఎకరాల భూమిని అభివృద్ధి చేసుకుంటే ఇక్కడే ఊటీ, కొడైకెనాల్, కాశ్మీర్, అరకు ఉందనే విధంగా చేసుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పకడ్బందీ ప్రణాళికలు వేస్తున్నారు. ఎవరైనా భూములు, పార్కులు ఆక్రమిస్తే ఖచ్చితమైన చర్యలు చేపట్టి ఆ భూములను తిరిగి తీసుకుని చెట్లు నాటి అన్ని విధాలుగా అందరికీ ఉపయోగపడే విధంగా నిర్దేశించడం వలన హైదరాబాదు ప్రాంతంలో 10వేల ఎకరాలను అటవీ శాఖ తిరిగి తీసుకోవడం జరిగింది. నేను కూడా గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు అమెరికా ప్రెసిడెంట్ బిల్ క్లింటన్ గారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు పబ్లిక్ గార్డెన్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ప్లాస్టిక్ మరియు గ్రాఫిక్ చెట్లు అమర్చారు. అప్పటి ముఖ్యమంత్రి గ్రాఫిక్ మరియు ప్లాస్టిక్ చెట్ల గురించి చెప్తే, ఇప్పటి ముఖ్యమంత్రి గారు చెట్లు నాటాలి, చెట్లతోనే గాలి, వాన వస్తుందని చెప్తున్నారు.

ఇంతకు ముందు గౌరవ సభ్యులు ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ కోతుల గురించి చెప్పారు. నేను కూడా చిన్నప్పుడు పల్లెటూరులో ఉన్నప్పుడు ఒక మనిషి చేతిలో కట్టె పట్టుకుని కోతిని తీసుకువచ్చి ఇంటి ముందు ఆడించేవాడు. మేము ఎంతో అబ్బురంగా కోతి ఆట చూసి ఎంతో ఆనంద పడేవాళ్లము. అప్పుడు అటువంటి అబ్బురమైన సందర్భాలు ఉండేవి. అలాంటిది ఇప్పుడు భయానకంగా మారిపోయింది. చిన్న పిల్లల తల వెంట్రుకల నుండి కోతులు పేలు తీసేవి. కాని ఈరోజు పెంకులు కూడా లేకుండా చేస్తున్న కోతులను చూస్తున్నాము. దీనికంతటికీ కారణం గత 70 సంవత్సరాలుగా పాలించిన సమైఖ్య పాలకులు, వారి నిర్లక్ష్యమని తెలుపుతున్నాను. పదవిలోకి వచ్చిన 6నెలల తరువాత ముందు చూపుతో, దూరదృష్టితో ఏ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందో ఆ కార్యక్రమాన్ని చూస్తుంటే ఆనాటి భారత రాజ్యాంగ నిర్మాత అయిన డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ 18గంటల పైబడి చదివితే ఈనాడు తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 18గంటలు పైబడి పని చేస్తున్న శ్రామికుడని మనవి చేస్తున్నాను. ప్రజల్లో చైతన్యం కలిగించి 230కోట్ల మొక్కల్ని ఖచ్చితంగా నాటే విధంగా చేయాలనే సంకల్పంతో అందరినీ నిర్దేశించి ఫీల్డ్‌లకు పంపించడం జరిగింది. దీనిని స్ఫూర్తిగా తీసుకుని ఈ హరితహారం కేసీఆర్‌గారి మానస పుత్రిక అని భావించి ఇక్కడ ఉన్న మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.లు మరియు ఎమ్.పి.లు, ఎమ్.ఎల్.సి.లు అందరూ తమ తమ నియోజక వర్గాల్లో తిరిగి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. ఈరోజు ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నాకు మొక్కలు కావాలి, నాకు స్టెమ్స్ కావాలి, నా పొలం గట్టు మీద స్టెమ్స్ పెట్టుకుంటాను అని ఎమ్.డి.ఓ., ఎమ్.ఆర్.ఓ.లకు వినతులు ఇచ్చి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటుతామనే పరిస్థితి వచ్చింది. ఇంక కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా ఈ సభలో ఉంటే చాలా బాగుండేది. ఏది జరిగినా సిద్దిపేటలోనేనా అని ప్రతిపక్ష నాయకులు ఈ సమావేశాల్లో అంటూ ఉండడం నేను చూస్తున్నాను. యస్, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి వ్యక్తి సిద్దిపేట నేలను ముద్దాడాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. సిద్దిపేట నర్సరీలో మొలచిన మొక్క చెట్టు వలె పెరిగి యావత్ తెలంగాణకు నీడను ఇచ్చే వృక్షం. ఈ కార్యక్రమం వలన తెలంగాణ సుభిక్షంగా ఉండబోతుందని, కేసీఆర్ గారి శ్రమే దీనికి నిదర్శనమని తెలియజేస్తూ, ఇంత సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

2.00 మ. **శ్రీ జి.కిషన్ రెడ్డి:-** అధ్యక్షా, భారతీయ సమాజంలో ప్రకృతిని ఆరాధించి, పూజించే సాంప్రదాయం మన సంస్కృతిలో ఉంది. చెట్టు, పుట్ట, గుట్ట, రాయి వంటి వాటిని మనం ఆరాధిస్తాము. పాముకు పాలు పోస్తాము, చీమకు చెక్కర పెట్టేటటువంటి గొప్ప ఆలోచన మనదేశంలోనే కనిపిస్తుంది. నదులను పూజిస్తాము కనుకనే గోదావరి పుష్కరాలు, కృష్ణా పుష్కరాలు వంటివి చేస్తూ ప్రకృతిని ఆరాధించేటటువంటి గొప్ప సాంప్రదాయం మనవద్ద ఉందని తెలియజేస్తున్నాను. మన దేశంలో ఇన్ని వేల ఎకరాల అటవీ భూమి ఉన్నప్పటికీ, వ్యవసాయ ఆధారితమైన పండగలకి, పబ్బాలకి, పండ్లను కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన దౌర్భాగ్యకరమైన పరిస్థితి వచ్చిందని మనవి చేస్తున్నాను. కనుక మనమందరం ఈ విషయాలపై ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ ట్రీప్లాన్‌టేషన్‌కి సంబంధించి ఇప్పటికి ప్లానింగ్‌లోనే ఉన్నాము, దానిని పూర్తి స్థాయిలో ఇంప్లిమెంట్ చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయాల్సిన అవసర ఉంది. కనుక అటవీ సంపదను పెంచే దిశలో గిరిజనుల హక్కులకు భంగం కలుగకుండా, వీరికి ఉపాధి కల్పించే దిశగా ఈ కార్యాచరణ ప్రణాళిక వుండవలసిన అవసరం ఉంది. కనుక అటవీశాఖ సెల్ఫ్ సఫిషియంట్ డిపార్ట్‌మెంట్‌గా

నిర్మాణం కావల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. మెడిసిన్ ప్లాంటేషన్ కాని, పండ్లు కాని, తేనె కాని, ఇతరత్రా అంశాల్లో గిరిజనులకు ఉపాధి కల్పించడంలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సెల్ఫ్ సఫిషియంట్‌గా ఉండే విధంగా నిర్మాణం చేసుకోవలసిన అవసరం ఉంది. కనుక ఈ హరితహారంలో ఇటువంటి కార్యాచరణలు రూపొందించవలసిన అవసరం ఉంది. లక్షల మందికి ఈ అటవీ శాఖ ద్వారా ఉపాధి దొరికే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. నేషనల్ హైవేస్ రోడ్లకు ఇరువైపుల చెట్లు నాటించాలని, అదే విధంగా అక్కడ గల ఎన్‌జీఓలకు ఉపాధి కల్పించే విధంగా చెట్లు పెంచే విధంగా బాధ్యత ఇవ్వబోతున్నారని ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం కూడా నిధులను ఖర్చు పెడుతుందని, తెలంగాణ ప్రభుత్వం కూడా కొన్ని అంశాలను తీసుకుని జనరల్ యూత్‌కి ఉపాధి కల్పిద్దామని తుమ్మల నాగేశ్వర రావు గారికి, నితిన్ గడ్కరీ గారు తెలిపారు. ఈ విధంగా చేస్తే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ జనరేట్ చేయడానికి, సెల్ఫ్ సఫిషియంట్‌గా వీరిని హరితహారంలో భాగస్వాములను చేయడానికి, ప్రకృతిని పరిరక్షించుకోవడానికి వీటన్నిటిని చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా మూడు రకాలుగా కార్యాచరణ రూపొందించుకోవాలి. అర్బన్ ఏరియా హైదరాబాదులో ట్రీప్లాంటేషన్ చేస్తే చెట్లు ఉండడం లేదు, కనుక చెట్లకు ట్రీ గార్డ్స్‌ను ఏర్పాటు చేయాలి. రూరల్ ఏరియాల్లో చెట్లకు ఫెన్సింగ్ ఉండాలి. ఫారెస్ట్ ఏరియాలో చెట్లను నాటితే చాలు. ఇన్ని వేల చెట్లను నాటితే కాదు, వాటిని పరిరక్షించవలసిన అవసరం ప్రభుత్వ బాధ్యతే కాదు, సమాజం యొక్క బాధ్యత కూడా అని మనవి చేస్తున్నాను. నీటి సమస్య కారణంగా గతంలో హైదరాబాద్ పార్కుల్లో చెట్లు ఎండిపోతున్నాయి. ఈ విషయాలపై అధికారులు ప్లాన్ చేసి ప్రజలను భాగస్వాములను చేయవలసిన అవసరం ఉంది. రెండు మూడు రోజుల ముందు టీచర్స్‌కి, స్కూలు పిల్లలకు, ప్రజలకు ఈ విషయాలను తెలియజేసే విధంగా కాకుండా, మూడు, నాలుగు నెలల మునుపే ప్రజలను, సమాజాన్ని ఏ రకంగా భాగస్వాములను చేయాలనే విషయాలపై ఆలోచన చేయాలి. ఈ రకంగా జరిగితేనే హరితహారం విజయవంతమవుతుంది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, చెవెళ్ల నియోజక వర్గాల్లో వర్షపాతం అతి తక్కువగా ఉన్నందున, పశువులకు, పక్షులకు కూడా నీరు, గడ్డి లభించని దుస్థితి. వెయ్యి ఫీట్ల అడుగుల గొయ్యి తీసి బోర్లు వేసినా కూడా ఫ్లోరైడ్ కలిసిన విషపు నీరు వస్తున్నాయి తప్ప నీళ్లు లేవు. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మరింత ఎక్కువగా హరితహారం కార్యక్రమంపై దృష్టిపెట్టి, అమలు చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించవలసిన అవసరం ఉంది. కనుక ఈ విషయంలో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. నేను ఢిల్లీలో ఉన్నప్పుడు, ప్రజలు ఫోన్ చేసి మా ప్రాంతంలో కోతుల బెడద ఉంది, మీరు ఏమి చేస్తున్నారని అడుగుతున్నారు. నల్లకుంటలో మా పార్టీ సీనియర్ నాయకుడు ప్రొఫెసర్ శేషగిరిరావు గారిని కోతులు గాయపరిస్తే, వారం రోజులు ఆసుపత్రి పాలయ్యి, ట్రీట్‌మెంట్ చేయించుకున్నారు. డబ్బులు కూడా ఖర్చయ్యాయి. "వానలు వాపస్ రావాలి, కోతులు వాపస్ పోవాలి" అని ముఖ్యమంత్రి గారన్నారు. ఎం.ఎల్.ఏ.లు కోతులను రక్షించేటటువంటి కార్యక్రమాలను కూడా చేయమని ప్రజలు చెబుతున్నారు. గతంలో కోతులకు ఇన్‌జెక్షన్ ఇచ్చి స్పృహ తప్పి పడిపోయినప్పుడు తీసుకువెళ్లేవారు. కాని ప్రస్తుతం వల వేసి పట్టుకొని, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు, వాటిని ఎక్కడ వదలాలో తెలిపితే, అదిలాబాద్‌లోనో, ఫారెస్ట్‌లో వదలమంటే అక్కడ జి.హెచ్.ఎమ్.సి. వారు వదులుతున్నారు. అర్బన్ ఏరియాల్లో కోతులను పట్టుకోవడం పెద్ద కార్యాచరణ ప్రణాళికని తెలియజేస్తున్నాను. హరితహారం కార్యక్రమం విజయవంతమైతే ఈ సమస్య నుంచి కూడా బయట పడగలుగుతామని తెలియజేస్తున్నాను. రెండు వందల గజాల ఇళ్ల నిర్మాణం చేపట్టే ఇంటిలో విధిగా చెట్లు పెట్టే విధంగా కార్యాచరణ రూపొందించాలి. చింత, వేప చెట్లను ఫారెస్ట్‌ల్లో కొట్టుక్కునే అవకాశాన్ని 10 సంవత్సరాల వరకు బ్యాన్ చేయాలని పెట్టాలని కోరుతున్నాను. 10వ తరగతి నుంచి ఇంటర్‌మీడియట్‌కి వచ్చేలోపు విద్యార్థులు ఎన్ని చెట్లను నాటి, పెంచారనే విషయాలపై విద్యార్థుల మార్కుల విషయంలో ప్రోత్సాహకాలు కల్పించే విధంగా, ప్రభుత్వ ఫారెస్ట్ అధికారులు వారి ఆఫీసు ప్రాంగణాల్లో చెట్లు నాటితే ప్రోత్సాహకాలు కల్పించే విధంగా, ఇళ్ల ప్రాంగణంలో చెట్లు నాటితే వారికి ట్యాక్స్ విషయంలో ప్రోత్సాహకాలు కల్పించే విధంగా, రైతులు చెట్లు నాటితే ప్రోత్సాహకాలు కల్పించే విధంగా, ఫారెస్ట్ ఏరియాలో కాకుండా జనావాసాలు ఉన్న వద్ద చెట్లు నాటితే ఏ రకమైన ప్రోత్సాహకాలు అందచేస్తారనే విషయాలపై ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. హరితహారం బడ్జెట్ ఎంత? ప్రభుత్వ ఖర్చుతో చెట్లను నాటుతున్నప్పుడు, వాటిని రక్షించలేకపోతున్నామని తెలియజేస్తున్నాను. కనుక గ్రీన్ ప్లాన్‌టేషన్‌కి, చెట్లను ప్రొటెక్ట్ చేసేందుకు, చెట్లను పెంచేవారికి కల్పించే ప్రోత్సాహాలకు బడ్జెట్ ప్లానింగ్ చేసినట్లైతే బాగుంటుందని నా ఉద్దేశమని తెలియజేస్తున్నాను.

**2.10 ము.** వాస్తవంగా మనం ఎన్ని చెట్లు పెంచాలనే ప్లానింగ్‌లో ఉన్నాము. దీని ఇంప్లిమెంటేషన్ ఇంకా విజయవంతంగా చేయాలంటే మొత్తం సమాజం భాగస్వాములు కావాలి. ప్రభుత్వాధికారులతో, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో కాదు. రెండు మూడు

రోజుల ముందు హరితహారం వస్తుంది. చెట్లు పెడదాం రండి అంటే వస్తున్నారు. కానీ, ప్లానింగ్‌లోనే కాలనీ సంఘాలను, బస్తీ సంఘాలను, టీచర్లను, విద్యార్థులను, యూనివర్శిటీలను భాగస్వామ్యం చేయాలి. గిరిజన ప్రజలను చైతన్యం చేయాలి. మెడిసన్ ప్లాంటుకు చాలా ప్రాధాన్యత పెరిగింది. ఎందుకంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఎకనామికల్‌గా సెల్ఫ్ సఫీషియంట్ కావాలంటే మెడిసన్ ప్లాంటేషన్ చేసినట్లయితే చాలా పెద్ద ఎత్తున మన ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు ఆదాయం వస్తుంది. ఇతర దేశాలల్లో మెడిసన్ ప్లాంట్‌కు చాలా ప్రాధాన్యత ఉన్నది. ఆ విషయంలో కూడా ఆలోచన చేసి కొంత ఏరియాను కేటాయించి మెడిసన్ ప్లాంట్ పెట్టినట్లయితే, దాన్ని రానున్న రోజుల్లో ఈ హరితహారానికి ఉపయోగించుకోవచ్చునని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ రోజు పెట్రోలియం ఉత్పత్తులు, విద్యుత్, నీరు వీటిని ఈ ప్రచారంలో భాగస్వాములను చేయాలి. అడవులను రక్షించుకోవాలి. పెట్రోలియం ఉత్పత్తులు తక్కువగా ఖర్చు పెట్టుకోవాలి. విద్యుత్‌ను అవసరమున్నంత వాడుకోవాలి. నీరు తక్కువగా వాడాలి. ఈ రకంగా పొదుపుగా వాడితేనే మనం ఆశిస్తున్నటువంటి సమాజం నిర్మాణం అవుతుంది. మానవులు ఆశావాదులు, ఇష్టారాజ్యంగా అడవులను నరుకుతున్నారు. పెట్రోలును ఎక్కువగా వాడుతున్నాము. విద్యుత్ ఏరకంగా వస్తుంది, నీరు కానీ బొగ్గు నుంచి వస్తుంది. బొగ్గు ఎక్కడ నుంచి వస్తుంది. ప్రకృతి నుంచి వస్తుంది. కాబట్టి ఇటువంటి అనేక విషయాలల్లో ప్రజలను చైతన్యపరచే కార్యక్రమాలను కూడా ఈ హరితహారంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉంది. హరితహారం అంటే చెట్లు పెట్టడం కాదు, హరితహారం అంటే ఒక ఉద్యమంగా రావాలి. ఈ ఉద్యమంలో ప్రకృతి రక్షించేటువంటి కార్యాచరణ ప్రణాళిక ప్రభుత్వం రూపొందించి అన్ని వర్గాలను భాగస్వాములను చేయవలసినదిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ రసమయి బాలకిషన్ (మానకొండూరు):-** అధ్యక్షా, ఆకుపచ్చని దండ, తెలంగాణకు మెడ నిండా, కోటిమొక్కలు నాటి వేయరా, తెలంగాణకు పూలదండ అన్నటువంటి ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భంగా వందనాలు. సిద్ధిపేటలో హరితహారం అనే కార్యక్రమాన్ని చేపట్టి తెలంగాణ రాష్ట్రానికి అంతటికి కూడా హరిత హార యజ్ఞాన్ని మొదలుపెట్టినటువంటి ముఖ్యమంత్రిగారి సంకల్పంలో నేను భాగస్వామిని కావడమనేది నాకు దక్కినటువంటి అదృష్టంగా నేను భావించుకుంటున్నాను. ఎందుకంటే నాకు జన్మనిచ్చింది నా కన్న తల్లి. ఆ కన్న తల్లికి ప్రాణ వాయువు పోసింది చెట్టుతల్లి. ఈ చెట్టు తల్లిని బ్రతికించుకుంటేనే కన్న తల్లిని బ్రతికించుకోగలిగేది. చెట్టు తల్లిని సేవ చేసుకోవడమంటే కన్న తల్లికి సేవ చేసుకున్నట్లు మేము భావించుకుంటున్నాము. జీవకోటికి ఆక్సిజన్‌ను ఇచ్చినటువంటి చెట్టు గురించి ఈ రోజు అసెంబ్లీలో చర్చించాల్సినటువంటి అవసరం ఎందుకు వచ్చిందనే దాని మీద కూడా మనం ఒక్కసారి నెమరు వేసుకోవలసిన అవసరాలు కూడా మనకు ఉన్నాయి. చెట్టు అంటే ఊళ్లల్లో చిరునామగా ఉండేది. మా ఊళ్లో ఒక ఆయనను అందరు చింత చెట్టు రాజయ్య అనే వారు. అంటే చెట్లు గ్రామాలల్లో మనుషులకు చిరునామాలుగా ఉండేవి. ఇది ఒక్కరోజు జరిగినటువంటి విధ్వంసం కాదు. సమైక్యాంధ్రవారు తెలంగాణలోని నీళ్లు, నిధులు దోచుకొని పోయినట్లుగానే, ఇక్కడ ప్రకృతి విధ్వంసం జరిగిందనే అంశాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. నిన్న ఒక పేపరు చూశాను, ఆ పేపరులో జనారణ్యంలోకి చిరుత పులి అని ఉన్నది. జనారణ్యంలోకి ఎలుగుబంటి, కోతులు వస్తున్నాయని ఉన్నది. అసలు వనారణ్యాలన్నీ పోయినప్పుడు అడవిలో బ్రతుకవలసినటువంటి పులి ఇవాళ జనాల్లోకి రావడాన్ని మనం ఒక్కసారి నెమరు వేసుకోవలసిన అవసరం ఉన్నది. ఒకప్పుడు అడవులతో, మరొక వైపు జీవనదులతో, తులతూగినటువంటి తెలంగాణ రాష్ట్రం. ఈ రోజు చెట్ల పెంపకం మీద లఘు చర్చలో ప్రసంగించడానికి కొంత ఇబ్బందిగా ఉన్నా కొన్ని విషయాలను మీ ముందు నేను గుర్తు చేసుకుంటున్నాను. ఇందాక ముఖ్యమంత్రిగారు తన ప్రసంగంలో ఒక చిన్న విషయాన్ని మన ముందు పెట్టాడు. వానలు వాపస్ రావాలి, కోతులు అడవులకు పోవాలి. ఈ కోతులు, అడవులు అనే విషయాన్ని కూడా నేను ముఖ్యమంత్రిగారి దగ్గర ఉన్నప్పుడు పాటలు గురించి చర్చ వచ్చినప్పుడు నేను ఒక చిన్న అంశాన్ని ప్రస్థావించాను. మాది మానకొండూర్ నియోజకవర్గం పార్లపల్లి నేను కొత్తగా ఎం.ఎల్.ఎ. అయినప్పుడు ఊరిలోకి పోయాను. ఆ ఊరి ప్రజలందరూ దరఖాస్తులు తీసుకొని వచ్చి నాకు ఇచ్చారు. రోడ్లు వేయమంటారో, లేకుంటే చెరువులు తెమ్మంటారో అని నేను అనుకున్నాను. ఎవరి దరఖాస్తులను చూసినా కోతులు పట్టించగలరని ఉంది. నేను పాటలు పాడటం నేర్చుకున్నాను కానీ, కోతులు పట్టుకోవడం నేర్చుకోలేదని అనుకున్నాను. మోహమాటానికి సరే పట్టిద్దామని చెప్పాము. అలాగే కొంత దూరం పోగానే కోతులు మనుషులల్లో తిరిగి మనుషుల భాష కోతులకు కూడా వచ్చేసింది. కొంత దూరం పోగానే కోతులు నా దగ్గరకు వచ్చాయి. అందులో ఒక పెద్ద కోతి వచ్చి ఎం.ఎల్.ఎ. సార్ మమ్మల్ని పట్టిస్తావా అని అడిగింది, నేను గ్యారంటీగా పట్టిస్తానని చెప్పాను. ఎందుకు పట్టిస్తావని పెద్దకోతి లేచి అడిగింది. ఎందుకు పట్టించవద్దు అని అడిగాను.

మా ఊరిలోకి వచ్చి మా గిన్నెల్లో ఉన్న అన్నం తింటే నేను పట్టించవద్దా అని అన్నాను. చెట్ల మీద బ్రతికేవాడిని, పండ్లు తినే వాడిని పచ్చని ఆకులను చూసుకొని బ్రతికేవాడిని, ఈ చెట్టు నుంచి ఆ చెట్టుకు ఉయ్యాలను ఊగుతుండేవాళ్లము. అలా చెట్లలో బ్రతికినటువంటి మేము ఈ ఇండ్ల దగ్గరకు వచ్చి ఎంగిలి మెతుకులు తినే పరిస్థితి మాకు ఎందుకు వచ్చింది సార్ అని ఆ పెద్దకోతి అన్నది. మా ఇండ్లు మాకు కట్టించమని ఆ రోజు కోతులు అడిగాయి. ఈ మాట మా సార్‌కి చెప్పగానే వెంటనే ముఖ్యమంత్రిగారు అన్న మాట వానలు వాపస్ రావాలి, కోతులు అడవులకు పోవాలని చెప్పారు. నేను ఒక పాట కూడా పాడడం జరిగింది. అడవిని నమ్ముకొని బ్రతికినటువంటి ముదిరాజులు కావచ్చు. అడవి సంపద మీదనే జీవనాధారం కొనసాగించినటువంటి అనేక మంది మనుషులు ఇతర పనులకు వెళ్లవలసిన పరిస్థితి వచ్చింది. హరిత హారం అనేది మనుషులతోనే సాధ్యమైనది కాదు. ఒకప్పుడు పక్షి రాగి చెట్టు మీద వేప కొమ్మ వేస్తే వేప చెటు మొలిచేది. తాటి చెట్టు మీద మర్రి చెట్టు మొలిచేది. అలాంటి అరణ్యాన్ని, అలాంటి ఆకుపచ్చదనాన్ని మనం కోరుకుందాము. నేను 5వ తరగతి పుస్తకంలో చదువుకున్నాను. క్రీస్తు పూర్వం అశోకుడు చెట్లు నాటించెను. నేను అయితే చూడలేదు. 12వ శతాబ్ధంలో కాకతీయ రాజులు చెరువులు త్రవ్వించెను. నేను చూడలేదు. కానీ, నా కళ్లముందు మాత్రం కల్వకుంట్ల చంద్రశేఖరుడు చెట్లు నాటించాడు, చెరువులు త్రవ్వించారన్న సత్యాన్ని కళ్లముందు చూస్తున్నాము కాబట్టి ముఖ్యమంత్రిగారి సంకల్పానికి మేమంతా కార్యదీక్షులై పని చేస్తామని మరొక్కసారి ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

**శ్రీ కె. చంద్రశేఖర రావు:–** అధ్యక్షా, ఈ మంచి కార్యక్రమం మీద మిత్రులు ఖైరతాబాద్ శాసనసభ్యులు రామచంద్రారెడ్డిగారు ప్రారంభించిన చర్చలో, జాఫర్ హుస్సేన్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిగారు, హనుమంత్‌షిండే గారు, జుక్కాల ఎం.ఎల్.ఎ.గారు, మిత్రులు కిషన్ రెడ్డిగారు, రసమయి బాలకిషన్ గారు పాల్గొన్నారు. వారందరికి నా ధన్యవాదాలు. తమరు కూడా నాకు ఒక సూచన చేశారు. స్లిప్ పంపించారు. శాసనసభ్యులు ఏ నియోజకవర్గంలో ఎన్ని మొక్కలు నాటించారో ఆ సమాచారాన్ని ఇవ్వమని చెప్పారు. తమరి ఆదేశం పాటించి తప్పకుండా ఈ సభ ముగిసే లోపే ఎం.ఎల్.ఎ.లందరికి కూడా వారి నియోజకవర్గంలో ఉండే నర్సరీలు, జరిగిన ప్లాంటేషన్ వివరాలు అన్నీ కూడా ప్రతి యొక్క శాసనసభ్యునికి అందజేస్తాము. రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ, మున్సిపాలిటీలల్లో, గ్రామపంచాయతీలల్లో దీన్ని తప్పని సరి చేయాలని చెప్పారు. ఇది చాలా ఉత్తమమైన సలహా. గతంలో మంచి ఫలితాలను ఇచ్చింది. మనము ఒక బాధ్యత గల ప్రజాప్రతినిధులుగా ఈ రాష్ట్రానికి అత్యున్నతమైన ప్రజాస్వామ్య సార్వభౌమ వేదిక ఈ శాసనసభ. అందరి కంటే ఎక్కువ బాధ్యత మనపై ఉన్నది. నా ప్రార్థన తమరికి అంగీకారం అయితే ఈ శాసనసభ సమావేశాలు ముగిసే లోపు తమరి ఆధ్వర్యంలో తమరి ఛేంబర్‌లోనే అఖిల పక్షసమావేశాన్ని పిలిచి దీని మీద సూచనలు తీసుకుందాము. కిషన్ రెడ్డిగారు చాలా మంచి సూచనలు చేశారు.

2.20 ని.

ఒక మాటలో చెప్పాలంటే ఎన్నో చర్చలు చేసి ఎన్నో అవస్థలు పడి భవిష్యత్ తరాలకు, మన పిల్లలకు బ్రతకగలిగే పరిస్థితులు కల్పించి ఎంత ఆస్తి ఇచ్చినా వారు అనుభవిస్తారు. బ్రతకలేని పరిస్థితులు కల్పించి ఎంత ఆస్తి ఇచ్చినా అది నిరుపయోగమే అవుతుంది. ఎందుకూ ఉపయోగపడదు. ఎవరికీ పనికి రాదు. మన ముందున్న పెద్దలు శాస్త్రజ్ఞులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎన్నో ప్రయోగాలు చేసి, ప్రాణాలకు తెగించి, కొందరు ప్రాణాలు కోల్పోయి అందించిన ఆధునిక సమాజాన్ని మన తరం అనుభవిస్తున్నాము. కెమికల్ టెస్ట్ చేస్తూ ఒకతను చనిపోయాడు. మనం కూడా ఇతరుల కోసం ఏమీ చేయలేనిదే బ్రతకలేము. మనం భవిష్యత్ తరాల కోసం ఏమి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము, కల్చర్ గాని, సంస్కృతి గాని, ఆస్తి గాని, మంచి గాని, చెడు గాని ఏవిధంగా వారికి అందిస్తామన్నదే ముఖ్యం. నిన్న ఇచ్చిన నోట్‌లో కూడా చెప్పాను. భూమి ఆవిర్భావం అయినప్పుడు రెండే రెండు ఉన్నాయి, అవి ఒకటి నీళ్లు, రెండు చెట్లు. ఈ నగరాలు, పట్టణాలు, కాంక్రీట్ బిల్డింగ్‌లు ఏవీ లేవు. ఆ ఉన్న కొద్దిమంది ఆ అడవిలోనే బ్రతికే వారు. జంతువులతో పాటు సహవాసం చేసేవారు. నీళ్లు, సముద్రం, అడవి తప్ప ఇంకొకటి లేదు. మనిషి క్రమంగా తన జీవితాన్ని విస్తరించు కోవడం కోసం క్రమ క్రమంగా వాటిని నరుక్కుంటూ బ్రతుకునే నరుక్కొనే పరిస్థితిని ఈరోజు తెచ్చుకున్నాడు. ఈ విషయానికి సంబంధించి 163 దేశాల ప్రతినిధులు, ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు అంతా కలిసి ఫ్రాన్స్‌లో సుదీర్ఘ చర్చ జరిపి ముంచుకొస్తున్న పర్యావరణ ముప్పును, కాలుష్య ముప్పును, వాతావరణ ముప్పును అధిగమించి భవిష్యత్ తరాలను ఎలా బ్రతికించాలని విపరీతమైన సమాలోచన చేశారు.

చెట్లు నరకడం ఒకవైపు జరుగుతోంది. నవీన జీవితావసరాల్లో ఇప్పుడున్న విద్యుత్‌చ్ఛక్తి ఉపయోగం ఒకప్పుడు లేదు. దాని వల్ల కూడా అనేక రకాల రేడియేషన్‌లు వస్తున్నాయి. సెల్‌ఫోన్ వాడుతున్నాము దాని వల్ల కొంత రేడియేషన్ వస్తోంది ఇవన్నీ కలిసి

నానాటికీ చెట్లు తరిగి పోవడంతో పచ్చదనం పోతోంది. రేడియేషన్ పెరగడం వల్ల ఓజోన్ పొర దెబ్బ తినడం తద్వారా జీవితమే ప్రమాదంలో పడిపోయే పరిస్థితి వచ్చింది. చైనా బీజింగ్‌లో సైనిక కవాతు నిర్వహించాలని అనుకున్నప్పుడు పొల్యూషన్ ఎక్కువైపోయి కష్టమవుతుందంటే, వెంటనే అడవుల్లోకి వెళ్లి కొన్ని వేల ట్యాంకర్లలోకి ఫ్రెష్ గాలిని నింపి తెచ్చి బీజింగ్ పట్టణంలో వదిలారు. ఇది వింటే మనకు కూడా బాధ కలుగుతుంది. పొద్దున్నే లేచి ఇందిరా పార్క్ దగ్గరకు వెళితే అక్కడ లాఫింగ్ సెంటర్లుంటాయి. లాఫింగ్ మంచి వ్యాయామం. ఆక్సిజన్ పీల్చుకోవడానికి కూడా సెంటర్లు తయారయ్యాయి. ఆక్సిజన్ పీల్చుకోవడానికి ఇంత డబ్బు కడితే ఫ్రెష్ ఆక్సిజన్ వస్తుంది. చివరకు మనం ఎటు వెళుతున్నాము. మన జీవితాలను మనమే ధ్వంసం చేసుకొని చాలా పెద్ద అవస్థలను కొని తెచ్చుకుంటున్నాము. రేపు భవిష్యత్‌లో మన పిల్లలకు ఎంత ఆస్తి సంపాదించి ఇచ్చినా ఉపయోగం లేదు. బ్రతకలేని పరిస్థితులను సృష్టించి ఇంత ఆస్తి ఇచ్చాము గొప్పగా బ్రతకమంటే బ్రతికే పరిస్థితి లేదు. భవిష్యత్ తరాలకు వారు బ్రతకగలిగే విధంగా పరిస్థితులను కల్పించి వారికి అప్పగించడమే మన ప్రధాన బాధ్యత.

గౌరవ సభ్యులకు నేను చేతులెత్తి దండం పెట్టి చెబుతున్నాను. ప్రజా ప్రతినిధులకు నేల విడిచి సాము చేయడం అలవాటు అయి పోయింది. ఒక సర్పంచ్ అనుకుంటే ఖచ్చితంగా వారి ఊర్లో చెట్లు పెంపకాన్ని చేయగలుగుతాడు. సర్పంచ్ ప్లెడ్జి తీసుకొని ఆ గ్రామ పంచాయితీ మెంబర్లు, ఎమ్.పి.టి.సి. సభ్యుడు నా ఊరు పచ్చగా ఉండాలని అనుకుంటే ఒక ముఖ్యమంత్రిగా నేను చేసే దాని కన్నా ఆయన ఎక్కువ చేయగలుగుతాడు. గతంలో ఇలాంటి అవకాశం లేదు, కానీ ఈ రోజు ఉంది. సర్పంచ్‌గారు మొక్కలను ఎక్కడికి చేర్చమంటే అక్కడకు ప్రభుత్వం మొక్కలను చేరుస్తుంది. రామచంద్రా రెడ్డి గారు ఫల వృక్షాలను వేయాలని చెప్పి, వారు 32 లక్షల ఫల వృక్షాలను కూడా ఇచ్చారు. ప్రారంభంలో ప్రజలు ఏమి డిమాండ్ చేస్తారని కొంచెం గందరగోళం ఉండేది ఇప్పుడు ఎన్యూమరేట్ చేశాము. అటవీ శాఖ సిబ్బందిని పెంచాము, జిల్లా కలెక్టర్లకు చెప్పి ఎన్యూమరేట్ చేసి ఏ గ్రామంలో ప్రజలు ఏమి కోరుతున్నారో తెలుసుకుంటున్నాము. ఈసారి 8 కోట్ల చిల్లర టేకు మొక్కలను ఇచ్చాము. ప్రజల కోరిక మేరకు నర్సరీలలో 15 కోట్ల టేకు మొక్కలను పెంచుతున్నాము. వచ్చే సీజన్‌లో 15 కోట్ల టేకు చెట్లను రైతులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ విషయంలో సర్పంచుల అధ్యక్షుడిగా జోగు రామన్న గారు నిర్ణయం తీసుకోవాలి, ఎందుకంటే వారు గ్రామ పంచాయితీ నుంచి వచ్చిన వ్యక్తి జెడ్.పి.టి.సి.గా పని చేశారు. అనుభవమున్న వ్యక్తి, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి. వారు గౌరవ సర్పంచుల అధ్యక్షులుగా హరిత కమిటీలు కూడా వేశారు.

మొక్కలను పెంచే వారికి ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా చూడాలి. ఒక స్కూల్ విద్యార్థి పెంచుతుంటే ప్రతి నెల ఒక మొక్కకు రూ.5 ప్రోత్సాహం ఇస్తున్నాము. ఇది ప్రారంభము. ఈ సబ్జెక్టు మీద అఖిల పక్షనాయకుల సమావేశాన్ని తమరు ఏర్పాటు చేసి వారి సూచనలను వ్రాత పూర్వకంగా తీసుకుంటే అవి ఇన్‌టైం అధికారులకు ఉపయోగపడతాయన్న ఉద్దేశం నాకు కూడా ఉంది. దయచేసి ఒక సమావేశాన్ని తమరు ఈ సభ ముగిసే లోపే పెడితే ఉపయుక్తంగా ఉంటుంది. అన్ని పార్టీల సూచనలు తీసుకొని అధికారులకు ఇస్తే దాన్ని ఆచరించడం కూడా చాలా సులభంగా ఉంటుంది. గౌరవ శాసనసభ్యులకు నా మనవి మీరు మీ నియోజక వర్గంలో అనేక పర్యటనలు చేస్తారు, మీ షెడ్యూల్లో నర్సరీలను కూడా సందర్శించే విధంగా దయచేసి షెడ్యూల్ పెట్టుకోండి. My humble request to all the Members of this House is this. దయచేసి నర్సరీలను సందర్శించండి. అటవీ అధికారులు పని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. దాదాపు 70, 80 మంది ఐ.ఎఫ్.ఎస్ ఆఫీసర్లు మనకున్నారు. 65 మంది ఆల్ ఇండియా అధికారులు, ఇండియన్ ఫారెస్ట్రీ పాస్ అయిన వారు మనకు అందుబాటులో ఉన్నారు. పి.సి.సీ.ఎఫ్ గారు మంచి కమిట్‌మెంట్ ఉన్న వారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోదాతో సీనియర్ సెక్రటరీ మీనా గారు కూడా ఈ కార్యక్రమానికి సెక్రటరీగా ఉన్నారు. అనుభవమున్న వ్యక్తి మంత్రిగా ఉన్నారు. ఇది ఒక పి.సి.సీ.ఎఫ్, సెక్రటరీతోనో, మంత్రిగారి తోనో, లేదా ఒక డిపార్ట్‌మెంట్‌తోనో కాదు. Kishan Reddy garu has rightly said. ముఖ్యమంత్రి గారు వస్తున్నారని అప్పటికప్పుడు ఒక మొక్క పెట్టి ఫోటో దిగడం, ఎం.ఎల్.ఎ. వస్తున్నాడని, మంత్రి గారు వస్తున్నారని ఒక మొక్క పెట్టి ఫోటో దిగడం ఇప్పటి వరకు ఇలా జరిగింది. ఫోటో కోసం పెట్టే మొక్కలు పనికి రావు. ఇది సామాజిక ఉద్యమంలా ముందుకు వెళ్లాలి. సమాజం ఏమి కోల్పోయిందో అది చేసే అవసరం ఉంది.

శాసనసభ్యులు ప్రమోట్ చేస్తే కచ్చితంగా మంచి జరుగుతుంది. దానికి మంచి ఉదాహరణ పెద్దపల్లి ఎం.ఎల్.ఎ. మనోహర్ రెడ్డి గారు. వారి నియోజక వర్గానికి ఉత్తమ నియోజక వర్గం అవార్డు కూడా వచ్చింది. ఎం.ఎల్.ఏ.లందరి తరపున, శాసనసభ తరపున వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. మనోహర్ రెడ్డి గారు తన సొంత డబ్బులతో ఆ నియోజక వర్గంలోని రైతులు కోరిన పండ్ల మొక్కలను

తెప్పించారు. మన రాష్ట్రం నుంచే కాకుండా కడెం, ఆంధ్ర రాష్ట్రాల నుంచి, నర్సరీల నుంచి కూడా ఫ్రూట్ బ్రీడింగ్ మొక్కలను వారి సొంత ఖర్చుతో తెప్పించారు. నేను వెళితే నాతో కూడా కొంత డిస్ట్రిబ్యూట్ చేయించారు. కిషన్ రెడ్డి గారు కొన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర జిల్లా స్థాయిలో 38 మందికి అవార్డ్ కూడా ఇవ్వడం జరిగింది. వ్యక్తిగత అవార్డు లక్ష రూపాయలు, బెస్ట్ సంస్థకు అది ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ హాస్పటల్ ఏదైనా గాని ఆ సంస్థ మంచిగా చేస్తే రూ.2 లక్షల వరకు అవార్డు ఉంటుంది. రామచంద్రారెడ్డి గారు మీరు చెప్పినట్లుగా ప్రోత్సాహకాలు ఇస్తున్నాము కాబట్టే వచ్చే సంవత్సరం ఖైరతాబాద్ నియోజకవర్గంలో కనీసం నాలుగైదు సంస్థలకు అవార్డులు రావాలని కోరుకుంటున్నాను. స్థానిక సంస్థలు, బెస్ట్ మండలం, బెస్ట్ గ్రామ పంచాయితీ, బెస్ట్ జిల్లా పరిషత్తులకు కూడా రూ.2 లక్షలు ఉంటుంది.

బెస్ట్ నియోజక వర్గంగా పెద్దపల్లి సెలక్ట్ అయింది. దానికి రూ.10 కోట్లు ఇన్సెంటివ్ ప్రభుత్వం ఇస్తోంది. మనోహర్ రెడ్డి గారు చేసిన కృషి వల్ల ఆ నియోజక వర్గానికి రూ.10 కోట్ల అవార్డు వచ్చినందున శాసనసభ తరఫున ఆయనకు, పెద్దపల్లి ప్రజలందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఎం.ఎల్.ఎ. గారు ధన్యులు, ఆ నియోజకవర్గ ప్రజలు ధన్యులు. బెస్ట్ మున్సిపాలిటీగా సిద్దిపేట మున్సిపాలిటీ వచ్చింది. బెస్ట్ కలెక్టర్‌గా నిజామాబాద్ కలెక్టర్ యోగితా రాణా గారికి అవార్డు వస్తే 15 ఆగస్టు నాడు నేనే వారికి గోల్కొండ కోటలో అవార్డు ఇవ్వడం జరిగింది. బెస్ట్ హెడ్ మాస్టర్‌గా నిజామాబాద్‌లో ఉన్న "గిద్ద" అనే జెడ్.పి.ఎస్ హెడ్ మాస్టర్ సాయిరెడ్డి గారు వచ్చారు. ఆయన కమిట్‌మెంట్ చూసి నా కళ్లలో నీళ్లు వచ్చాయి. ఈ హరిత హారం ప్రోగ్రామ్ లేకముందే చెట్ల పెంపకంతో నిజామాబాద్‌లో ఉన్న గిద్ద అనే జెడ్.పి.ఎస్‌ను ఒక అడవి లాగా వారు తయారు చేశారు. స్కూల్ పిల్లలతో మొక్కలకు నీళ్లు పోయించి పెంచి పోషించారు. ఆయన కమిట్‌మెంట్‌కు, గొప్పదనానికి శాసన సభ తరఫున, మనందరి తరఫున హెడ్ మాస్టర్ సాయి రెడ్డి గారికి నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

2.30 మ. వారికి బెస్ట్ హెడ్‌మాస్టర్ అవార్డు వచ్చింది. బెస్ట్ గ్రామ పంచాయతీ అవార్డ్ గద్వాల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి గట్టు మండలానికి చెందిన ఆలూరు గ్రామస్థురాలైన అంజమ్మ అనే సర్పంచ్‌కి వచ్చింది. సర్పంచ్ అంజమ్మ గారికి నేను మన అందరి పక్షాన నమస్కారాలు, అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ విధంగా ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. జియో ట్యాగింగ్ గురించి అడిగారు. జియో ట్యాగింగ్ గురించి ఆన్‌లైన్‌లో ఉంది. ఎవరైనా చూడవచ్చు. ఎన్ని మొక్కలకు జియో ట్యాగింగ్ చేశారని రాంచంద్రారెడ్డి గారు అడిగారు. 18.4 కోట్ల మొక్కలకు జియోట్యాగింగ్ చేయడం జరిగింది. మీరు నెట్‌లో చూడగలిగితే tgfmis ....ఒక్క శాసనసభ్యుడు కూడా రాసుకోవడం లేదు. అంటే మీకు ఇంట్రస్ట్ లేదు.

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి : –** రాసుకుంటున్నాము సార్.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:–** నేను అటువైపు సభ్యుల గురించి మాట్లాడడం లేదు, ఇటువైపున్న సభ్యుల గురించి అంటున్నాను. Tgfmis.com కి లాగిన్ అయి ఎవరైనా చూడొచ్చు. ట్యాగింగ్ ఎట్లా ఉంది, మొక్కలు పెరుగుతున్నాయా లేదా అనే వివరాలు చూడొచ్చు. ఆసక్తి ఉన్న వాళ్లు ఈ వెబ్‌సైట్ ద్వారా వివరాలు కనుక్కోవచ్చని మనవిచేస్తున్నాను. జాఫర్ హుస్సేన్ గారు అడిగారు. హైదరాబాద్‌లో పార్కులు పెంచవలసిన అవసరం ఉందన్నారు. 28 పార్కులు

جعفر صاحب! یہاں 28 پارکس فاریسٹ ڈپارٹمنٹ کی جانب سے develop کیے جا رہے ہیں۔ پارکس بڑھائے جا رہے ہیں، اور بڑھانے کا ہے۔ ایک زمانہ میں جب قلی قطب شاہ حیدرآباد کے لئے سنگ بنیاد رکھ رہے تھے تو لوگوں نے ان سے پوچھا کہ آپ کیا بنانے جا رہے ہیں؟ انہوں نے کہا کہ میں جنت بنا رہا ہوں۔ جنت بولے تو...

మనం స్వర్గం అనుకుంటాము. జన్నత్‌కి ఇంకొక మీనింగ్ ఉద్యానవనం అధ్యక్షా. ఇప్పటికీ మనం అనుకుంటున్నాము. కిషన్‌బాగ్, పూల్‌బాగ్, బషీర్‌బాగ్, బాగ్‌అంబర్‌పేట్, బాగ్‌లింగంపల్లి, ఈ విధంగా హైదరాబాద్‌లో అన్నీ బాగ్‌లే ఉన్నాయి అధ్యక్షా. ఒకప్పుడు హైదరాబాద్ అంతా బాగ్‌ల మయం, చెరువుల మయంగా ఉండేది. ఇప్పుడు మన ఖర్మ సమైక్య పాలకులు సర్వనాశనం చేసి వెళ్లారు. ఒక మురికి కూపం లాంటి హైదరాబాద్‌ను మనకు ఇచ్చివెళ్లారు. ఇప్పుడు మళ్లీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీ.హెచ్.ఎం.సీ. శాఖలతో హైదరాబాద్‌ను రీజెనువేట్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాను. కిషన్‌రెడ్డి గారికి తెలుసు. ప్రయత్నం ప్రారంభం అయ్యింది. ఇంకా విస్తృతపరచవలసిన అవసరం ఉంది. హైదరాబాద్‌ను ఒక అద్భుతమైన నగరంగా చేయవలసిన అవసరం ఉంది. పది కోట్ల మొక్కలను జంట నగరాలలో మరియు హెచ్.ఎం.డీ.ఎ. ప్రాంతాలలో పెడుతున్నారు. ఓ.ఆర్.ఆర్. చుట్టూ కూడా పెడుతున్నారు. నేనే స్వయంగా బస్సులో వెళ్లాను. అధికారులను కూడా తీసుకెళ్లి మొక్కలను ఎట్లా పెట్టాలో చూపించాను, చెట్లు పెట్టించాను. కిషన్ రెడ్డి గారు మంచి సలహా చెప్పారు. మొక్కలు నాటి విడిచిపెడితే లాభం లేదు, ట్రీ ఘాట్స్ ఏర్పాటు చేయాలి. ట్రీ ఘాట్ ఒకప్పుడు రెండు వందల

రూపాయలకు దొరికేవి. ఇప్పుడు దాని ధర నాలుగు వందల రూపాయలకు పెరిగింది. అది అఫర్డబుల్ కాదని ఊరుకున్నారు. తమరు నిర్వహించే సమావేశానికి నేను కూడా హాజరవుతాను అధ్యక్షా. జంట నగరాల కోసం ప్రత్యేకంగా మనం స్ట్రాటజీ డెవలప్ చేద్దాము. కొంచెం కాస్ట్లీ అయినప్పటికీ కిషన్ రెడ్డి గారి సూచనను తప్పకుండా తీసుకుందాము. నేను చైనాకి వెళ్లినప్పుడు బీజింగ్‌లో చూశాను. అక్కడ చలి ఎక్కువగా ఉంటుంది. మొక్కలు బతకవు అక్కడ. చైనా రాజధాని బీజింగ్‌లో మొక్కలను పెంచడానికి వాళ్లు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. మనుషులు ఏ విధంగా అయితే ఉలెన్ రగ్గులు కప్పుకుంటారో ఆ విధంగా చైనాలో చెట్లకు కవర్స్ పెట్టి చెట్లకు బ్రహ్మాండమైన రక్షణ ఇచ్చి, వాటిని కాపాడతారు. ఒకొక్క మొక్కను పెంచడానికి నాలుగు మూలలా నాలుగు కర్రలు పాతిపెడతారు. చెట్లను పెంచడానికి అక్కడ చాలా కష్టపడతారు. చెట్లకున్న విలువ ఏమిటో వారికి తెలుసు. దాని ప్రాధాన్యతను వాళ్లు గ్రహించారు కాబట్టి మంచి ఎఫర్ట్ పెడుతున్నారు. మనం అంత కష్టపడవలసిన అవసరం లేదు. ఎక్స్‌లెంట్ ట్రాపికల్ వెథర్ మనకుంది. మొక్కలు మన దగ్గర బ్రహ్మాండంగా పెరుగుతాయి. కిరణజన్య సంయోగ క్రియ అంటే ఫోటోసింథసిస్ అధ్యక్షా. ఫొటోసింథసిస్‌కు అపారమైన ఎక్స్‌లెంట్ సోలార్ ఇన్సిడెన్స్ మన దగ్గర ఉంది. చాలా ప్రాంతాలకు సోలార్ ఇన్సిడెన్స్ ఉండదు. మన దగ్గర ఏ మొక్క అయినా చాలా అద్భుతంగా పెరుగుతుంది, బ్రహ్మాండంగా పెరుగుతుంది. ఆ పద్ధతిలో మొక్కలు పెంచడానికి మన వాతావరణం, పర్యావరణం మనకు అందుబాటులో ఉంది. చాలా పాజిటీవ్‌గా ఉంది. కాబట్టి ఆ విధంగా చేసుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, కమిట్‌మెంట్ ఉంటే అన్నీ సాధ్యం అవుతాయి. చాలా దేశాలలో చాలా చోట్ల కొన్ని స్ట్రాటజీలు అవలంభిస్తున్నారు. స్మృతి వనాలని ఏర్పాటుచేస్తున్నారు. నేను అధికారులకు చెప్పాను. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి మున్సిపాలిటీలో ఒక స్మృతివనం పెట్టండని చెప్పాను. స్మృతి వనంలో, మనకు ఇష్టం ఉన్న వారు చనిపోయినట్లయితే, రూ. 200 కడితే, ఆ చనిపోయిన వ్యక్తి పేరుమీద ఒక మొక్క నాటుతారు. ఆ మొక్క చెట్టు అవుతుంది. ఆ గ్రామపంచాయతీ, ఆ మున్సిపాలిటీ ఈ విషయంలో బాధ్యత తీసుకుంటుంది. మన దేశంలో ఆచారాలు ఎక్కువ. సెంటిమెంట్స్ ఎక్కువ ఫాలో అవుతావు. పెద్దలు చనిపోతే వాళ్లను విస్మరించకూడదని, వారి పేరుతో బియ్యం ఇచ్చి పెద్దలను స్మరించుకుంటావు. వారు చేసిన మంచి పనులను స్మరించుకుంటాము. ఆ విధంగా వారి annual ceremony రోజున కుటుంబ సభ్యులందరూ వెళ్లి ఆ చెట్టు కింద కూర్చుంటారు. చెట్టు కింద కూర్చొని, ఆ పెద్దాయనను జ్ఞాపకం చేసుకొని దండం పెట్టి వస్తారు. ఆ చెట్టులోనే ఆయన ఆత్మ ఉందని భావించుకొని దండం పెట్టి వస్తారు. అది ఒక తృప్తి. చనిపోయిన వ్యక్తి పేరుతో చెట్టు పెరుగుతుంది. సమాజానికి లాభం వస్తుంది. ఆ విధంగా చేస్తే వారికి తృప్తిగా ఉంటుంది. ఆ విధంగా చేస్తే ఆ వ్యక్తి పేరుమీద చెట్టు పెరుగుతుంది, అది పర్యావరణానికి, సమాజానికి లాభం చేకూరుతుంది. మా అమ్మ పేరు మీద, మా నాన్న పేరుమీద మేము చెట్టు పెట్టుకున్నామని చెట్లు పెట్టే వారికి కూడా తృప్తిగా ఉంటుంది. స్మృతి వనాలను ప్రోత్సహించాలని నేను గౌరవ శాసనసభ్యులను కోరుతున్నాను. మీ నియోజకవర్గాలలో కనీసం ఒకొక్క స్మృతివనాన్ని అయినా పట్టణాలలో లేదంటే మండల కేంద్రాలలో ఏర్పాటు చెయ్యాలి. శాసనసభ నియోజకవర్గ నిధుల నుండి డబ్బులిచ్చి, మీకుండే పలుకుబడిని ఉపయోగించి స్మృతివనానికి మూడు, నాలుగెకరాల ప్రభుత్వ భూమిలో వీటిని ప్రారంభిస్తే బాగుంటుంది. ఇది ఒక మంచి సాంప్రదాయం అవుతుంది. మీరు ఆ విధంగా చేస్తే మిమ్మల్ని చూసి మండల అధ్యక్షులు నేర్చుకుంటారు, వాళ్ల నుండి సర్పంచులు నేర్చుకుంటారు. అటవీ శాఖ ఎన్ని చెట్లు కావాలంటే అన్ని చెట్లను, ఏ మొక్కలు కావాలంటే ఆ మొక్కలను ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ఆరవ రోజో, ఏడవ రోజో ఈ సబ్జెక్ట్ గురించి ఆలోచించాను. పూర్తిగా అయిదు రోజులు ఈ సబ్జెక్ట్ మీద రెవ్యూ పెట్టుకున్నాము. నా కార్యాలయంలో ఇద్దరు ఐ.ఎఫ్.ఎస్. అధికారులను పెట్టుకున్నాను. భూపాల్ రెడ్డి అనే వ్యక్తి రిటైర్డ్ ఐ.ఎఫ్.ఎస్. అధికారి. మరొక వ్యక్తి ప్రియాంక వర్గీస్, ఆమె సర్వీస్‌లో ఉన్న ఐ.ఎఫ్.ఎస్. అధికారి. వీరిద్దరిని హరితహారం కార్యక్రమం కోసం నా కార్యాలయంలో నియమించుకోవడం జరిగింది. దీని ప్రాముఖ్యత నాకు తెలుసు కాబట్టి, ఏం చేసైనా సరే పాస్ట్ గ్లోరీని మనం వాపసు తీసుకురావాలని ఇద్దరి ఐ.ఎఫ్.ఎస్. అధికారులను నియమించుకోవడం జరిగింది. వాళ్లు 24 గంటలూ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ఉంటారు. మీరు వాళ్లను సంప్రదించవచ్చు. ప్రియాంక వర్గీస్, భూపాల్‌రెడ్డి గారు నా కార్యాలయంలో ఉంటారు. ఏ ఎం.ఎల్.ఏ. అయినా, ఎం.పీ. అయినా సంప్రదించవచ్చు. మీకు ఏ సహాయం కావాలన్నా అందించడానికి వారు సిద్ధంగా ఉంటారు. నా ఆఫీసుకు ఫోన్ చేస్తే వాళ్ల ఫోన్‌నెంబర్లు ఇస్తారు సార్. ఇద్దరు అధికారులున్నారు. మీరు రమ్మంటే మీ ప్రాంతానికి కూడా వస్తారు. నిజామాబాద్‌లోని బాల్కొండ నియోజకవర్గంలో ప్రశాంత్‌రెడ్డి గారు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వెళ్లాను. నాతోపాటు ప్రకాశ్ జవడేకర్ గారు వచ్చారు. నాకు తెలిసి పది రాష్ట్రాలలో చెప్పారు.

پودے لگانا ہے، ہریالی بڑھانا ہے، یہ کسی کو سیکھنا ہے تو ریاست تلنگانہ میں جا کر سیکھو۔

పది రాష్ట్రాలలో చెప్పారు. ఆ ఎం.ఎల్.ఏ. గారు ఏర్పాటుచేసిన ఆ కార్యక్రమంలో, కొన్ని వేల మంది విద్యార్థులు, మహిళలు చెట్లు నాటిన పద్ధతిని గురించి ఆయన చెప్పారు. ఆయన ఉపన్యాసంలో ఒక మాట చెప్పారు.

میں ضرور سچے دل سے کہہ رہا ہوں کہ جہاں پر کروتی (قدرت) کی اتنی بڑی پوجا ہوتی ہے، وہاں ضرور بارش آجائے گی۔

నిజంగా రెండవ రోజు, మూడవ రోజు బ్రహ్మాండమైన వర్షం వచ్చింది. ప్రకృతిని ఎంత పూజిస్తే అక్కడ అంత గొప్పగా వర్షం వస్తుందని ఆయన గుర్తుచేశారు. ఆయన చెప్పిన మాట నాకు గుర్తుంది అధ్యక్షా. ఇంకొకమాట శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం నుండి మనం ఎన్ని కార్యక్రమాలకు బడ్జెట్ పెట్టుకుంటున్నాము. గతంలో ఆ పెద్దలకు దయలేదు. అడవులకు సంబంధించి సంవత్సరానికి రూ. 14 కోట్లు పెట్టారు. అడవుల నుండి ప్రభుత్వానికి రూ. 50-60 కోట్లు వస్తుంది.

کم سے کم پچاس ساٹھ کروڑ تو آتے۔

రూ. 50-60 కోట్లు ఆదాయం వస్తుంది. అదైనా పెట్టాలి కదా. రూ.14 కోట్లు ఇచ్చారు, చేతులు దులుపుకున్నారు. సంవత్సరానికి రూ.400 కోట్లు ఇవ్వడానికి మనం బడ్జెట్‌లో పెట్టాము. ప్రకాశ్ జవదేకర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. క్యాంపా అని కంపల్‌సరీ అఫార్‌స్టేషన్ ప్రోగ్రామ్ ఉంది. మనం ప్రజల అవసరాల దృష్ట్యా ప్రాజెక్టుల నిర్మాణం కోసం అటవీ భూములను తీసుకుంటాము.

**2.40 ప.** గతంలో సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సాధికార కమిటీ అని సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో ఉన్నది. వారిచ్చిన మార్గదర్శకాల మేరకు మీరు హెక్టారు భూమి తీసుకుంటే ఇంత డబ్బు కట్టాలి, అటవీ భూమి తీసుకుంటే దానికి ప్రత్యామ్నాయంగా మరొక భూమినివ్వాలని ఒక చట్టం పెట్టారు. దాని ప్రకారం మన తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రజావసరాల కోసం తీసుకున్న అటవీ భూముల ప్రత్యామ్నాయంగా భూములివ్వడం జరిగింది. ఆ నిబంధన ప్రకారం మనం చెల్లించిన డబ్బు రూ.1440 కోట్లు కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్నది. గతంలో దానిమీద సుప్రీం కోర్టు ఆంక్షలుండేవి. నేను ప్రధానమంత్రిగారిని కలిసిన ప్రతీసారి ఈ విషయం గురించి చెప్పడమే కాకుండా గ్రీన్ మూమెంట్ కార్యక్రమానికి వారినే లీడర్‌షిప్ వహించమని కోరాను. వారు కూడా నాముందే ఆదేశాలిచ్చారు. దానితో లోక్‌సభలో ఒక చట్టం కూడా పాస్ అయింది. గతంలో క్యాంపా నిధులు సంపూర్ణంగా వాడుకునే అవకాశం లేదు. కానీ ఇప్పుడు లోక్‌సభ ద్వారా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం ద్వారా ఆ నిధులను వాడుకునే అవకాశమున్నది. నేను ప్రకాశ్ జవదేకర్ గారికి చెప్పాను.

మీరు మీదగ్గరున్న డబ్బును రాష్ట్రాలకు ఒకటే సంవత్సరం ఇస్తే డబ్బు వృథా అవుతుంది కాబట్టి విడతలవారీగా ఆ డబ్బును ఇవ్వమని నేను చెప్పాను. ఎందుకంటే క్యాంపా నిధులలోని ప్రతి రూపాయి చెట్ల పెంపకానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో రాష్ట్రాలకు ఒకటేసారి మొత్తం డబ్బు ఇవ్వొద్దని నేను సూచన చేయడం జరిగింది.

సభ్యులు కిషన్ రెడ్డిగారు మరియు ఇతర శాసనసభ్యులు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తూ వారికి ధన్యవాదాలు కూడా తెలియజేస్తున్నాను. ఒక ఉద్యమ స్ఫూర్తి హరితహారం కార్యక్రమానికి వస్తే తప్ప, ప్రజలలో మనం ఆ సోయి తెస్తే తప్ప అనుకున్న గమ్యానికి మనం చేరుకోలేము. ఉద్యమ స్ఫూర్తి రావాలంటే అందరికంటే ప్రధాన పాత్ర పోషించిన వారు, పోషించవలసిన వారు గౌరవ శాసనసభ్యులు. శాసనసభ్యులకు లైవ్ కాంటాక్ట్ ఉంటుంది. ప్రతి సర్పంచ్, ప్రతి గ్రామం, ప్రతి మండలాధికారితో అద్భుతమైన కాంటాక్టు ఉంటుంది. అందుకే గౌరవ శాసనసభ్యులందరినీ నేను కోరేదేమిటంటే మీరు మీ నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేసినా పచ్చదనం లేనిదే మీరు బ్రతికే పరిస్థితి లేకపోతే ఇబ్బంది జరుగుతుంది.

ROFR గురించి కూడా నేను నా నోట్‌లో స్పష్టంగా తెలియజేశాను. ROFR అంటే భూమి పట్టా కాదు. అది ట్రీ పట్టా మాత్రమే. అటవీ ఉత్పత్తులను తీసుకోవడమే తప్ప భూ పట్టా కాదు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కావచ్చు, మన రాజ్యాంగం ప్రకారం కావచ్చు అటవీ చట్టం ప్రకారం కావచ్చు అటవీ భూమి క్లాసిఫికేషన్ ఛేంజ్ కాసే కాదు. అది ఎవరైనా అనుకుంటే తప్పు. గత ప్రభుత్వాలు రాజకీయాల కోసం ప్రజలను తప్పుదారి పట్టించి ROFR అంటే ఆ భూమిని వారికే ఇచ్చేశామని చెప్పారు. అది కరెక్ట్ కాదు. కేవలం వారికి అప్పజెప్పిన భూముల నుంచి అటవీ ఉత్పత్తులను తీసుకోవాలి తప్ప భూమి మాత్రం ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుకే ఉంటుంది. ఆ అపోహ నుంచి ప్రజలు బయటికి రావాలి. ROFR కింద ఇచ్చిన పట్టాలలో ఏది పడితే అది సాగు చేయడానికి వీలులేదు. సిమెంట్ బంగ్లాలు కట్టడానికి లేదు. అడవి మాదిరిగా ఉండే పంటలు అంటే మామిడి తోటలు వంటివి పెంచుకొని ఆ ఫలసాయంతో వారి జీవనం

సాగించాలి తప్ప ఆ భూమి వారిదేనని అనుకోవడం తప్పు. కొన్ని పార్టీల వాళ్లు కూడా అక్కడ రాజకీయాలు చేస్తుంటారు. ఆ ప్రజలకు నేను మనవి చేస్తున్నాను. మీకు ఎంతవరకు పరిధి ఉంటే అంతవరకు ఉండండి. అంతేకాకుండా అటవీ ప్రాంతంలో ఉండే శాసనసభ్యులకు నా మనవి ఏమిటంటే ఒక మంచిపని చేస్తే కొన్ని సందర్భాలలో ప్రజలు అప్పటికప్పుడు నొచ్చుకుంటారు. వారికి ఇబ్బందికరంగా ఉంటుంది. ఇప్పుడు పెద్ద నోట్ల రద్దు విషయంలో కూడా అదే జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రధానమంత్రి గారు కూడా చెప్పారు. ప్రజలకు ఇమ్మీడియట్ బెనిఫిట్ కావాలంటే ఇప్పుడు కొంచెం కష్టపడాలి.

బొంబాయి నగరంలోని ఆర్టీసీ బస్సుల్లో సిస్టమేటిక్‌గా క్యూలో నిలబడి బస్సు ఎక్కుతారు. ఆడవారికి ప్రత్యేక లైను, మగవారికి ప్రత్యేక లైను ఉంటుంది. నేను దానిని గమనించి out of academic interest అడిగాను. ఇంత సిస్టమేటిక్‌గా ఎలా మెయింటైన్ చేస్తున్నారని అడిగితే మొరార్జీ దేశాయ్ గారు గుజరాత్ నుంచి మహారాష్ట్ర విడిపోక ముందు ఉమ్మడి మహారాష్ట్రకు వారు ముఖ్యమంత్రిగా ఉండేవారు. వారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రెండు, మూడు యాక్సిడెంట్లు జరిగి ప్రజలు చనిపోతే ఆయన తీవ్రంగా స్పందించి ఎవరైనా బస్సు ఎక్కేటప్పుడు క్యూలైన్ తప్పితే పట్టి జైల్లో వేయమని చెప్పారు. ఆ టైంలో కొన్ని రోజులు మొరార్జీ దేశాయ్ గారిని తిట్టుకున్నారు. కానీ ఇప్పుడు మాత్రం వారు అంటున్నదేమిటంటే మొరార్జీ దేశాయ్ గారు పుణ్యం కట్టుకున్నారు. ఎంత రష్ ఉన్నా కూడా ఒక్క యాక్సిడెంట్ కూడా కాదు. మహిళలు గౌరవించబడతారు. మహిళల లైన్ మహిళలకే ఉంటుంది, వారికి కేటాయించిన సీట్లు వారికే ఉంటాయని సంతోషంగా చెప్పుకుంటున్నారు. ఇప్పుడు మొరార్జీ దేశాయ్ పరమపదించారు. కానీ వారి పేరు చెప్పి ప్రజలు దండం పెడుతున్నారు. ఆయన చట్టం పెట్టినప్పుడు తాత్కాలికంగా కొద్ది రోజులు ఇబ్బంది అనిపించినా, ఆ సమయంలో పోలీసులు ఒకరిద్దరిని పట్టుకపోయి ఇబ్బంది పెట్టినా ఇప్పుడు మాత్రం ప్రజలకు మంచి ఉపయోగం జరిగింది.

అందువల్ల వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం ఇంకా ఇతర జిల్లాలలో పోడు భూముల పేరిట అడవులను అడ్డగోలుగా నరికేస్తుంటారు. దయచేసి దానిని సంబంధిత శాసనసభ్యులు నిరోధించాలి. ఇప్పటికే మన అటవీ సంపద నశించిపోయింది. ఇప్పుడున్నది కూడా నశించిపోతే మనం ఎటుకాకుండా పోతాం. రాష్ట్రం ఎడారిగా మారుతుంది. వర్షాలు రావు. తప్పనిసరిగా తేడా కనబడుతుంది. ఇప్పుడు వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయంటే ఖమ్మం ఉత్తర ప్రాంతమైన భద్రాచలం నుంచి నిర్మల్ వరకు కురుస్తున్నాయి. కరీంనగర్ జిల్లాలోని మంథనిలో వర్షాలు పుష్కలంగా కురుస్తాయి. అదే కరీంనగర్ టౌన్‌లో వర్షాలు పడవు. ఎక్కడ చెట్లు ఎక్కువగా ఉంటే అక్కడ వర్షాలు పుష్కలంగా కురుస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షాలు పడకపోవడానికి కారణం ఆ జిల్లాలో అడవులు లేవు. నేనిచ్చిన నోట్‌ను శాసనసభ్యులు ఇంటికి తీసుకెళ్లాలని వారిని కోరుతున్నాను. దయచేసి ఎవరు కూడా ఇక్కడనే వదిలిపెట్టి పోవద్దు. ఏ జిల్లాలో ఎంత శాతం అటవీప్రాంతముందనేది వివరంగా నేనిచ్చిన నోట్‌లో ఉన్నది. మంత్రులు, శాసనసభ్యులు దయచేసి ఇదొక ప్రధానమైన అంశంగా తీసుకొని చర్చపెట్టి ఏం చేయాలి, ఎలా చేయాలి అనేది ఆలోచించుకోకపోతే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి. కొన్ని జిల్లాలలో అసలు అడవి లేనేలేదు. సభాపతి గారి నియోజకవర్గమైన భూపాలపల్లి జిల్లాలో 65 శాతం అడవి ఉన్నందుకు తమరు అదృష్టవంతులు, గిరిజన శాఖా మంత్రి చందూలాల్ గారు కూడా అదృష్టవంతులు.

ఇందులో రెండు రకాలున్నాయి. మదన్‌రెడ్డి గారి నియోజకవర్గమైన నర్సాపూర్‌లో కూడా అడవి పెద్దఎత్తున ఉండేది. ఇప్పుడది డీగ్రేడేషన్ అయిపోయింది. నర్సాపూర్ హైదరాబాదు నగరానికి చాలా దగ్గరగా ఉంటుంది. గతంలో సినీ పరిశ్రమ వారు అక్కడికెళ్లి సినిమా షూటింగులు చేసేవారు. ఇప్పుడు చెట్లు లేవు, షూటింగులు లేవు. మనం పోగొట్టుకున్న అడవులను గౌరవ శాసనసభ్యులు దయచేసి వేరే డిపార్ట్‌మెంట్ అధికారులతో ఏ విధంగా మాట్లాడుతారో ఆ విధంగా మాట్లాడేందుకు ప్రతి నియోజకవర్గానికి ఒక అటవీ అధికారి ఉన్నాడు కాబట్టి అతడిని పిలిపించుకొని మీ మీ నియోజకవర్గాలలో ఎంత శాతం అడవి ఉన్నది, ఎలాంటి చర్యలు చేపడదామని ఆలోచించి మీ మీ నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుంచి రూ.10 లక్షలు ఇస్తామని ఆ అధికారులను ప్రోత్సహించండి.

సోషల్ ఫారెస్ట్రీ అనేది ఒక ఉద్యమ స్ఫూర్తితో రావాలి. కాబట్టి దయచేసి పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఆ జిల్లా మంత్రిగారు చర్చించుకొని మనిషికి వంద చెట్లు పెట్టాలనే టార్గెట్ పెట్టుకొని పచ్చబడేటట్లు చేసుకుంటేనే బ్రతుకుదెరువు ఉంటుంది. అటువంటి విప్లవం రావాలి. ఎక్కడైతే రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నదో ఆ రిజర్వ్ ఫారెస్ట్ రీజువినేట్ కావాలి. ఏనుగు రవీందర్‌రెడ్డి గారి నియోజకవర్గంలో సర్వాపూర్ అనే గ్రామం ఉన్నది. నేను ఒకరోజు నా పొలం దగ్గర ఉంటే సర్వాపూర్ గ్రామానికి చెందిన ఒక రైతు నా దగ్గరికొచ్చాడు. నేను అతన్ని చూసి ఎందుకొచ్చావని అడిగితే సార్ మీరు వ్యవసాయం మంచిగా చేస్తారని తెలిసి చూసిపోదామని వచ్చానని చెబితే నేను నా మనిషిని పిలిచి అతనికి

నా తోటను చూపించుకొని రమ్మని చెబితే చూపించుకొచ్చాడు. ఆ సమయానికి భోజనం సమయం అయింది. అప్పుడు నేను అతనిని భోజనం చేద్దామని పిలిచాను. మీ గ్రామంలో వర్షాలు బాగా పడ్డాయా అని నేను అడిగితే వారి గ్రామంలో వర్షాలు పడకపోవడమనేది ఉండదని చెప్పాడు. అదేంటని నేను అడిగితే వారిది సర్వాపూర్ గ్రామం, ఆ గ్రామానికి చుట్టూ అడవి ఉన్నందున వర్షాలు పుష్కలంగా కురుస్తున్నాయని, కాలం కాకపోవడం ముచ్చటనే ఉండదని, కరవు అంటే వారికి తెలియదని, ప్రతి సంవత్సరం వర్షాలు బ్రహ్మాండగా కురుస్తాయని గర్వంగా చెప్పాడు.

2.50 ము. అక్కడి నుంచి మనం నేర్చుకోవాల్సిన నీతి చాలా ఉంది. ఉన్న అడవులను డీగ్రేడ్ చేసుకొని మొత్తం కరవు పాలౌతున్నాము. ఈరోజు ఆ వనాలను అభివృద్ధి చేసుకుంటే బ్రహ్మాండంగా ఉంటుంది. మిత్రులు రసమయి బాలకిషన్ గారు కోతులు ఏవిధంగా మాట్లాడాయనే విషయాన్ని చాలా సెటైరికల్‌గా చెప్పారు. కోతులెందుకు ఈ రోజు దాడి చేస్తున్నాయి. కందుకూరి రమేష్ గారు అభివృద్ధికి పుట్టిన కోతి అనే వ్యాసాన్ని వ్రాయడం జరిగింది. ఈ అభివృద్ధి పేరిట అసలు మరిచిపోతే అడగు నాశనమైపోతాము. కోతుల బెడద విద్యుత్ శాఖ మంత్రి గారి ప్రాంతంలో, తుంగతుర్తి ప్రాంతంలో కోతుల భయంకర బెడద వల్ల కూరగాయల పంటలను పండించడం ఏనాడో మరిచిపోయామని గాదరి కిశోర్ కుమార్ గారు చెప్పడం జరిగింది. కోతులు ఊళ్ల మీద, రోడ్ల మీద పడి గూనపెంకులు కూడా తీసేస్తున్నాయని హనుమంతు షిండే గారు మాట్లాడటాన్ని టివిలో చూశాను. కోతులు ఉండే స్థలాన్ని మనం డిస్ట్రబ్ చేయడం వల్ల, వాటి బ్రతుకు దెరువును పొడగొట్టుకున్నాయి.

"ఇప్పటికే మీరు అడవులను చాలా ధ్వంసం చేశారు, అడవుల్లో జంతువులు తినే వైల్డ్ ఫ్రూట్స్ అయిన ఇరకి పండ్లు, మేడి పండ్ల చెట్లను పెడితే మీ ఊర్లను విడిచి మరలా అడవిలోకి పోతామని, మానవత్వంతో మిమ్మల్నందరిని కోరుతున్నానని కోతి దండం పెడుతూ సమాజానికి అప్పీల్ చేస్తున్నట్లుగా" ఉన్న ఒక పోస్టును మంచి విద్యావంతుడు, పర్యావరణ ప్రేమికుడు, ఫేస్‌బుక్‌లో పెట్టడం జరిగింది. ఈ మంచి పోస్టును నేను చాలామంది ఫ్రెండ్స్‌తో షేర్ చేసుకున్నాను. జంతువులుండే ప్రాంతాలను డిస్ట్రబ్ చేసినందున, జంతువుల లైవ్లీహుడ్‌ను మనం దెబ్బతీసినందున అవి గ్రామాల్లోకి వచ్చి మన జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. అడవుల్లో అవి తినే వైల్డ్ ఫల వృక్షాలను పెంచితేనే వాటి జాగలకు అవి వెళ్తాయి, కోతులు వాపస్ పోవాలంటే ఉన్న ఏకైక మార్గం కూడా ఇదే. లేనిచో కోతులు మరల అక్కడికి పోవు. రసమయి బాలకిషన్‌తో కాదు, ముఖ్యమంత్రితో కాదు, తమరితో కూడా వాటిని ఆపడం సాధ్యం కాదు. కోతి అంజన్న, కాబట్టి కోతిని కొట్టము, చంపము, మనకొక సెంటిమెంట్ ఉంటుంది. కోతుల బెడదను తగ్గించడానికి కొండెంగలను తీసుకురావడం జరుగుతోంది.

ఈ విషయంలో నాకొక విచిత్రమైన అనుభవం ఉన్నది. సూర్యాపేట జిల్లాలో ఆ సంఘటన జరిగింది. సూర్యాపేట కమ్యూనిస్టులకు చైతన్యం ఎక్కువైన విధంగానే అక్కడి కోతులకు కూడా చైతన్యం ఎక్కువనే ఉంటుంది. అక్కడ కమ్యూనిస్టు గాలి ఎక్కువగా ఉంటుంది. మనం ఊర్లల్లోకి వెళ్లి తినకుండా కొండెంగలను తీసుకువస్తున్నారని భావించి, మనం అంతా చైతన్యం కావాలని, కోతులన్ని అసంఘటిత రంగం నుంచి సంఘటితమై, కోతులన్ని సమావేశం పెట్టుకొని కొండెంగను తరమడం జరిగింది. రూ.80,000 పెట్టి కొండెంగను కొనుగోలు చేస్తే డబ్బులు వృధా అయింది. మొత్తం కోతులన్ని దాడి చేయడం వల్ల కొండెంగ పారిపోవడం జరిగింది. కోతుల దాడికి దానికి వశం కాలేదు. కొండెంగను తెచ్చిన మరోటి తెచ్చిన వాటిని పంపించడం సాధ్యం కాదు. పూర్తి స్థాయిలో అడవులను మరల పెంచినట్లైతే, కోతులను మనం రమ్మని బ్రతిమిలాడినా గ్రామాల్లోకి రావు. కోతులను పంపించడానికి ఏకైక మార్గం అడవుల పెంపకమే. చిన్న తనంలో కోతులు ఎక్కడపడితే అక్కడ కనిపించేవి కావు. యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రం దగ్గరకు పోయినప్పుడే మనకు కోతులు కనిపించేవి. కోతులు ఆడించే వాళ్లు కూడా ఉండేవారు. ఊళ్లల్లో అప్పట్లో కోతులు చూడటానికి అంత ఆసక్తి ఉండేది. ఆ విషయం గురించి గౌరవసభ్యులు హనుమంతు షిండే గారు కూడా చెప్పారు. హైదరాబాద్ నగరంలో శేషగిరి రావు గారిని కోతులు కరిస్తే అతను ఆసుపత్రి పాలైనారని కిషన్ రెడ్డి గారు చెప్పడం జరిగింది. కోతులు ఎక్కడ, పడితే గ్రామాల్లో కనిపిస్తున్నాయి. ఈపరిస్థితి కొంత మేరకు తమాషాగానే అనిపిస్తున్నప్పటికి వంద శాతం నిర్లక్ష్యం చేసే రేపు పెను ప్రమాదం అవుతుంది.

బయోడైవర్సిటి లేకుంటే, పర్యావరణ సమతుల్యం దెబ్బతింటే మనిషి జీవించలేని పరిస్థితి వస్తుంది. ఎంత వెల్త్‌ను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేసినప్పటికి జీవించగలిగే పరిస్థితి ఉంటే ఆ ఆస్తిని మన ముందు తరాలు అనుభవిస్తాయి లేకపోతే వేస్ట్ అవుతుంది. హరిత హారం అంతా అద్భుతమైన ప్రోగ్రామ్. తెలంగాణ ప్రభుత్వం ఇనిషియేషన్ తీసుకొని ముందుకు పోతోన్నది. ఉత్తమోత్తమ సలహాలు రావాలని కోరుకుంటున్నాను. అందరూ చర్చలో పాల్గొనే అవకాశాన్ని స్పీకర్ గారు ఇవ్వలేరు. లిమిటెడ్‌గానే అవకాశం ఇవ్వగల్గుతారు. ఎవరైన ఉత్తమ సలహాలు ఇవ్వాలనుకునే వారు

వ్రాతపూర్వకంగా, మీ నియోజకవర్గంలో ఉన్న అంశాలు, మీదగ్గర ఉన్న పరిస్థితులు గురించి ఒక పేజీలోపు వ్రాతపూర్వకంగా తెలియజేయండి. అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తిగా చేస్తే తప్ప ఇదిసాధ్యం కాదు. లక్షముప్పై వేల కోట్లు, రెండు లక్షల కోట్ల బడ్జెట్‌ని పెట్టామని. మోదీ గారు చెప్పిన లెక్క ప్రకారం వస్తే బడ్జెట్ బాగా పెరిగే అవకాశం ఉంది. కేంద్రానికి, రాష్ట్రానికి ఉత్తమైన సౌష్టవం వచ్చే ఆస్కారం ఉంటుంది. ఆయన విజయం సాధించాలని మనము కోరుకుందాం, ఆవిధంగా జరిగితే డబ్బులు వస్తాయి, బడ్జెట్‌లు పెరుగుతాయి కానీ బ్రతకలేని, జీవించలేని పరిస్థితి ఉన్నప్పుడు ఏమి ఉపయోగం ఉంటుంది. ఎంత ఆస్తి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరిగినా బ్రతకగలిగే పరిస్థితి, ఆహ్లాదకరమైన పరిస్థితి ఉంటే బ్రహ్మాండంగా ఉంటుంది.

ఎండాకాలంలో ఎండవేడిమి నుండి రక్షించుకోడానికి చెట్టు కింద నీడకోసం వెళ్తాము. ఎండా కాలంలో అసెంబ్లీ ఉద్యోగులు కూడా తమ వెహికల్స్‌ను చెట్టుకిందే పార్కు చేసుకుంటారు. అదే నీడ ప్రాముఖ్యత. అందరికన్నా ఎక్కువగా శాసనసభ్యులే ఈ బాధ్యతను భుజాన వేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమానికి మన శాసనసభ్యులే వైతాళికులు కావాలి. ఈ ప్రాధాన్యతను మనం గుర్తిస్తే, మీ నియోజకవర్గ నిధుల నుంచి పదివేల రూపాయల నుంచి ఐదు లక్షల వరకు అవసరాన్ని బట్టి మొక్కల సంరక్షణకై మీ నియోజకవర్గ అటవీ అధికారికి నిధులివ్వండి. మా ఎమ్మెల్యే గారు మాకు డబ్బులిచ్చారని గర్వంగా చెప్పుకుంటారు. 10 మొక్కలను అధికంగా పెంచుతారు. శాసనసభ్యులు విధిగా తమ పర్యటనలో నర్సరీలను సందర్శించాలని, మీ నియోజకవర్గ నిధుల నుంచి ఎంతోకొంత అవసరం మేరకు అటవీ అధికారికి నిధులివ్వాలని, ఎప్పటికప్పుడు మీ జిల్లా అటవీ అధికారులతో ఈ సత్కార్యమై సంప్రదింపులు చేయాలని, మీరు నిర్వహించే జిల్లా పరిషత్, ప్లానింగ్ బోర్డు సమావేశాల్లో ఈఅంశాన్ని చర్చకు పెట్టాలని, మీ మండల సమావేశాల్లో ఈ విషయాన్ని అప్పీల్ చేయాలని కోరుతున్నాను. హెడ్‌మాస్టర్ సాయిరెడ్డి గారికి మరొక సారి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. సాయి రెడ్డి గారి స్ఫూర్తిగా శాసనసభ నుంచి మన తెలంగాణ ఉపాధ్యాయులు, లెక్చరర్స్, ప్రొఫెసర్స్‌కి ఒక అప్పీల్ చేస్తున్నాను. గతంలో బ్రతకలేని బడి పంతులు అనే వారు కాని అది తప్పు.

ఉపాధ్యాయునిది చాలా సముచితమైన మరియు ఉత్తమోత్తమ స్థానం. రేపటి ఫ్యూచర్ ఇండియాను, ఫ్యూచర్ జనరేషన్‌ను వారు తయారు చేస్తున్నారు. దయచేసి మీ విద్యార్థులకు మొక్కల గొప్పతనాన్ని చెప్పండి. ప్రతి విద్యార్థి ఒక్కొక్కటి, రెండు మొక్కలు నాటేలా చర్యలు తీసుకోమని ఉపాధ్యాయ మిత్రులందరికి ఈ శాసనసభ నుంచి మనందరి పక్షాన నేను చేతులు జోడించి అప్పీల్ చేస్తున్నాను. పవర్ మినిస్టర్ గారు ఇంతకు ముందు మధ్యప్రదేశ్‌లో జరిగిన ఒక విషయాన్ని చెప్పారు. బయటి కలుషిత నీళ్లు త్రాగకుండా ఉండేందుకు తల్లిదండ్రులు ఇంటి నుంచి బాటిల్స్‌లో నీళ్లనిచ్చి పిల్లలను బడికి పంపిస్తున్నారు. ఆ పిల్లలు బడిలో ఉన్నపుడు త్రాగగా మిగిలిన నీళ్లను ఇంటికివెళ్లేముందు ఒక డ్రమ్ములో పోయమని హెడ్ మాస్టర్ చెప్పగా, రోజు పిల్లలు డ్రమ్ములో నీళ్లు పోసి వెళ్లారు. ఆ నీళ్లతో ఆపాఠశాలలో మొక్కలను పెంచి ఆ పాఠశాలను ఒక అడవిలాగా పెంచారు. ఒక ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు, సాయిరెడ్డి గారనుకుంటే ఆవిధమైన స్పందన వస్తోంది. సాయి రెడ్డి గారికి శాసనసభ నుంచి మనం అభినందనలు తెలుపుతున్నాము. శాసనసభలో ముఖ్యమంత్రి, తమరు, శాసనసభ్యులందరూ వారి పేరుని తీసుకుంటున్నామంటే, వారిని అభినందిస్తున్నామంటే, వారు సమాజానికి చేసిన మంచి సేవ, వారు సమాజానికి మార్గదర్శకులు.

ఉపాధ్యాయులను, లెక్చరర్స్‌ని మించిన వారు లేరు. విద్యార్థులపై మీ ఇంపాక్ట్ చాలా ఉంటుంది. వారి బంగారు భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది. విచక్షణారహితంగా చెట్లను నరికే అలవాటు పోతుంది. చెట్లను పెంచాలని, చెట్లకు నీళ్లు పోయాలని, చెట్లను కాపాడాలనే మంచి అలవాటు అలవడుతుంది. విద్యార్థులను హరిత మిత్రులుగా, హరిత ప్రేమికులుగా తయారు చేయండి, తద్వారా ఈరాష్ట్రం ఒక మంచి హరిత ప్రదేశం అయ్యే ఆస్కారం ఉంటుందని ఉపాధ్యాయ లోకానికి చేతులు జోడించి నమస్కరిస్తున్నాను. సర్పంచ్‌లకు, ఎమ్.పి.టి.సి. మిత్రులకు కూడా నేను మనవి చేస్తున్నాను. మీ ఊర్లో చెట్లను పెంచడమే మీ ఏకైక కంట్రిబ్యూషన్, మీరు మండల, జిల్లాకేంద్రాలకు పోవడమే కాకుండా, మొక్కల పెంపకంపై కూడా శ్రద్ధ కనబరచండి. మీకెన్ని మొక్కలైనా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

ప్రతి గ్రామంలో 40,000 మొక్కలను నాటి వాటిలో 50 శాతం మొక్కలను బ్రతికించుకుంటూ పోయినా మూడునాలుగు సంవత్సరాల్లో లక్ష మొక్కలైతే ఎంతో అద్భుతమైన గ్రామం తయారౌతుంది. కాబట్టి ఆ పనికి స్థానికసంస్థల ప్రతినిధులుగా ఉన్న సర్పంచ్‌లు, ఎమ్.పి.టి.సి.లు దోహదపడాలి. మున్సిపల్ కౌన్సిలర్స్, కార్పొరేటర్లు తమ వార్డుల్లో దయచేసి ఈ కార్యక్రమాన్ని భుజాన వేసుకోవాలని అప్పీల్ చేస్తున్నాను. ప్రభుత్వోద్యోగస్తులందరూ దీనిని ఒక విప్లవంలా తీసుకోవడానికి పనిచేయాలి. అధికారులందరూ తమ ఆఫీసుల ప్రాంగణాల్లో ఖచ్చితంగా మొక్కలు పెంచి సమాజానికి

ఆదర్శంగా నిలబడాలి, గవర్నమెంట్ ఆఫీసుల్లో గ్రీన్ అంబరిల్లా లాంటి వాతావరణాన్ని తీసుకురావాల్సిన బాధ్యతను మనం తీసుకురావాలి. దానికి ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ దోహదపడాలని కోరుతున్నాను. అందరికి మించి ప్రజాప్రతినిధులైన మనకు ఎక్కువ బాధ్యత ఉంటుంది.

ఈరోజు వరకు ఉన్న ఆలోచన వేరు, ఈ రోజు చర్చ తరువాత గౌరవ శాసనసభ్యులందరూ హరితహారం, గ్రీన్ కవర్‌ను విజయవంతం చేసే విషయంలో చొరవ తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఇంత మంచి సమయాన్ని కేటాయించినందుకు స్పీకర్ గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు తమరిని కోరినట్లు త్వరలోనే మీరు ప్రతిపక్ష సభ్యుల యొక్క. నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయండి, అటవీశాఖ మంత్రి గారు, నేను కూడా ఆ మీటింగ్‌కు మీ ఛేంబర్‌లో హాజరౌతాము. ఇంకా మంచి వ్యూహాలు ఇవ్వగల్గితే వాటిని తీసుకొని అధికారులకు అందజేసి ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని మనవి చేస్తున్నాను ధన్యవాదాలు.

3.00 మ. **మిస్టర్ స్పీకర్ :–** ముఖ్యమంత్రి గారి సూచనకు అనుగుణంగా తప్పకుండా ప్రతిపక్షనాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసి హరితహారాన్ని భవిష్యత్తుల్లో కూడా విజయవంతం చేసే దిశగా అందరి భాగస్వామ్యాన్ని కోరదాం.

The House is adjourned to meet again at 10.00 a.m. tomorrow.

(The House then adjourned at 3.02 pm to meet again at 10.00 a.m. on Friday, the 30th day of December, 2016)

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**